18-01-14 ఓం శాంతి "అవ్యక్త బాప్‌దాదా" మధువనం

## "బ్రహ్మాబాబా ఇచ్చిన విశేషమైన శిక్షణ - బాప్‌దాదా ఇద్దరి స్మృతి స్వరూపులుగా అవ్వండి ,ఫాలో ఫాదర్ చెయ్యండి"

ఈనాటి రోజు అందరి మనసులలో విశేషంగా బ్రహ్మాబాబా స్మృతి ఇమిడి ఉంది. ఈరోజు బ్రహ్మాబాబా సాకారం నుండి అవ్యక్త రూపంలోకి పాత్ర వహించడానికి వెళ్ళిన రోజు, కావున అమృతవేళ నుండి పిల్లలు ప్రతి ఒక్కరి మనసులలో విశేషంగా బ్రహ్మాబాబా నయనాలలో ఇమిడి ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఈరోజే బ్రహ్మాబాబా అవ్యక్త రూపంలో పాత్రను వహించడానికి నిమిత్తమైన రోజు. సాకార రూపంలో బాబాను కలుసుకున్నవారు చాలా కొద్దిమంది మాత్రమే, వారి మస్తకంలో బ్రహ్మాబాబా యొక్క చరిత్ర మరియు మాట, వరదానము స్మృతిలో మెదులుతున్నాయి. వారు కొద్దిమందే అయినా కానీ ఇప్పుడు వృద్ధి ఎక్కువగా జరిగింది కానీ ఇప్పుడు కూడా అవ్యక్త రూపంలో పాలనను ఇస్తూ ఉన్నారు. బ్రహ్మాబాబాను గుర్తు చేసుకుంటూ సాకార రూపంలో పాత్రను వహించాలన్న ప్రేరణను తీసుకునేవారు, కలిసి ఉన్నవారు కొద్దిమంది కానీ ఇప్పుడు మీరందరూ తోడుగా ఉన్నారు. సాకార రూపంలో చూడకపోయినా కానీ ఇప్పుడు అవ్యక్త రూపంలో పాలన తీసుకుంటున్నారు. మరి బ్రహ్మాబాబా నుండి అవ్యక్త పాలనను తీసుకున్నవారు చేతులెత్తండి. కాదు, సాకారంలో లేనివారు, అవ్యక్త సమయంలో వచ్చిన వారు చేతులెత్తండి. అవ్యక్త బ్రహ్మా ఇప్పటికి కూడా అవ్యక్త రూపంలో ఎంతో పాలనను ఇస్తున్నారు. శివబాబా అయితే ఎలాగూ తోడుగా ఉండనే ఉన్నారు కానీ బ్రహ్మాబాబా కూడా ఇప్పుడు ఆకార రూపంలో పాలనను ఇస్తున్నారు ఎందుకంటే బ్రహ్మాబాబా సాకార తనువులో ఉన్న కారణంగా స్థాపన సమయంలో ఎంతో మంచి పాత్రను వహించారు, బ్రహ్మాబాబాతో పాటు బ్రాహ్మణులు కూడా ఉన్నారు, ఎవరైతే బ్రహ్మాబాబా సమయంలో సాకారంలో ఉన్నారో వారు చేతులెత్తండి. కొద్దిమంది ఉన్నారు. ఇప్పుడు ఇక్కడకు వచ్చిన వారిలో కొద్దిమంది ఉన్నారు, ఇంకా కూడా ఉన్నారు, వారు టర్న్ బై టర్న్ వస్తుంటారు.

మరి ఈరోజు బ్రహ్మాబాబా రోజు, అమృతవేళ నుండి అందరి హృదయాలలో శివబాబాతో పాటు బ్రహ్మాబాబా స్మృతి కూడా ఉంది. సాకారంలో బ్రహ్మాబాబా పాలన తీసుకున్నవారు చేతులెత్తండి. చేతులు పొడవుగా ఎత్తండి. కొద్దిమంది ఉన్నారు, కొద్దిమంది ఉన్నారు. తర్వాత ఇప్పుడు అవ్యక్త బ్రహ్మా నుండి పాలనను తీసుకుంటున్నారు అందుకే స్వయాన్ని బ్రాహ్మణులు అని చెప్పుకుంటారు. సాకార బ్రహ్మాతో పాత్రను వహించడము కూడా భాగ్యానికి గుర్తు కానీ ఇప్పటికీ పిల్లలందరికీ బాప్‌దాదా ఇద్దరూ కలిసి సేవ చేస్తున్నారు. ఎంతటి అదృష్టవంతులు! బాప్‌దాదా పిల్లల అదృష్టాన్ని చూసి వాహ్ పిల్లలూ వాహ్! అన్న పాటను పాడుతున్నారు. ఇప్పటికీ ఇద్దరూ కలిసి, బాప్‌దాదా ఇద్దరూ పిల్లల సేవను చేస్తున్నారు. కావున బ్రహ్మాబాబా యొక్క పాలనకు విశేషమైన పాత్ర ఉంది, ఫాలో బాప్‌దాదా ఇద్దరినీ చెయ్యండి ఎందుకంటే అందరూ బ్రహ్మాబాబాను మనస్ఫూర్తిగా గుర్తు చేస్తారు మరియు ఈనాటి ఈ విశేషమైన రోజున అందరి మనసులలో అమృతవేళ నుండి బాప్‌దాదా ఇద్దరి శిక్షణలు పదే పదే గుర్తుకు వస్తున్నాయి. బ్రహ్మాబాబా యొక్క విశేషమైన శిక్షణ – బాప్‌దాదా యొక్క స్మృతి స్వరూపులుగా అవ్వండి. ఒక్క బాబా కూడా కాదు, ఒక్క బ్రహ్మాబాబా కూడా కాదు. ఇద్దరినీ గుర్తు చెయ్యండి. ఇద్దరి పాలన ముమ్ముందుకు తీసుకువెళ్తుంది. కావున, ఈరోజు విశేషమైన రోజు కావున విశేషంగా బ్రహ్మాబాబా స్మృతి అందరి మనసులలో ఉంది మరియు ఫాలో ఫాదర్ చేస్తున్నారు ఎందుకంటే సాకారంలో మీ సమానంగానే బ్రహ్మాబాబా ఉన్నారు. బాప్‌దాదా ఇద్దరినీ ఫాలో చెయ్యమని బ్రహ్మాబాబా ఎప్పుడూ చెప్తూ ఉంటారు. ఎలా అయితే బ్రహ్మాబాబా సాకారంలో ఉంటూ, పిల్లలతో మరియు బయట సేవలలో కూడా సాకారంలో పాత్రను వహించారో అలాగే మీరు కూడా బ్రహ్మాబాబాను ఫాలో చెయ్యండి. ఇద్దరినీ ఫాలో చేస్తూ పిల్లలు నడుచుకోవడాన్ని బాప్‌దాదా చూసారు. అలా ఫాలో చేసే గారాల పిల్లలకు బాప్‌దాదా రోజూ అమృతేళ విశేషమైన ప్రియస్మృతులను తెలుపుతారు. వాహ్ పిల్లలూ వాహ్! అన్న వరదానాన్ని ఇస్తారు.

మరి ఈరోజు బ్రహ్మాబాబాలోని విశేషతలను చూసారు లేక విన్నారు కదా, అలాగే ఫాలో ఫాదర్ చేస్తున్నారు కదా! బ్రహ్మాబాబా సాకారంలో ఉంటూ సర్వ సంబంధాలను సంభాళించారు, అటువంటి వారి ప్రాక్టికల్ లైఫ్‌ను విన్నారు లేక చూసారు కదా, మరి బ్రహ్మాబాబా ఈరోజు విశేషంగా బాప్‌దాదా ఇద్దరినీ ఫాలో చేసే పిల్లలను తమ ముందుకు తీసుకువచ్చి విశేషమైన ప్రియస్మృతులను ఇచ్చారు. మరి బ్రహ్మాబాబా స్మృతిని స్వీకరించారా! చాలా–చాలా ప్రేమతో ప్రేమను అందించారు. ప్రేమ లభించడము అంటే ఫాలో ఫాదర్ చెయ్యడానికి వరదానము లభించడము. మరి అందరూ బాప్‌దాదాను ఫాలో

చేస్తున్నారు కదా. చేస్తున్నట్లయితే చేతులెత్తండి. బ్రహ్మాబాబాను సాకారంలో చూడకపోయినా కానీ చరిత్ర విని బ్రహ్మాబాబాతో హృదయంతో మిలనం జరుపుకుంటూ ఫాలో చేస్తున్నారు. బ్రహ్మాబాబా కూడా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. కనుక ఫాలో చెయ్యడము ఎప్పుడూ విడిచిపెట్టకండి, బాబా మరియు దాదా ఇద్దరినీ ఫాలో చెయ్యండి ఎందుకంటే బ్రహ్మాబాబా మీలాగే సాకారంలో పాత్రను వహించారు మరియు పాస్ అయ్యారు. ఈరోజు బ్రహ్మాబాబా పాస్ అయిన దానికి గుర్తు. ఫాలో ఫాదర్ కదా. అవునా? బ్రహ్మా మరియు శివబాబాను ఫాలో చేస్తున్నారా? ఫాలో చేస్తున్నాము అనేవారు చేతులెత్తండి. అచ్ఛా, అందరూ చేతులెత్తుతున్నారు. చాలా-చాలా అభినందనలు, అభినందనలు.

ఈరోజు అమృతవేళ అవ్యక్త బ్రహ్మాబాబా విశేషంగా హృదయపూర్వకంగా ఎంతో స్నేహరూపంలో పిల్లలు ఒక్కొక్కరినీ ఎంతో స్నేహముతో ఇమర్జ్ చేసుకుని, సాకారంలో ఇమర్జ్ చేసుకుని చాలా ప్రియస్మృతులను ఇచ్చారు. సాకార రూపంలో కూడా బాబా ఎంత ప్రేమను ఇచ్చేవారంటే అది చూసిన వెంటనే సంపూర్ణంగా అవ్వాలన్న ఉల్లాస-ఉత్సాహాలు కలగడం మీరు చూసారు. మరి మీ అందరి మనసులలో బ్రహ్మాబాబా సమానంగా సాకారంలో పాత్రను వహించాలన్న స్మృతి ఉంది కదా! బ్రహ్మాబాబా సాకారంలో ఏమేమి చేసారో చూడకపోయినా విన్నారు కదా! ఎలా ప్రీతి యొక్క రీతిని నిలిపారు, సేవ పట్ల కూడా ప్రీతి యొక్క రీతిని పాటించారు. మీరు ఫాలో ఫాదర్ చేసేవారు కదా! చేసేవారైతే చేతులెత్తండి. చేస్తూ ఉన్నారు, చేస్తున్నారు ఎందుకంటే బ్రహ్మాబాబాపై అందరికీ ప్రేమ ఉంది. సాకారంలో చూడకపోయినా కానీ బ్రహ్మాబాబా పాలనను విన్న వెంటనే ఫాలో చెయ్యాలన్న సంకల్పం మనసులో కలుగుతుంది.

మరి ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబా స్మృతి దివసము. బ్రహ్మాబాబా పిల్లలందరినీ, ప్రతి జోన్ వారినీ ఇమర్జ్ చేసుకున్నారు. జోన్‌లో అయితే మీరందరూ ఉంటారు కదా. స్మృతి లభించిందా? చేతులెత్తండి. ఎంతో ప్రేమతో వాహ్ పిల్లలూ వాహ్! గారాల పిల్లలూ వాహ్! అంటూ గుర్తు చేసుకున్నారు. ఇప్పటికీ కూడా బ్రహ్మాబాబా అవ్యక్త రూపంలో కలుస్తూనే ఉన్నారు. మరి అందరూ బాప్‌దాదా పాలనలో ఉన్నారు కదా! లేక అప్పుడప్పుడూ మిస్ అవుతున్నారా? బాప్‌దాదా పాలనలో నడుస్తున్నాము, అటెన్షన్ ఉంది, బ్రహ్మాబాబా మరియు శివబాబా ఇద్దరినీ ఫాలో చేసే ఉల్లాస ఉత్సాహాలు ఉన్నాయని అనేవారు చేతులెత్తండి. అచ్ఛా. బ్రహ్మాబాబాను కొంతమంది చూసి ఉండకపోవచ్చు కానీ మీ తండ్రి గురించి తెలుసు కదా. బ్రహ్మాబాబాను స్మృతి చేస్తూ ఉంటే సహజంగానే సాకారంలో పాలనలో శక్తి వస్తుంది. కొంతమందికి కష్టంగా అనిపిస్తుంది కదా! ఈరోజుల్లో ఫాలో చెయ్యడము కష్టంగా అనిపిస్తుంది కానీ బ్రహ్మాబాబా ఎంత ఎక్యురేట్‌గా పాత్రను వహించారు! అలాగే ఫాలో ఫాదర్. బ్రహ్మాబాబా కూడా ఎదుర్కున్నారు కానీ పాస్ అయ్యారు. అంతిమం వరకు పాత్రను వహిస్తూ పాత్రలో పాస్ అవ్వాల్సిందే, జరిగే ఉంది అని మీ అందరికీ దృఢ సంకల్పం ఉంది కదా. జరిగే ఉందా లేక జరగాలా! జరిగే ఉంది అన్న నిశ్చయము ఉంది కదా! ఇది మనకు విజయాన్ని తీసుకువచ్చే కాలము, సంగమయుగ విశేషత ఇది. కనుక సమయము యొక్క విశేషతను ఉపయోగించుకోండి. బాప్‌దాదాను ఫాలో చేసే వరదానము సంగమయుగానికి ఉంది. మరి అన్ని వరదానాలను ఉపయోగిస్తున్నారా, చేతులెత్తండి. బ్రహ్మాబాబా మరియు శివబాబా, బాప్‌దాదా వరదానములు నడిపిస్తున్నాయి.

ఈరోజు బ్రహ్మాబాబా స్మృతి దివసము. ఉదయము నుండి బ్రహ్మాబాబాకు అనేక సంవత్సరాలు సాకారంలో పాలన ఇచ్చిన విషయము గుర్తుకు వస్తుంది. బ్రహ్మాబాబా ఎలా చేసారు! ఎంతటి ప్రేమను నిరాకార తండ్రి నుండి తీసుకున్నారు మరియు ఇచ్చారు. మరి ఈరోజు బ్రహ్మాబాబాను చూసినవారు కొద్దిమంది ఉన్నాకానీ, బ్రహ్మాబాబాను సాకారంలో చూసినవారు చేతులు పొడవుగా ఎత్తండి. అచ్ఛా. వీరంతా, మెజారిటీ ఈవైపు వారు (అక్కయ్యల వైపు) తర్వాత వచ్చారు. బ్రహ్మాబాబా సమయంలో వచ్చినవారు చేతులెత్తండి. వెనక వచ్చినవారు చేతులెత్తడం లేదు. ఈరోజు బ్రహ్మాబాబా విశేషంగా, క్రొత్తవారు కావచ్చు పాతవారు కావచ్చు, ఇద్దరికీ చాలా-చాలా హృదయపూర్వక స్మృతిని అందించారు. బ్రహ్మాబాబా ఎదురుగా వచ్చారా! ఎదురుగా వచ్చారా, చేతులెత్తండి. అందరి మనసులలోకి వచ్చేసారు ఎందుకంటే వారి చిత్రమైతే అందరూ చూసారు కదా.

ఈరోజు బాబా మరియు దాదా ఇద్దరూ గుర్తుకు వస్తారు కానీ ఈరోజు విశేషమైన రోజు అయిన కారణంగా ఎవరైతే పాలన తీసుకున్నారో బ్రహ్మాబాబా ద్వారా, వారికి ఎక్కువ గుర్తుకు వస్తుంది. ఎవరైతే బ్రహ్మాబాబాతో కలిసి ఉన్నారో, ప్రాక్టికల్ పాలన తీసుకున్నారో వారి శిరస్సుపై చేతితో తిప్పుతూ విశేషమైన స్మృతిని ఇస్తున్నారు, అందరికీ ఇచ్చారు కానీ ముందుగా వారికి ఇచ్చాము తర్వాత అందరికీ ఇచ్చాము. మరి ఈరోజు బ్రహ్మాబాబా దివసము కనుక విశేషంగా బ్రహ్మాబాబా తమ స్మృతిని మీ అందరికీ ఇచ్చారు. అచ్ఛా. ఇప్పుడిక సమయము అవుతుంది, ఈరోజు ఎవరు కలుస్తున్నారు?

**సేవ టర్న్ ఇండోర్ జోన్‌వారిది, హాస్టల్ కుమారీలు కూడా వచ్చారు, మొత్తం 7 వేలమంది వచ్చారు:-** చాలా మంచిది. ఇండోర్‌వారు చాలామంది వచ్చారు. ఇండోర్‌వారు చేతులెత్తండి. అభినందనలు. బాగుంది. సందేశి వతనానికి వచ్చినప్పుడల్లా బ్రహ్మాబాబా పిల్లలను విశేషంగా వాహ్ పిల్లలూ వాహ్ అంటూ గుర్తు చేస్తారు. అచ్ఛా - ఇండోర్ వారందరూ పురుషార్థంలో ముందు ఉన్నారు కదా! ఎవ్వరూ వెనుక ఉండద్దు. వెనుక ఉండేవారికి ప్రాప్తి కూడా వెనుక దొరుకుతుంది. అందుకే సదా నంబర్‌వన్. సదా ప్రతి కార్యంలోనూ నంబర్‌వన్‌గా వెళ్ళవలసిందే. ఇప్పుడు ఇండోర్ జోన్ అయినా కానీ అన్ని జోన్ల వారు వచ్చారు కదా, కానీ ఈరోజు ప్రత్యేకంగా ఇండోర్ వారికి మరియు అందరికీ బ్రహ్మాబాబా తరఫున విశేషమైన ప్రియస్మృతులు. ఇండోర్‌వారు చేతులెత్తండి. చాలా మంచి పాత్రను వహించారు. సేవా ఫలితాన్ని స్వయమూ తీసుకున్నారు మరియు ఇతరులకు కూడా ఇచ్చారు, మంచిగా చేసారు.

**డబుల్ విదేశీయులు 400 మంది వచ్చారు:-** డబుల్ విదేశీయులు ప్రత్యేకంగా డబుల్ ప్రియస్మృతులను స్వీకరించండి. బాప్‌దాదాను విశ్వ కళ్యాణకారిగా ప్రసిద్ధి చెయ్యడంలో విదేశీయులు నిమిత్తమయ్యారు. ముందు భారత కళ్యాణిగా ఉన్నారు తర్వాత విశ్వ కళ్యాణిగా పేరు ప్రసిద్ధి చెందింది. మరి విదేశీయులు అద్భుతం చేసారు కదా! బాప్‌దాదా కూడా విశేషంగా విదేశీ పిల్లలకు మనస్ఫూర్తిగా సహాయాన్ని ఇస్తున్నారు. గుర్తించారు కానీ సేవ కూడా చేస్తున్నారు. విదేశీయుల సేవను ఎప్పుడూ వింటూ ఉంటాము. మంచి ఉల్లాస ఉత్సాహాలతో ముందుకు వెళ్తున్నారు మరియు ముందుకు వెళ్తూ ఉంటారు. (చప్పట్లు కొట్టండి)

**కలకత్తా గ్రూపు వారు మూడు స్థానాలలో పూలతో చక్కని అలంకారం చేసారు:-** పూలతో అలంకరించిన వారు ఇప్పుడున్నారు. అచ్ఛా. వచ్చారు, వస్తూ ఉండండి. బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. మీ ఇంటికి వచ్చారు కదా. సేవ కారణంగా వేర్వేరుగా వెళ్ళారు. నిజానికి అందరూ మధువన నివాసులే. అచ్ఛా.

***బాప్‌దాదాకైతే పిల్లలు ప్రతి ఒక్కరూ హృదయంలో ఇమిడి ఉన్నారు. దేశంలో ఉన్నా విదేశంలో ఉన్నా కానీ హృదయాభిరాముడి హృదయంలో ఉన్నారు. అచ్ఛా.***

**దాదీ జానకితో:-** (లండన్ వెళ్తున్నారు అందుకే సంతోషంగా ఉన్నారు) వీరు సదా సంతోషంగా ఉంటారు. బాబా సహాయాన్ని ఇస్తారు.

**నిర్వైర్ అన్నయ్యతో:-** ఆరోగ్యం మంచిగా ఉందా? లెక్కాచారం పూర్తయింది. ఇప్పుడు ఆ లెక్కాచారమైతే పూర్తయింది. సేవ జరిగింది. అచ్ఛా.

**మోహిని అక్కయ్యతో:-** సంతోషంగా ఉంటారు, సంతోషం మిమ్మల్ని నడిపిస్తుంది. బాబా స్మృతితో పాటు సంతోషం కూడా నడిపిస్తుంది.

**బృజ్‌మోహన్ అన్నయ్య:-** (ఓ.ఆర్.సివారు మరియు మోహిత్ అన్నయ్య స్మృతిని పంపారు) వారికి స్మృతిని అందించండి, టోలీ ఇవ్వండి.

**రమేష్ అన్నయ్య:-** ఆరోగ్యం మంచిగా ఉందా!

**గోలక్ అన్నయ్య:-** బాగున్నారా! సదా మంచిగా ఉండవలసిందే, ఇక వేరే ప్రశ్నే లేదు (అందరితో) అందరూ మంచిగా ఉండేవారే.

**"అకస్మాత్తుకన్నా ముందుగానే అలర్ట్ అయ్యి స్వయాన్ని పవర్‌ఫుల్‌గా చేసుకోండి, సంతోషంగా ఉంటూ సంతుష్టత వాయుమండలాన్ని తయారు చేయండి, దానితోపాటు ప్రతి ఏరియాలో సందేశమునిచ్చే కార్యమును పూర్తి చెయ్యండి, ఇప్పుడిక ఎవ్వరి ఫిర్యాదు ఉండకూడదు"**

ఈనాటి సభ స్నేహి మరియు స్మృతి స్వరూప స్థితిలో స్థితి అయినట్లుగా కనిపిస్తుంది. ప్రతి ఒక్కరి మనసులో విశ్వ కళ్యాణపు ఉల్లాస-ఉత్సాహాలు నిండి ఉన్నాయి. సమ్ముఖంగా ఉన్నవారైనా కానీ దూరంగా ఉన్నవారైనా కానీ, పూర్తి బ్రాహ్మణ పరివారమంతా హృదయపూర్వక స్నేహములో ఇమిడి ఉంది. ఈ స్నేహము, పరమాత్మ మరియు ఆత్మల మిలనపు స్నేహము అతి ప్రియమైనది మరియు అతి అతీతమైనది. ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను సమర్థ రూపంలో చూస్తున్నారు. ఎక్కడ సమర్థత ఉంటుందో అక్కడ వ్యర్థము స్వతహాగానే సమాప్తమైపోతుంది. సమర్థ తండ్రి మరియు సమర్థ పిల్లలు, ఈ సమర్థమైన ఆత్మ పరమాత్మల మిలనము అతి ప్రియమైనది మరియు అతీతమైనది. ఈ మిలనము కేవలం సంగమంలోనే లభిస్తుంది. పరమాత్మ మరియు ఆత్మల ఈ సాకార మిలనము కోట్లలో కొద్దిమంది ఆత్మలకే అనుభవం అవుతుంది. ఈ పరమాత్మ మరియు ఆత్మల మిలనము కల్పమంతటిలోకి ఇప్పుడు సంగమంలో అవుతుంది, అటువంటివారు సౌభాగ్యశాలురేమిటి, పదమా సౌభాగ్యశాలురైన మీరు సమ్ముఖంలో మిలనము జరుపుకుంటున్నారు. అందరి హృదయాలలో ఈ సమయంలో ఈ మిలనము యొక్క భాగ్యమే ప్రాప్తి అవుతుంది. అందరి మనసులలో నా బాబా, నా వారు అని ఉంది.

ఇతర ఆత్మలకు కూడా "నా బాబా"ను అనుభవం చేయించి, వారసత్వానికి అధికారులుగా చేయాలని బాప్‌దాదా ఈ సమయంలో కోరుకుంటున్నారు. ఈరోజు ప్రపంచంలో దుఃఖము, అశాంతి మరియు అల్పకాలిక సుఖము వ్యాపించి ఉన్నాయి. ఆ ఆత్మలకు సదా యొక్క సుఖశాంతులను కొంతైనా అనుభవం తప్పకుండా చేయించండి ఎందుకంటే ఈ సమయంలోనే అనుభవం చేయించగలరు. ఆత్మలు పరమాత్మతో కలిసే వరదానము ఈ సమయంలోనే ఉంది. పూర్తి కల్పంలోకల్లా ఆత్మ-పరమాత్మల మిలనము, పరిచయము, సంబంధము, వారసత్వము ఈ సమయంలోనే ప్రాప్తిస్తాయి. కావున పిల్లలు ప్రతి ఒక్కరూ, అధికారి పిల్లలు సదా అటువంటి ఆత్మలపట్ల దయ చూపించాలి. ఏ ఆత్మలైనా కావచ్చు, దేశం కావచ్చు లేక విదేశం కావచ్చు, ఎవ్వరూ వంచితులై ఉండకూడదు. ఏ విధంగానూ ఏ ఏరియానుండి కూడా 'మాకు పరిచయం లభించలేదు' అన్న ఫిర్యాదు రాకుండా చూసుకోవడమే మీ విశేషమైన కార్యము. సేవనైతే నలువైపుల చేస్తూనే ఉన్నారు కానీ మీ చుట్టుప్రక్కల ఏ ఏరియా కూడా ఉండిపోకూడదు, ఫిర్యాదు రాకూడదు, మా బాబా వచ్చారు కానీ మాకు తెలీలేదు అని అనకూడదు. నిమిత్తంగా ఉన్న పిల్లల కర్తవ్యము ఇది. ఎంత వీలైతే అంత సందేశాన్ని ఇవ్వండి. ఏ ఏరియా మిగిలి ఉందో నోట్ చేసుకోండి! మాకు తెలీలేదు అన్న ఫిర్యాదు రాకూడదు. తెలియజేయడం మీ కర్తవ్యం, తెలుసుకోవడం లేక తెలుసుకోకపోవడం, అది వారికి సంబంధించిన విషయము. ప్రతి ఒక్కరూ మీ చుట్టుప్రక్కల ఉన్న ఏరియాను గమనించండి, ఏ ఏరియా కూడా సందేశం అందకుండా మిగిలిపోకూడదు. అందరికీ వారి వారి భాగ్యము ఉంటుంది, కానీ సందేశమునివ్వడం భాగ్యశాలి ఆత్మలైన మీ కర్తవ్యము. 'మాకు తెలీలేదు' అన్న ఫిర్యాదు వచ్చేలా మా ఏరియాగానీ, ప్రక్క ఏరియాగానీ ఉన్నదా అని ప్రతి ఒక్కరూ పరిశీలించండి. చిన్న గ్రామమైనా, పెద్ద గ్రామమైనా, పట్టణమైనా కానీ సందేమునివ్వడం భాగ్యశాలి ఆత్మలైన మీ పని, మా చుట్టుప్రక్కల ఉన్న ఏరియాలో సందేశం అందిందా అని చూసుకోండి. ఏ ఏరియా వారు కూడా ఫిర్యాదు చెయ్యకూడదు ఎందుకంటే మెజారిటీ ముఖ్య పట్టణాలలోకైతే చేరుకున్నారు ఐనప్పటికీ కూడా ఏదైనా ఏరియా మిగిలి ఉందా అని చూసుకోండి, 'మా బాబా వచ్చారు కానీ మాకెవ్వరూ చెప్పలేదు' అని అనకూడదు. చెక్ చేసుకుంటూ ఉండండి, బాప్‌దాదా చూస్తూ ఉంటారు అయినప్పటికీ మీ మీ ఏరియాలో ఎక్కడెక్కడి వరకు చేరుకోగలరో, ఎక్కడికైతే ఎవ్వరూ ఇంకా చేరుకోలేదో అక్కడ సందేశమును ఇవ్వడం మీ కర్తవ్యము. చిన్న ఏరియా అయినా కానీ మీ ఏరియాకు దగ్గరగా ఆ ఏరియా ఉంటే మీరు నోట్ చేసుకోండి. చిన్న చిన్న ఏరియా వారు కూడా మీకు ఫిర్యాదు చెయ్యవచ్చు, మా తండ్రి వచ్చారు కానీ మాకు తెలీలేదు, మా తండ్రి అని అంటారు, ఎందుకంటే అందరి తండ్రి కదా, మరి మీరెందుకు చెప్పలేదు! అందుకే మీ ఏరియాలో నాలుగు వైపులకూ సందేశం చేరుతుందా అని పరిశీలించుకోండి. అప్పుడు మీ బాధ్యత పూర్తవుతుంది. చిన్న ఏరియానే కదా అని అనుకోకండి, ఆ ఏరియాలోనివారు కూడా పిల్లలే కదా! ఎవరినైనా పంపించండి, కనీసం మనందరి తండ్రి వచ్చారు అనైతే తెలియాలి కదా. ఎటువంటి ప్రోగ్రాము చేసైనా కానీ మీ ఏరియాను పూర్తిగా కవర్ చెయ్యండి. చిన్న ఏరియా అయితే చిన్నవారిని పంపించండి కానీ ఎవ్వరూ వంచితమవ్వకూడదు ఎందుకంటే సమయం

అకస్మాత్తుగా రానుంది, చెప్పి రాదు. మీ నలువైపుల సందేశమును ఇచ్చే కర్తవ్యమును గురించి తప్పకుండా చూడండి. మీ ఏరియాలో ఏ సేవ లేదు అనుకోకండి, మీ ప్రక్కన ఉన్న ఏరియా వారికి చెప్పి, వారిని నిమిత్తం చెయ్యండి, ఏ ఆత్మ కూడా ఉండిపోకూడదు. సందేశం లభించాలి, ఇక తర్వాత వారి భాగ్యము. కావున ప్రతి ఒక్కరూ తమ ఏరియాను చెక్ చేసుకోండి, అది చిన్నని వీధి కావచ్చు, సాధారణమైనవారు ఉండే ఏరియా కావచ్చు, కానీ పిల్లలే కదా. బాబా వచ్చారు అని తెలియాలి. ఏ రీతిలోనైనా సరే ఆ పని చెయ్యండి కానీ మాకు తెలీలేదు అన్న ఫిర్యాదు రాకూడదు. ఇది పిల్లలైన మీ బాధ్యత ఎందుకంటే ఏ పరిస్థితి అయినా అకస్మాత్తుగా ఏ సమయంలోనైనా రావచ్చు. మీ బాధ్యతను పూర్తి చెయ్యండి. ఎవ్వరినైనా పంపించండి కానీ మాకు తెలీలేదు అన్న ఫిర్యాదు మాత్రం రాకూడదు. ఏదో ఒక ఏరియాకు దగ్గరగా అయితే ఉంటారు కదా ఎందుకంటే అకస్మాత్తుగా ఎటువంటి గొడవ అయినా జరగవచ్చు. మీ చుట్టుప్రక్కల ఉన్న ఏరియాను గమనించుకుని ఎవ్వరూ మిగలలేదు కదా అని చెక్ చేసుకోవడం మీ బాధ్యత. ఒకవేళ వేరేవారి ఏరియా అయితే వారి సలహా తీసుకోండి, సలహా తీసుకోకుండా చెయ్యకండి. సలహా తీసుకోండి మరియు పూర్తి చెయ్యండి ఎందుకంటే అకస్మాత్తుగా ఏదైనా జరగవచ్చు కావుననే ఈరోజు బాప్‌దాదా దేశంవారు కావచ్చు, విదేశంవారు కావచ్చు, అందరికీ సూచన ఏమిస్తున్నారంటే, మీ ఏరియాను చూసుకోండి, పెద్దలనుండి సలహా తీసుకుని వారి ద్వారా చేయించండి కానీ మిగిలిపోకూడదు. మీటింగ్ చేసుకుంటారు కదా, అందులో ఒకరికొకరు సలహాలు తీసుకోవచ్చు. సమయం అకస్మాత్తుగా రానుంది అని బాప్‌దాదా చెప్తున్నారు, కనుక, చేస్తాములే, అయిపోతుందిలే, అని కొంతమంది సంస్కారం ఉంటుంది, కావున ఎవ్వరూ సందేశం అందకుండా మిగిలిపోకూడదు. ఇది బాప్‌దాదా అందరికీ సూచనను ఇస్తున్నారు. మీ ఏరియాను చెక్ చేసుకోండి. ఒకవేళ వేరే ఎవరైనా చేయాలనుకుంటే వారిచేత కూడా చేయించండి ఎందుకంటే సమయంపై ఏమీ నమ్మకం లేదు, చిన్న చిన్న విషయాలైతే అకస్మాత్తుగా జరుగుతూనే ఉంటాయి. మీరు మీ ఏరియాను చూసుకోండి, మీ చుట్టుప్రక్కల ఉన్న మీ ఏరియాలో సందేశం చేరుతుందా లేదా అని పరిశీలించుకోండి! ఫిర్యాదు రాదు కదా!

ఇకపోతే బాబాకు అతి గారాల పిల్లలైన మీరు, బాబా పిల్లలుగా అయిన మీరు, ఎంత ప్రియమైనవారు! బాప్‌దాదా కూడా అతి ప్రియమైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు, వాహ్ పిల్లలూ వాహ్! పురుషార్థంలో అలసిపోవద్దు, ఒకవేళ ఏవైనా చిన్న చిన్న విషయాలు వస్తే సహాయాన్ని తీసుకోండి. ఒకవేళ ఎవరినుండి సహాయాన్ని తీసుకోవడం ఇష్టం లేకపోతే యోగబలంతో పరిశీలించుకుని అందుకు తగ్గ ఏదో ఒక సహయోగాన్ని వెతకండి.

మీ ఏరియాను మీరు చూసుకోండి, మాకు సందేశం లభించలేదు అని అనేవారు లేకుండా చూసుకోండి. బాప్‌దాదా ఈరోజు ఇలా ఎందుకు చెప్తున్నారు అని మీరు ఆలోచిస్తుండవచ్చు. ఎందుకంటే బాప్‌దాదా ఏమి చూసారంటే కొంతమందికి దగ్గరగా ఉన్న ఏరియా, వారి బాధ్యత అయిన ఏరియా అయినా దాన్ని పూర్తి చెయ్యడం లేదు కనుక ఏ కారణం చేతనైనా ఏదైనా ఏరియా మిగిలిపోయి ఉంటే దానికి పరిష్కారాన్ని ఆలోచించండి, సందేశాన్ని తప్పకుండా అందించండి. ఎవ్వరినుండీ ఫిర్యాదు రాకూడదు అని బాప్‌దాదా ఈరోజు సూచన ఇస్తున్నారు, ఎందుకంటే మీరు చూస్తారు, వారి ఏరియాను పరిశీలిస్తారు, వారితో పురుషార్థం చేయిస్తారు, అందులో కూడా సమయం పోతుంది. కావున ఇప్పుడు మీ మీ ఏరియాలను చూసుకోండి. మాకు తెలీలేదు అన్న ఫిర్యాదు రాకూడదు. ఒకవేళ సేవ చేసేవారి సహాయం కావాలంటే మీ జోన్ వారికి చెప్పండి, వారు సహాయం చేస్తారు. ఈరోజు సేవ కోసం సూచనను ఇస్తున్నారు, సేవతో పాటు ఇంకెందులో సూచన ఉంటుంది? స్వయాన్ని సంపన్నంగా చేసుకోవాలి. అంతేకానీ స్వయాన్ని కూడా చూసుకునేందుకు వీలు లేనంతగా సేవలోనే బిజీగా అవ్వకండి. స్వయాన్ని కూడా చూసుకోండి మరియు సమయాన్ని కూడా చూడండి. ఇకపోతే అందరూ సంతోషంగా ఉంటున్నారా, ఒకవేళ సంతోషంగా లేకపోతే ఎవరి మీదైతే ఫెయిత్ (నమ్మకం) ఉంటుందో, భావన ఉంటుందో వారి సహకారం తీసుకోండి ఎందుకంటే చిన్న చిన్న విషయాలు ఎప్పుడైనా రావచ్చు, ఇది బాప్‌దాదాకు తెలుసు, అందుకే స్వయాన్ని అలర్ట్‌గా పెట్టుకోవడం మీ బాధ్యత. ఎవరు ఏమన్నా కానీ స్వయం, స్వయాన్ని అలర్ట్‌గా పెట్టుకోవాలి.

ఈరోజు బాప్‌దాదా సేవ మరియు స్వయము రెండిటినీ ఎవరెడీగా చేసుకోమని సూచన ఇస్తున్నారు. సంతుష్టతా వాయుమండలం ప్రతి స్థానంలోనూ ఉండాలి. ఒకవేళ అసంతుష్టత ఉన్నట్లయితే ఎవరి సహకారంతోనైనా, ఎందుకంటే చిన్న చిన్నవైనా లేక పెద్దదైనా కానీ అందుకోసం స్వయాన్ని పవర్‌ఫుల్‌గా తప్పకుండా చేసుకోవాలి. అకస్మాత్తు కోసం తయారుగా ఉండండి అని బాప్‌దాదా ఈరోజు సూచనను ఇస్తున్నారు. ఇలా అవుతుందని మాకు తెలీదు అని మళ్ళీ అనకండి. అలా జరగాల్సిందే, జరుగుతుంది, అది కూడా అకస్మాత్తుగా జరుగుతుంది. మీరందరూ మనసుతో తేలికగా అయినప్పుడు జరుగుతుంది

కనుక స్వయాన్ని పరిశీలించుకోమని బాప్‌దాదా సూచనను ఇస్తున్నారు. బాబా సమానంగా, ఏదైతే బాబా కోరుకుంటున్నారో, తెలుసుకోవడంలో అయితే అందరూ తెలివైనవారే, మరి బాబా, పిల్లల మనసా-వాచ-కర్మ, సంబంధ సంపర్కం అన్ని విషయాలలో అకస్మాత్తుగా ఏమి జరిగినా కానీ ఎదుర్కోగలరా? ఆత్మలోని ఇంటర్నల్ పవర్, ఆత్మ సదా అటెన్షన్‌లో ఉండాలి, సదా తీవ్ర పురుషార్థిగా అవ్వండి. స్వ పరివర్తన మరియు నలువైపుల కూడా పరివర్తనలో సహయోగిగా అవ్వడంలో, రెండింటిలో పరిశీలించుకోండి.

ఇకపోతే అందరూ ఓ.కెగా ఉన్నారా, చేతులెత్తండి. ఓ.కె, ఓ.కె, ఓ.కె? అచ్ఛా, బాప్‌దాదా ముందున్న వారి చేతులను చూస్తున్నారు, వెనుక వారి చేతులు కనిపించడం లేదు. ఇప్పుడు వెనుక ఉన్నవారు చేతులెత్తండి. అచ్ఛా - అందరూ బాప్‌దాదా నుండి చాలా-చాలా ప్రేమ మరియు గారాబాల సహితమైన ప్రియస్మృతులను స్వీకరించండి. మాకైతే బాబా ప్రేమ అంటే తెలీదు అని అనుకోకండి, అటువంటి వారెవ్వరైనా ఉన్నారా? ఎవరైనా ఉన్నారా? లేరు కదా? తెలుసు కదా! పరమాత్మ ప్రేమ ఏమిటో తెలుసు కదా! తెలుసు కదా? అచ్ఛా, తెలుసు అనేవారు చేతులెత్తండి. అందరూ చేతులెత్తుతున్నారు, చేతులు పొడవుగా ఎత్తండి. చేతులు దించండి. చూడండి, చేతులైతే మెజారిటీ పిల్లలు ఎత్తడం బాప్‌దాదా చూసారు, ఎవరైనా మధ్యలో ఉండిపోయినా కానీ మెజారిటీమంది చేతులెత్తారు. ఒకవేళ ఎవరైనా లోపల అర్థం చేసుకుని, చేయి ఎత్తడానికి మొహమాటపడితే, అప్పుడు కూడా ఏదైనా విఘ్నమున్నా కానీ లేక ఏదైనా అలజడి ఉన్నాకానీ మీ దాదీలకు లేదా ఎవరి మీదైతే మీకు నమ్మకం ఉందో, పెద్ద దాదీ లేక దాదీలపై నమ్మకం ఉంటే వారికి వినిపించండి, లోపల పెట్టుకోకండి, లోపలి కోసం ఏదో ఒక వైద్యం తీసుకోండి ఎందుకంటే జరగాల్సిందే, అయితే అకస్మాత్తుగా జరుగుతాయి. ఆ సమయంలో పురుషార్థం చెయ్యలేరు. ఇప్పుడు పరిశీలించుకోండి, ఏదైనా అకస్మాత్తుగా జరిగితే, అలజడి మొదలైనా స్వయాన్ని రక్షించుకుని, వాయుమండలంపై ప్రభావం వేసి ఇతరులకూ సహయోగులుగా అవ్వాలి, ఇది పరిశీలించుకోండి. అందరికీ అర్థమయిందా? అర్థమయిందా. అందరూ తెలివైనవారే. కాదు, బాప్‌దాదాకు మంచిగా అనిపిస్తుంది. ఇలా అనడం లేదు. తెలివైనవారే కానీ అప్పుడప్పుడూ సమయం వచ్చినప్పుడు సమయం తీసుకుంటారు.

అచ్ఛా. నలువైపుల ఉన్న పిల్లలకు దూరం ఉన్నవారికి కూడా మరియు దగ్గరగా ఉన్న వారికి కూడా, స్వయంపై అటెన్షన్ ఉన్నవారికి కూడా చాలా-చాలా అభినందనలు. మోసపోవద్దు, అటెన్షన్ పెట్టండి, ఇస్తున్నారు మరియు ఇస్తూ ఉండండి. ఏ సహాయం కావాలన్నా నిమిత్తమైనవారి నుండి సహాయాన్ని తీసుకోండి. ఎవరినుండి సహాయం తీసుకోవాలి అని కూడా ఆలోచించద్దు, నిమిత్తం వారి గురించి తెలుసు కదా, దాదీలున్నారు కదా! దాదాలు ఉన్నారు, దాదీలు కూడా ఉన్నారు. ఏ పొరపాటునూ మీ లోపల పెట్టుకోకండి, ఒకవేళ ఏదైనా విషయం ఉన్నాకానీ మనసులో పశ్చాత్తాపం చెంది దానిని సమాప్తం చేసెయ్యండి. జమ చేసుకోకండి. బాప్‌దాదా ప్రతి ఒక్కరి ఖాతాను చూస్తే ఎటువంటి ఖాతా కనిపిస్తుంది? ఓ.కె, వెరీ గుడ్ అని ఉంటుందా? అచ్ఛా, ఇందులో చేతులెత్తండి. చేయి అయితే అందరూ ఎత్తుతున్నారు. చూడండి దాదీ, మీరు రండి, చేతులు చూడండి. చేతులెత్తండి, అందరూ మంచిగా ఉన్నారా? అందరూ మంచిగా ఉన్నారా? రండి దాదీ, దాదీను తీసుకురండి. ఈరోజు మోహిని రాలేదా? అచ్ఛా, వచ్చారు.

**సేవ టర్న్ పంజాబ్ జోన్ వారిది, 8000 మంది వచ్చారు:-** పంజాబ్ వారికి వరదానము ఉంది. మొట్టమొదటగా అమృత్‌సర్‌లో సెంటరు తెరవబడింది, కానీ పంజాబ్‌వారు అందరిపై విజయాన్ని పొందారు మరియు తమ సెంటరును నిర్విఘ్నంగా నడిచేలా చూసారు, అందుకే పంజాబ్‌వారికి బాప్‌దాదా కూడా ధన్యవాదాలు చెప్తున్నారు. గురువుల స్థానంలో సద్గురువుకి విజయాన్ని చేకూర్చి పెట్టారు. మంచిగా చేసారు. గురువుల గద్దెల మధ్యలో బ్రహ్మాకుమారీల సెంటరు అమరంగా ఉంది, నిర్విఘ్నంగా నడిచింది. నిర్విఘ్నంగా నడిచింది కదా, పంజాబ్ టీచర్లు చేతులెత్తండి. అచ్ఛా. బాగా శ్రమించారు, ఇప్పుడు కూడా పంజాబ్ టర్న్ కదా.

**మోహిని అక్కయ్యతో:-** బాగున్నారు కదా! (బాబా, మీ వరదానంతో నేను మంచిగా ఉన్నాను) అభినందనలు. బాగున్నారు మరియు బాగా ఉంటారు కూడా. ఏది ఏమి జరిగినా కానీ, బాబా నా బాబా, ఇదే మందు. మంచిగా ఉంటారు. ఇది మధ్య మధ్యలో అవుతూనే ఉంటాయి. అచ్ఛా.

**మున్నీ అక్కయ్యతో:-** చాలా బాగా కృషి చేస్తున్నారు. అందుకు సఫలత ఉంది మరియు ఎలా అయితే నడుచుకుంటున్నారో అంతకంటే మంచిగా చూసుకుంటున్నారు, చూసుకుంటారు కూడా. ఎక్కడినుండి సూచన వచ్చినాకానీ దానిని చేసెయ్యండి, అంతే. ఇక అంతా మంచిగా జరుగుతుంది.

**డబుల్ విదేశీ సోదరసోదరీలతో:-** అచ్ఛా. వీరంతా డబుల్ విదేశీయులు. (200మంది వచ్చారు) ఈరోజుల్లో ప్రతి గ్రూపులో డబుల్ విదేశీయులు ఉంటున్నారు. అచ్ఛా, తమ పాత్రను వహిస్తున్నారు. విదేశాల సేవ కూడా మంచిగా చేస్తున్నారు కానీ ఎంత సేవ చేస్తారో అంతగా సమాచారాన్ని తక్కువగా అందిస్తారు. ఎవరైనా ఒకరు, నెలకు లేక రెండు నెలలకు ఒకసారి అన్ని వైపుల రిజల్టును వ్రాసి పంపుతూ ఉండాలి. సేవలో మంచి వృద్ధి ఉంది, పురుషార్థం కూడా మంచిగా చేస్తున్నారు. (కరాచీ నుండి ఒక్క సోదరుడు వచ్చారు) మంచిది, కరాచీ జన్మ స్థానము కదా. అటువంటి స్థానము నుండి బహుమతి వచ్చిందంటే ఎంతటి మహాన్ ఉన్నారు కదా! అచ్ఛా, బాప్‌దాదాకు సమాచారము లభిస్తుంది, మంచిగా నడుస్తుంది. ఎవరు వచ్చినా కానీ, ఇందులో కరాచీ వారు ఎవరైనా ఉన్నారా? ఒక్కరే ఉన్నారు. చాలా మంచిది, బాగా అనిపిస్తుంది కదా! విదేశీయులను చూస్తే బాప్‌దాదాకు తమ వరల్డ్ కళ్యాణకారి టైటిల్ గుర్తుకొస్తుంది ఎందుకంటే ముందు ఇండియా కళ్యాణకారిగా ఉన్న బాబా ఇప్పుడు విదేశీ కళ్యాణకారిగా ఉన్నారు, అందుకే బాప్‌దాదా సదా విదేశీ సేవను గుర్తు చేసుకుంటూ ఉంటారు. ముందు కేవలం ఇండియా కళ్యాణకారిగా ఉన్నారు, ఇప్పుడు నలువైపుల వ్యాప్తి చేస్తున్నారు. ఏదైనా ఏరియా మిగిలి ఉంటే దానిని యాడ్ చేసుకోండి. కృషి మంచిగా చేసారు. రిజల్టు కూడా మంచిగా ఉంది. అచ్ఛా.

**నిర్వైర్ అన్నయ్యతో:-** ఆరోగ్యం బాగుందా, బాగవుతున్నారు. హాస్పిటల్ చింత చెయ్యకండి. అందరి సలహా తీసుకుని మీటింగ్‌లో ఫైనల్ చేసుకోండి. కేవలం ఇది ఆలోచించండి - ఒక హాస్పిటల్ ఆబూ కారణంగా ఖాళీగా ఉంది, మరి ఇంత పెద్ద ప్రోగ్రాము చేస్తే ఆబూకి ఎవరు వస్తారు? హాస్పిటల్‌కు సంబంధించి అందరి సలహాను ముందు తీసుకోండి. ఆబూలో మరో హాస్పిటల్ తెరవాలా వద్దా అని సలహా తీసుకోండి. (ఆ హాస్పిటల్‌తోటే జత చేస్తాము) కానీ అది రెండవదే అవుతుంది కదా. ఆ ప్లాన్‌ను తయారు చెయ్యండి, చూద్దాము. ప్లాన్ చూపించండి.

**బృజ్‌మోహన్ అన్నయ్యతో:-** (గీతా భగవంతుడి విషయంలో) దానికోసం టాపిక్ కొంచెం మార్చండి. (మీరు చెప్పిన అహింస అన్న టాపిక్‌నే కొనసాగించమంటారా?) కొంచెం మార్చండి. అహింసా పరమోధర్మం అన్నది కొత్త విషయమే కానీ ఆకర్షణ కలిగించే ఏదైనా పాయింటును ఆలోచించండి, కొంచెం మార్చండి. ఆలోచించండి కొంచెం. అందరూ ఆలోచించండి, అందులో టాపిక్ ఆకర్షణీయంగా ఉండాలి. మాకేముందిలే, ఏమైనా కానీ అని ఇప్పటి వరకు ఆలోచించారు, కానీ, ఇందులో నా లాభం కూడా ఉంది అని ఆలోచించండి.

**పంజాబ్ యొక్క పెద్దక్కయ్యలతో:-** పంజాబ్ అయితే చాలా ప్రసిద్ధి. పంజాబ్‌నుండి కన్యలు చాలామంది తయారయ్యారు. అన్నయ్యలు కూడా చాలామంది తయారయ్యారు. దీనితో పూర్తి పంజాబ్ చక్కగా నడుస్తుంది. ఒకరికొకరు సహయోగాన్ని ఇచ్చుకుంటూ మంచి ఉన్నతిని పొందుతున్నారు. ఇప్పుడు మరింత ఉన్నతిని పొందండి, సందేశం అందించండి. సందేశం అందలేదు. (హరిద్వార్‌లో సాధువుల సమ్మేళనం చెయ్యమంటారా) ఏదైనా అలజడి చెయ్యండి. శాంతిగా వింటున్నారు, కొంత వారిది, కొంత వీరిది అన్నీ మిక్స్ అవుతున్నాయి కానీ ఓరిజినల్‌గా ఏమిటి అన్నదానిని కొంచెం ప్రసిద్ధి చెయ్యండి. అప్పుడు మనవారెవరైతే ఉన్నారో వారు వెలువడుతారు. ఎందుకని? అక్కడున్న ప్రసిద్ధి చెందిన సాధువులలో ఒకరిని తయారు చెయ్యండి. ఈ సేవను చెయ్యండి. బ్రహ్మకుమారీల జ్ఞానము మేము జీవితంలోకి తీసుకువచ్చాము అని చెప్పే ఉదాహరణమూర్తులను తయారు చెయ్యండి. అందరూ అయితే కూర్చుని ఉన్నారు, పంజాబ్‌లో ఎవరి నుండైనా సహాయం తీసుకోండి. ఇండియాది తీసుకోవచ్చు, అందరిదీ తీసుకోవచ్చు. కృష్ణుడి బదులుగా శివుడు అని బ్రహ్మకుమారీలు అంటారు అని అందరికీ తెలియాలి. ఈ సందేశం వెలువడాలి. ఇది పంజాబ్ సేవ. మరి ఈ ధ్వని వెలువడాలి కదా. ఒకవేళ ఈ ధ్వని వెలువడితే పంజాబ్‌కు బహుమతిని ఇస్తాము. ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా కానీ వీరిది ఈ మతము అని వారు అనాలి. దీని గురించి అందరి ఆలోచనలు జరగాలి. ఏదైనా అద్భుతం చేసి చూపించండి. అందరూ కలిసి సలహా తీసుకోండి. బాగుంది. శాంతిగా జరుగుతుంది, అందరూ మౌనంగా ఉంటున్నారు.

**జలంధర్ రాజ్ దీదీ అనారోగ్యంతో ఉన్నారు కనుక రాలేకపోయారు:-** వారి కోసం టోలీ తీసుకోండి.

**జయంతి అక్కయ్య ఇలా అన్నారు - బాబా, జానకి దాదీని మీరు 8 రోజుల కోసం లండన్ పంపించారు, అందుకోసం చాలా-చాలా థ్యాంక్స్:** అందరూ సంతోషించారు కదా. బాగుంది, డ్రామాలో ఏమి ఉన్నదో అది బాగా జరిగింది.

## "పరమాత్మ ప్రేమకు పాత్రులైన పిల్లలు ప్రేమను తీసుకుంటూ, ఇస్తూ ఫాలో ఫాదర్ చేసి స్వయాన్ని కూడా నిర్విఘ్నులుగా చేసుకోండి మరియు మీ సమీప సహచరులను కూడా నిర్విఘ్నంగా చెయ్యండి"

ఈరోజు ప్రేమ సాగరుడు నలు వైపుల ఉన్న పిల్లలందరికీ చాలా-చాలా-చాలా ప్రేమను ఇస్తున్నారు. ఈ పరమాత్మ ప్రేమ పూర్తి కల్పంలో ఇప్పుడు సంగమ సమయంలోనే ప్రాప్తిస్తుంది. ప్రపంచంవారు ఈరోజును ప్రేమ రోజుగా చెప్తారు కానీ పిల్లలైన మీకు మాత్రం సంగమయుగంలోని ప్రతి రోజూ బాబా ప్రేమను పొందే రోజు. ఈనాటి స్మృతిచిహ్నం అనుసారంగా బాప్‌దాదా ఎదురుగా పిల్లలైన మీరు ఉన్నారు కానీ బాప్‌దాదా హృదయంలో నలువైపుల ఉన్న పిల్లలు, విదేశాలవారు కావచ్చు, గ్రామంలోని వారు కావచ్చు, కానీ పిల్లలు ప్రతి ఒక్కరూ బాబా హృదయానికి ప్రియమైనవారు. నిజానికి, ఈ సంగమ యుగమంతా పరమాత్మ ప్రేమకు మీరు పాత్రులు కానీ ఈరోజు విశేషంగా ప్రపంచం వారి అనుసారంగా ప్రేమ రోజు కావున బాప్‌దాదా కూడా నలువైపుల ఉన్న పిల్లలందరికీ అనంతమైన ప్రేమను, హృదయపూర్వక ప్రేమను, సదా ఉల్లాస-ఉత్సాహాలలో ఎగిరేందుకు ప్రేమను, ప్రేమకు పాత్రులైన పిల్లలకు, పిల్లలందరినీ ఎదురుగా ఇమర్జ్ చేసుకుని ఇస్తున్నారు. మీరైతే ఎదురుగా ఉన్నారు సాకారంలో, కానీ బాప్‌దాదా ఎదురుగా నలువైపుల ఉన్న పిల్లలు, ప్రేమకు పాత్రులైన పిల్లలు ప్రేమను ఇస్తున్నారు మరియు ప్రేమను తీసుకుంటున్నారు. ఈరోజును జరుపుకునేందుకు కారణాన్ని చెప్తారు కానీ పిల్లలు ప్రతి ఒక్కరూ సంగమంలోని ప్రతి సమయము పరమాత్మ ప్రేమకు పాత్రులు. ఈ ప్రేమకు పాత్రులైన ఆత్మలు బాబాకు అతి ప్రియమైనవారు, బాబాకు అతి గారాల పిల్లలు. ఈ పరమాత్మ ప్రేమ సంగమయుగంలోని ఒక్క జన్మలో మాత్రమే లభిస్తుంది. ఈ ప్రేమ అనేక జన్మల దుఃఖమును, బాధను సమాప్తం చేసి సదా సంతోషమనే ఔషధమును ఇచ్చేది. పిల్లలు ప్రతి ఒక్కరూ పరమాత్మ ప్రేమకు అధికారి ఆత్మలు. ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి నుండి హృదయపూర్వక ప్రేమను పొందుతున్నారు మరియు ఇస్తున్నారు కూడా. మీరందరూ కూడా ప్రేమ స్వరూప ఆత్మలై మీ స్వరూపాన్ని చూపిస్తున్నారు. పిల్లలందరి నయనాలలో, మస్తకంలో పరమాత్మ ప్రేమ ఇమిడి ఉంది. ఇప్పుడు మీరందరూ ఇతర సోదరసోదరీలను పరమాత్మ ప్రేమకు పాత్రులుగా అయ్యేందుకు ఉత్సాహపరచండి.

బాబా సమానంగా అవ్వాలన్న ఉల్లాస-ఉత్సాహాలు పిల్లలందరిలో ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఫాలో ఫాదర్ చేసేవారు కదా! ఎలా అయితే బాబాకు పిల్లలందరి పట్ల, పురుషార్థంలో నంబరువారీగా ఉన్నాకానీ బాబా ప్రేమ సదా పిల్లలందరి పట్ల ఉంటుంది. నలువైపుల ఉన్న పిల్లలందరికీ అమృతవేళ బాప్‌దాదా విశేషంగా ప్రియస్మృతులను మరియు వరదానాలను ఇస్తారు. ప్రభు పాత్రులైన ఇటువంటి పిల్లల అదృష్టం ఇది, ఇప్పుడు బాప్‌దాదాకు మరొక సంకల్పం ఉంది, వినిపించమంటారా? వినిపించమంటారా, చెయ్యాల్సి ఉంటుంది. చేసేవారు చేతులెత్తండి. ధైర్యమైతే చాలా బాగా ఉంది, బాప్‌దాదా సంతోషిస్తున్నారు, పిల్లల ధైర్యము తండ్రి సహకారము కూడా ఉంది. ఇప్పుడు ఈ అద్భుతం చేసి చూపించండి - పిల్లలందరూ నిర్విఘ్నంగా అయ్యి బాబా సమానంగా అవ్వాలి. లక్ష్యమైతే అందరికీ ఉంది కానీ మధ్య మధ్యలో ఏదో ఒక విఘ్నము కొంచెం ఢీలాగా కూడా చేసేస్తుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరూ లక్ష్యం పెట్టుకుని నిర్విఘ్నంగా, మనసా, వాచ, సంబంధ సంపర్కంలో నిర్విఘ్నంగా ఉంటూ సదా బాబా సమానంగా అయ్యి ఇతరులను కూడా ఉల్లాస ఉత్సాహాలలోకి తీసుకువచ్చి వారికి సహయోగులుగా అయ్యి వారిని నిర్విఘ్నంగా చెయ్యాలని బాబా ఆశిస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ సేవా స్థానాన్ని నిర్విఘ్నంగా చేసి అందరి ఆశీర్వాదాలను తీసుకోండి. ప్రతి సేవాకేంద్రము లేక ప్రతి ఒక్కరూ ఎక్కడైతే ఉంటున్నారో, ఇంట్లో కావచ్చు, సెంటరులో కావచ్చు, "నేను నిర్విఘ్నంగా అవుతాను మరియు తోటివారిని నిర్విఘ్నంగా చేసే సేవను చేస్తాను" అన్న దృఢ సంకల్పం చెయ్యండి. కనీసం ప్రతి సెంటరులో తమ తోటివారికి సహయోగిగా అయ్యి నిర్విఘ్నులుగా అయ్యే సేవను చేసి సఫలురుగా అవ్వండి. బాప్‌దాదా ఇప్పుడు, సేవాకేంద్రము కావచ్చు, లేక స్వయం ఎక్కడైనా ఉండవచ్చు, స్వయాన్ని నిర్విఘ్నంగా, సంకల్పమాత్రంలో కూడా వ్యర్థం సమాప్తం, ఇలా అవ్వండి మరియు తయారు చెయ్యండి, ఇది వీలవుతుందా?

మరి ఈరోజునుండి, చూడండి, అందరూ చేతులెత్తుతున్నారు. వెనుక ఉన్నవారు చేయి ఊపండి. అచ్ఛా. మరి ఈరోజు నుండి స్వయాన్ని నిర్విఘ్నంగా మరియు ఎక్కడున్నా, ఆ స్థానాన్ని, సహచరులను నిర్విఘ్నంగా చెయ్యండి - ఇప్పటి నుండి ఈ దృఢ సంకల్పం చేస్తున్నారా? మీ తోటివారిని కూడా చెయ్యగలరా? ఇందులో చేతులెత్తండి. ఆలోచిస్తూ లేపుతున్నారు. మీరు స్వయాన్ని విశ్వ కళ్యాణకారులుగా చెప్పుకుంటున్నప్పుడు విశ్వ పరివర్తనకు ముందుగా మీరు ఎక్కడైతే ఉంటున్నారో ఆ స్థానాన్ని మీరు నిర్విఘ్నంగా చెయ్యాలి కదా! లక్ష్యం పెట్టుకోండి, ఎలా అయితే మీరు స్వయాన్ని నిర్విఘ్నంగా చేసుకున్నారో, సంకల్పంలో సఫలత ఉన్నదో, అలాగే మీ తోటివారిని, వాతావరణాన్ని కూడా తయారు చెయ్యండి, అప్పుడే మీ రాజ్యము వస్తుంది కదా! మరి ఇప్పుడు, ఈరోజు బాప్‌దాదా ఇదే పనిని ఇస్తున్నారు, స్వయమైతే తయారయ్యారు, ఇందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ మీ తోటివారిని కూడా నిర్విఘ్నంగా చెయ్యండి ఎందుకంటే మీ రాజ్యాన్ని స్థాపన చేసుకోవాలి కదా, రాజ్యంలో అందరూ ఉంటారు కదా! కావున సంకల్పం చెయ్యండి, మీ తోటివారి నుండి ఎంత అవసరమైతే అంత సహాయాన్ని తీసుకోండి. సహాయాన్ని తీసుకుని కూడా తయారుచెయ్యాలి. ఈ సంకల్పం చెయ్యగలరా? చెయ్యగలమని అనుకుంటే చేతులెత్తండి. చేతులైతే అందరూ ఎత్తుతున్నారా?

చాలా మంచిది. ధైర్యముంది, ఎవరెలా ఉన్నా కానీ మీ వాతావరణం ఎంత పవర్‌ఫుల్‌గా ఉండాలంటే మీ వాతావరణం, అందులోని ప్రతి ఒక్కరూ నిర్విఘ్నంగా ఉండాలి. ఇది వీలవుతుందా? వీలవుతుందా? వీలవుతుందని అనుకునేవారు చేతులెత్తండి. వెనకున్నవారు చేతులెత్తుతున్నారా, ఇలా ఇలా అనండి. చేతులెత్తి సంతోషపెట్టారు, అభినందనలు. మంచిది, సంకల్పమైతే చేసారు, చెయ్యాలి. ఎందుకని? మీతో ఉండేవారిని, మీ సంబంధంలో ఉన్నవారిని మీ తోటివారిగా చేసుకోవాలి కదా! నంబరువారీగా అవుతారు, ఇది బాప్‌దాదాకు కూడా తెలుసు, కానీ తేడా అయితే కనిపిస్తుంది కదా! మరి ఈరోజు నుండి విశేష సంకల్పాన్ని ఉత్పన్నం చెయ్యండి–మా కనెక్షన్‌లోని వారిని, సమీపంగా ఉన్నవారిని కూడా నిర్విఘ్నంగా చెయ్యాలి. చెయ్యగలరా? చెయ్యగలరా? చేస్తారా? మొదటి లైనువారు చేతులెత్తడం లేదు. మీ రాజ్యాన్ని తీసుకురావాలి కదా. మరి రాజ్యంలో తోటివారిని కూడా తీసుకురావాలి కదా, వారిని వదిలి పెట్టేస్తారా? ఒకరికొకరు సహకరించుకుంటూ లక్ష్యాన్ని పెట్టుకున్నా కూడా మీ ధైర్యము తండ్రి సహాయము ఉంటాయి. ఇది వీలవుతుందా? వీలవుతుంది అని అనుకుంటే చేతులెత్తండి. చేతులైతే అందరూ బాగా ఎత్తుతారు. చేతులెత్తి బాప్‌దాదాను సంతోషపెట్టేస్తారు.

మరి బాప్‌దాదా సమయం ఇస్తున్నారు, మీ కనెక్షన్‌లోకి వచ్చేవారిని మీ సమానమైన తోటివారిగా చెయ్యండి. నలువైపుల ఉన్న బ్రాహ్మణులు సదా నిర్విఘ్నము, ఇది వీలవుతుందా లేక కష్టమా? వీలవుతుంది అని అనుకునేవారు చేతులెత్తండి. అచ్ఛా. ఈ మొదటి లైనువారు, వీలవుతుందా? మరి వచ్చే సీజన్ వరకు సమయం ఇవ్వమంటారా లేక ఇప్పుడేనా? ఇప్పుడు వీలవుతుందా? మీ తోటివారిని మీ సమానంగా చెయ్యాలి. నంబరువారీగా ఉంటారు కానీ విఘ్న రూపంగా అవ్వకుండా ఉండే విధంగా తయారు చెయ్యండి. మొదటి లైను వారు చెప్పండి, వీలవుతుందా? ముందున్నవారు? అచ్ఛా. ధైర్యము బాగుంది. మరి తరువాతి సీజన్‌లో వచ్చినప్పుడు ఈ శుభవార్త వింటాము. మేము పురుషార్థం చేసి, కొంచెం కష్టపడాల్సి ఉంటుంది కానీ తోటివారిని, సమీపంగా ఉన్నవారిని నిర్విఘ్నంగా చేస్తాము అని అనుకునేవారు చేతులెత్తండి. చేతులైతే చాలా బాగా ఎత్తుతారు, శభాష్, శభాష్. ఇప్పుడు బాప్‌దాదా ప్రతి నెల రిజల్టును చూస్తారు. కనీసం మీకు సమీపంగా ఉన్న మీ తోటివారినైతే మీ సమానంగా తయారు చెయ్యాలి కదా! తయారు చెయ్యగలరా? తయారు చెయ్యగలరా? అచ్ఛా, ఇందులో చేతులెత్తండి. చేతులైతే అందరూ ఎత్తుతున్నారు. ఇలా సహయోగిగా అయ్యేవారికి బాప్‌దాదా అభినందనలు ఇస్తున్నారు, మళ్ళీ వచ్చినప్పుడు అయ్యిందా లేదా అని రిజల్టు చూస్తారు. వీలవుతుందా? వీలవుతుందా? మొదటి లైనువారు చేతులెత్తడం లేదు! ఎందుకంటే అందరూ నిమిత్తమైన వారు కదా, నిమిత్తమైన వారు శ్రద్ధ వహించాలి. అచ్ఛా, ధైర్యము మీది, సహాయము తండ్రిది.

మరిప్పుడు చేసి చూపిస్తారు కదా బాబాకు! బాప్‌దాదా చూస్తారు. ఇలా ప్రాక్టికల్‌గా ఎవరైతే తమ తోటివారిని నిర్విఘ్నంగా చేస్తారో వారికి బాప్‌దాదా బహుమతిని ఇస్తారు. కానీ మీరు చెప్పాక కొంచెం ఎన్‌క్వయిరీ అయితే చేస్తాము కదా. ఇందుకు తయారా? మొదటి లైనువారు చెప్పండి. మంచిది. ధైర్యమున్న వారికి తండ్రి సహాయం మరింత లభిస్తూ ఉంటుంది. అచ్ఛా.

ఈరోజు ప్రేమ రోజు. మరి ప్రేమలో అన్నీ సహజంగానే అయిపోతూ ఉంటాయి. ఎలా అయితే మీరందరూ ధైర్యమును ఉంచారో అలాగే బాబా కూడా సహాయం చేస్తారు, తోటివారు కూడా సహాయం చేస్తారు అప్పుడు ప్రాక్టికల్‌గా కనిపిస్తుంది. పరివర్తన అయితే జరగాల్సిందే కదా. చిన్న చిన్న విషయాలను మీరే పరివర్తన చేసేసుకోండి. చెప్పాల్సిన అవసరం లేదు. ఏమి చెయ్యాలి, ఏమి చెయ్యకూడదు అని తెలుసుకోగలిగేంత తెలివైనవారే కదా! మరి ఏది చెయ్యకూడదో అది చెయ్యకండి, అంతే.

పిల్లలు విశ్వ పరివర్తకులుగా అవ్వడానికి ప్రతి ఒక్కరినీ నిర్విఘ్నంగా చెయ్యాలి, తోటివారినీ చెయ్యాలని బాప్‌దాదా ఆశిస్తున్నారు ఎందుకంటే మీరు విశ్వ పరివర్తకులు, మరి ఒకరిద్దరు సహచరులను మార్చడం ఏమంత కష్టము! కావున ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించండి, మేము మా వాతావరణాన్ని మరియు తోటివారిని నిర్విఘ్నంగా చెయ్యాల్సిందే. విశ్వాన్ని తయారు చేసేవారు మీరు, బాప్‌దాదా చిన్న పనినే ఇస్తున్నారు. సంకల్పం చేస్తే చేతులెత్తండి. సంకల్పం చేసేవారు (అందరూ చేతులెత్తారు) చేతులెత్తి సంతోషపెట్టారు. అభినందనలు, అభినందనలు, అభినందనలు. ఇప్పుడిక మరోసారి వచ్చేసరికి శుభవార్త వింటాము కదా. వింటామా, వింటామా? ఇందులో చేతులెత్తండి. మీకు సమీపంగా ఉన్నవారిని, తోటివారిని నిర్విఘ్నంగా చెయ్యండి. చిన్న పనినే ఇస్తున్నాము, అందరినీ అని చెప్పడం లేదు. అచ్ఛా.

బాప్‌దాదాకు మజా వస్తుంది, పిల్లలు ధైర్యమును ఉంచినప్పుడు బాప్‌దాదాకు చాలా సంతోషం కలుగుతుంది. పిల్లల ధైర్యము తండ్రి సహాయము. తోడుగా ఉండనే ఉన్నారు. మరి వచ్చేసారికి ఏ రిజల్టును చూస్తాము? తోటివారు, సమీపంగా ఉన్నవారిలో పరివర్తన. అంతే కదా! ఇది చేస్తారు కదా? మీ తోటివారినైతే మీ సమానంగా చేస్తారు కదా! ఇందులో చేతులెత్తండి. చేతులెత్తడంలో అయితే చాలా బాగున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, చేయి ఎత్తడంలోనైనా ధైర్యమును ఉంచారు. చెయ్యడంలో ఒకరికొకరు తోడుగా ఉండండి. మరి అందరూ సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నవారు చేతులెత్తండి. సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోనివారు, సదా సంతోషము? సదా సంతోషము? వెనుక ఉన్నవారు సదా సంతోషంగా ఉన్నారా? చేతులు పొడవుగా ఎత్తండి. అచ్ఛా. సదా సంతోషంగా ఉండండి మరియు సదా సంతోషపరచండి. సమ్మతమేనా! తయారు చెయ్యాల్సిందే ఎందుకంటే మీ రాజ్యం స్థాపన కానుంది, అవ్వాలంటే మీ తోటివారిని తోడుగా తీసుకు వెళ్ళాలి కదా! అచ్ఛా.

**ఈస్టర్న్ జోన్, తమిళనాడు, నేపాల్, అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా నుండి 17 వేల మంది వచ్చారు:-**(అందరినీ నంబరువారీగాలేపారు) ప్రతి స్థానంలోని జోన్, సబ్‌జోన్ ఇన్‌ఛార్జ్ అక్కయ్యలు లేచారు,

మీకు సేవ కోసం ఏ ఏరియా అయితే లభించిందో దానిని నిర్విఘ్నంగా చెయ్యాల్సిందే అని లక్ష్యం పెట్టుకోండి. మీరు సంకల్పం చెయ్యండి ఎందుకంటే రాజధాని స్థాపన చెయ్యాలి. అర్థకల్పం రాజధాని ఉంటుంది. మరి ఇందుకోసం కొంచెం తిరిగి కష్టపడండి. హెడ్ ఎవరైతే ఉన్నారో వారు అన్ని స్థానాలకు వెళ్ళి సమస్యలను పరిష్కరించండి. సమస్యలైతే ఒకే రకంగా ఉంటాయి కానీ ప్రతి ఒక్కరూ తమ ఏరియాలో సమస్యను సమాప్తం చేసి సఫలతామూర్తులుగా అవ్వండి. సరేనా. చేతులెత్తండి. అచ్ఛా. ఈసారి వచ్చినప్పుడు మీ ఏరియాలోని విఘ్నాలు సమాప్తమయ్యాయా అని అడుగుతాము. అడగమంటారా? ఎందుకంటే అవ్వాల్సింది మీరే కదా, ఎవరైతే కూర్చుని ఉన్నారో వారే కదా, అవ్వాలి మరియు తయారు చెయ్యాలి. రాజధాని స్థాపన అయితే ఇక్కడి నుండే సంస్కారాలను నింపుకుంటారు కదా. ఏమీ ఫర్వాలేదు, బాప్‌దాదా కూడా సహయోగిగా అవుతారు. ఏదైనా సమస్య ఉంటే యజ్ఞానికి వ్రాసి పంపండి, మంచిగా అయిపోతుంది, ఎటువంటి సహాయం ఇవ్వగలరో అది అందుతుంది. నిర్విఘ్నంగా అయితే అవ్వవలసిందే. అప్పుడే కదా మీ రాజ్యము స్థాపన అవుతుంది. చాలా మంచిది.

**డబుల్ విదేశీ సోదరసోదరీలు 400 మంది వచ్చారు:-** మీరు డబుల్ విదేశీయులు, చాలా మంచిది. డబుల్ విదేశీయులను చూసి బాప్‌దాదా సంతోషిస్తారు, వాహ్ డబుల్ విదేశీయులు వాహ్! ఎందుకంటే మీరు బాబాను విశ్వ పితగా ప్రసిద్ధి చేసారు. భారత కళ్యాణి కాదు, విశ్వ కళ్యాణి. ఒకప్పుడు భారత కళ్యాణిగా ఉన్నారు కానీ ఇప్పుడు నలువైపుల సేవ పెరిగిన కారణంగా ప్రాక్టికల్‌గా విశ్వ కళ్యాణిగా అయ్యారు. మరి మీకు చాలా-చాలా-చాలా ప్రియస్మృతులు మరియు చాలా-చాలా అద్భుతం చేసి ముందుకు వెళ్ళేవారిని బాప్‌దాదా చూస్తున్నారు. మంచి పురుషార్థం చేస్తున్నారు. ప్రతి స్థానం వేర్వేరుగా ఉన్నప్పటికీ భారతదేశం కాక విశ్వపిత అని అనిపించుకునేందుకు నిమిత్తులయ్యారు. మంచిది. డబుల్ విదేశీయులకు బాప్‌దాదా ఈరోజు డబుల్ ప్రేమను ఇస్తున్నారు. దూరంగా ఉన్నప్పటికీ, దూరదేశంవారు కానీ మనసు దగ్గరగా ఉంది. ఇలానే కదా. చేతులెత్తండి. చాలా మంచిది. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు మరియు ముందుకు వెళ్తున్నారు, విదేశీయులు అక్కడ అభివృద్ధి చెందుతున్నారు, ఇందుకు అభినందనలు. అచ్ఛా. ఒకరికొకరు సహయోగులుగా అవ్వండి. నిమిత్తమైన జయంతి ఎక్కడ? మీరు చాలా తిరుగుతారు. సేవ బాగా చేస్తారు. మీ తోటివారు కూడా మంచిగా ఉన్నారు. బాప్‌దాదా డబుల్ విదేశీయులకు డబుల్ ప్రియస్మృతులను ఇస్తున్నారు. అభినందనలు, అభినందనలు, అభినందనలు, అభినందనలు. అచ్ఛా.

నలువైపుల ఉన్న పిల్లలకు, దేశంవారు కావచ్చు, విదేశం వారు కావచ్చు పిల్లలందరికీ బాప్‌దాదా హృదయపూర్వక ప్రియస్మృతులను ఇస్తున్నారు, మరియు శుభవార్త వినిపిస్తున్నారు - నలువైపుల దేశంలోకానీ విదేశాలలో కానీ సేవపై మంచి అటెన్షన్ ఉంది, వృద్ధి ఉంది మరియు ఇక ముందు కూడా వృద్ధి అవుతూ ఉంటుంది. అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**మున్నీ అక్కయ్యతో:-** అందరూ సంతోషంగా ఉన్నారు, సంతుష్టంగా ఉన్నారు, సేవ చేస్తున్నారు, చేస్తూ ఉంటారు.

**దాదీ జానకితో:-** (బాప్‌దాదాకు గులాబీ పూల మాలను వేసారు) ఈ హారము మీ అందరి ప్రేమకు గుర్తు. మీరు నిమిత్తంగావేస్తున్నారు కానీ మీ అందరి ప్రేమ బాప్‌దాదాకు చేరుకుంటుంది. అందరి ప్రేమ బాప్‌దాదాకు చేరుకుంటుంది. అందర్నీ ముందుకుతీసుకురాలేము కనుక దూరం నుండే బాప్‌దాదా వాహ్ పిల్లలూ వాహ్ అంటున్నారు.

**మోహిని అక్కయ్యతో:-** బాగున్నారు. మంచిగా అయిపొయ్యారు. ఇప్పుడిక మంచిగా ఉంటారు.

(రతన్ మోహినీ దాదీకు గుల్బర్గా యూనివర్శిటీ నుండి డాక్టరేట్ డిగ్రీ లభించనుంది) మంచిది.

**డా.నిర్మల దీదీతో:-** మంచిగా సంభాళిస్తున్నారు, స్థానం కూడా మంచిగా జరుగుతుంది. అభినందనలు.

**హంసా అక్కయ్యతో:-** ఎవరైతే చేస్తారో వారికి లోపల లోపలే పుణ్య ఖాతా అనుభవం అవుతుంది. అవుతుందా? మీరు దాదీను సంభాళిస్తున్నారు, అందులోనే అన్నీ వచ్చేస్తాయి, ఒక్క దాదీ సేవనే చెయ్యడం లేదు, అనేకుల సేవను చేస్తున్నారు.

**ముగ్గురు అన్నయ్యలు బాప్‌దాదాకు పుష్పగుచ్ఛాలను ఇచ్చారు:-** బాగుంది, మంచిది. అందరూ నిర్విఘ్నంగా ఉన్నారు. అన్ని పనులు చక్కగా జరుగుతున్నాయి. ఎవరి విషయం ఉందో అది కూడా మంచిగా అవుతుంది. అవుతుంది కదా! అభినందనలు.

**బ్రిజ్‌మోహన్ అన్నయ్యతో:-** మీరు టాపిక్‌ను మార్చలేదా? (మార్చాము, బాప్‌దాదాకు చూపించారు) దీనితో అర్థమవుతుందా? ముఖ్యంగా గీత గురించి కదా, అది కొంచెం ఇందులో దాగిపోయింది. ఇంకా ఆలోచించండి. ఆలోచిస్తే మంచిగా అయిపోతుంది.

**హరిద్వార్‌లో సాధువుల సమ్మేళనం చేస్తున్నారు:-** మంచిది, వారిని మేల్కొల్పండి.

**రమేష్ అన్నయ్యతో:-** కార్య వ్యవహారాలు చక్కగా నడుస్తున్నాయి కదా!

**డా.బనారసి అన్నయ్యతో:-** సేవ బాగా చేస్తున్నారు, అభినందనలు, అలసిపోరు. మంచిది. మీకు వరదానం ఉంది.

## "శివ అవతరణ సందర్భంగా వ్యర్థాన్ని సమాప్తం చేసే బహుమతిని బాబాకు ఇవ్వండి, విశేషమైన అటెన్షన్ ఇచ్చి ఒక నెల నిర్విఘ్న అవస్థను అనుభూతి చెయ్యండి"

ఈ రోజు గారాల పిల్లలందరికీ శివ అవతరణ, శివ జయంతికి శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఈరోజు ఉదయం నుండే అందరి హృదయాలలో పరమాత్మ అవతరణకు, స్మృతిచిహ్నానికి ఎంతో సంతోషాన్ని బాప్‌దాదా చూసారు. ఎందుకంటే బాబా అవతరణతో పాటు పిల్లలైన మీ దివ్య జన్మ కూడా జరిగింది. అంటే పిల్లలు తండ్రికి శుభాకాంక్షలు తెలిపితే బాప్‌దాదా కూడా ఒక్కొక్కరికీ మీ దివ్య జన్మ కోసం లక్షరెట్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జన్మించినప్పటి నుండి ఇప్పటి వరకు ఉన్న సంగమయుగ స్మృతులు ప్రతి ఒక్కరి మనసులో మెదులుతున్నాయి. ఈరోజు అందరి మనసులలో శివ అవతరణ జరిగిన సంతోషం కనిపిస్తుంది అలాగే బాబాకు కూడా పిల్లల దివ్య జన్మ జరిగిన సంతోషం చాలా-చాలా ఉంది. వాహ్ గారాల మధురమైన పిల్లలూ వాహ్! ఎందుకంటే బాబాతోపాటు పిల్లలైన మీది కూడా ఇది అలౌకికమైన, దివ్యమైన, పూజ్యనీయ జన్మ. ఈ సంగమంలో బాబాతో పాటు అవతరించారు అంటే క్రొత్త జన్మ తీసుకుని విశ్వ కళ్యాణ కర్తవ్యానికి నిమిత్తులుగా అయ్యారు. బాబాతో పాటు పిల్లలైన మీరు కూడా ప్రతి కర్తవ్యంలో కలిసి ఉన్నారు. ఈ విశ్వాన్ని పరివర్తన చెయ్యవలసిందే అన్న ఉల్లాస-ఉత్సాహాలు ప్రతి ఒక్కరికీ ఉన్నాయి. మనసులో ఉత్సాహం ఉంది కదా! ఉత్సాహం ఉంటే చేతులెత్తండి. అచ్ఛా.

మెజారిటీ పిల్లలలో తమ రాజ్యం రాబోతుందన్న సంతోషం చాలా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఎందుకంటే మా రాజ్యం ఇక వచ్చేసినట్లే అని తెలుసు. ఈ శివరాత్రి, పిల్లలందరికీ తండ్రి అవతరణ యొక్క సంతోషాన్ని ఇస్తుంది. ఈ రోజు అందరి మనసులలో శివబాబా స్మృతి నిండి ఉంది. మా బాబా వచ్చేసారు. మా రాజ్యం వచ్చేసినట్లే. బాప్‌దాదా కూడా పిల్లల ఉల్లాస-ఉత్సాహాలను చూసి పిల్లల గురించి వాహ్ పిల్లలూ వాహ్! అన్న పాటను పాడుతున్నారు. విశేషంగా సేవలో మునిగి ఉన్న పిల్లలు రాత్రింబవళ్ళు తమ మనసులో 'మా రాజ్యం వచ్చేస్తుంది' అన్న పాటను పాడుకోవడం బాబా చూసారు. ఇప్పుడు ఆ రాజ్యంలోకి వెళ్ళడానికి అవసరమైన తయారీలు ఏమిటో తెలుసు కదా.

ఈ శివరాత్రి రోజున ప్రతి ఒక్కరూ తమ మనసు యొక్క చార్టును చూసుకోండి. తమ రాజ్యంలోకి వెళ్ళడానికి తమలో సంపూర్ణతను ఎంతవరకు తీసుకువచ్చారని చూసుకోండి. ఎందుకంటే సంపూర్ణ రాజ్యంలోకి వెళ్ళాలి, అక్కడ దుఃఖము నామమాత్రానికి కూడా ఉండదు. కనుక ఇప్పటి నుండే మీ మనసులో సదా నిర్విఘ్నంగా ఉండే సంస్కారాన్ని చూస్తున్నారా? విఘ్నం వచ్చే కన్నా ముందే నిర్విఘ్న స్థితి అనుభూతి అవుతుందా? ఇప్పుడు బాప్‌దాదా పిల్లలలో విఘ్న వినాశక స్థితిని చూస్తున్నారు మరియు చూడాలని కూడా అనుకుంటున్నారు. బాబాకు నిర్విఘ్న సహచరుడిగా అయ్యి ఉండాలన్న పక్కా సంస్కారము కొంతమంది పిల్లలలో ఉంది, అటెన్షన్ ఉంది కానీ అటెన్షన్ అంటే అర్థము నో టెన్షన్, ఈ విషయంపై మంచి శ్రద్ధనే ఉంది ఎందుకంటే ఇప్పుడు నిమిత్తంగా ఉన్న పిల్లలైన మీరు నిర్విఘ్న స్థితిని అనుభూతి చేసుకుంటేనే మీ నిర్విఘ్నత యొక్క వైబ్రేషన్లు పురుషార్థీ పిల్లల వరకు చేరుకుంటాయి.

నిర్విఘ్న స్థితి ఎంతవరకు ఉంటుంది అని ఈరోజు బాప్‌దాదా చూసారు. కొంతమంది పిల్లల రిజల్టులో మంచి అటెన్షన్‌ను చూసారు. ఆ పిల్లలకు బాప్‌దాదా ఈ రోజు శివ అవతరణ రోజున, శివ అవతరణకు గుర్తు అయిన ఈరోజున ఇటువంటి నిర్విఘ్నంగా ఉండాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్న వారికి బాప్‌దాదా అవతరణ రోజున శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు మరియు హృదయాభిరాముడు తమ హృదయ ప్రేమను కూడా ఇస్తున్నారు. వాహ్ పిల్లలూ వాహ్! అని మనసులో పాట కూడా పాడుకుంటున్నారు. అటెన్షన్ ఇవ్వడమంటే టెన్షన్ లేకుండా ఉండటము, అందుకు గుర్తు అ టెన్షన్, టెన్షన్ లేకుండా ఉండటము. ఇటువంటి పిల్లలు కూడా ఉన్నారు, ఇది బాప్‌దాదా గమనించారు కానీ సదా అటెన్షన్‌లో ఉండేవారు బాబా అనుకున్నదానికన్నా తక్కువగా ఉన్నారు. మరి ఈనాటి అవతరణ దివసము రోజున పిల్లలు ప్రతి ఒక్కరూ తమ పురుషార్థము అనుసారంగా తమ వద్ద నోట్ చేసుకోండి, మీ అనుసారంగా మీ సమయాన్ని మీరు ఫిక్స్ చేసుకోండి, అంత సమయము నిర్విఘ్నంగా ఉండండి ఎందుకంటే రాబోయే సమయంలో నిర్విఘ్నంగా ఉండే అటెన్షన్ అవసరమవుతుంది అందుకే విశ్వంలో నలువైపుల ఉన్న పిల్లలు ఇప్పుడు తమ ధైర్యము అనుసారంగా నేను ఇంత సమయము నిర్విఘ్నంగా ఉండగలను అని అనుకుని అటెన్షన్‌తో ఉండి చూడాలని బాప్‌దాదా ఆశిస్తున్నారు. నిర్విఘ్నంగా ఉండటము సహజమా లేక కష్టమా? అటెన్షన్‌తో సహజము అని భావించేవారు చేతులెత్తండి. అచ్ఛా. శక్తి లేకపోతే చేతులెత్తకండి. మరి బాప్‌దాదా ఒక నెల రిజల్టును చూడాలనుకుంటున్నారు, కేవలం ఒక్క నెల. ఎక్కువ చెప్పడం లేదు. ఒక నెల సంకల్పంలో కూడా నిర్విఘ్నము, వ్యర్థ సంకల్పాలు కూడా వద్దు, స్టాప్ అనగానే స్టాప్ అవ్వాలి.

ఇప్పుడు సంకల్పంపై అటెన్షన్ అవసరము. ప్రతి సంకల్పంలో నిర్విఘ్నంగా ఉన్నామా అని పరిశీలించుకోండి. వ్యర్థ సంకల్పాలు కూడా వద్దు. మీ సంకల్ప శక్తిపై ఇంతటి అటెన్షన్ ఉందా? సంకల్పం మీ శక్తి కదా! కావున నిర్విఘ్నంగా ఉండే ప్లాన్‌ను ఆలోచించండి, ఒక నెల పరిశీలించుకోండి, అనుకున్నది జరిగిందా అని గమనించుకోండి. ఎందుకంటే మాయ కూడా వింటుంది. వాతావరణం ఎంతగా మాయతో కూడినదిగా ఉన్నాకానీ, వాతావరణ ప్రభావం మనసులోని శుభ సంకల్పాలకు విఘ్న రూపం అవ్వకూడదు, ఇందులో సఫలత రావాలి, మరి 15 రోజులలో వ్యర్థం కూడా లేకుండా సదా హృదయంలో బాబా నిండి ఉన్నారా అని పరిశీలించుకోండి. ఇప్పుడు కొంత సమయం, సంకల్పాల పురుషార్థంపై అటెన్షన్ ఇవ్వండి. వాణి మరియు కర్మలైతే పెద్ద విషయాలు కానీ సంకల్పాలలో కూడా వ్యర్థం ఉండకూడదు ఎందుకంటే ఒక్కొక్క సంకల్పం యొక్క చెకింగ్ అవసరము. వాచ మరియు కర్మణ కూడా ఉన్నాకానీ మనసా శక్తి పవర్‌ఫుల్ అయిన కారణంగా అది వాచ మరియు కర్మణను ప్రభావితం చేస్తుంది. బాప్‌దాదా ఈరోజు మనసా సంకల్పాలపై అటెన్షన్ ఇప్పిస్తున్నారు, నిమిత్తంగా ఉన్న మహారథులు ఇప్పుడు మనసా శక్తిపై అటెన్షన్ ఇవ్వాలి. అప్పుడు వాణి మరియు కర్మలు స్వతహాగా సరి అయిపోతాయి. కావున బాప్‌దాదా ఈ రోజు మనసా సంకల్పాలపై సూచనను ఇస్తున్నారు ఎందుకంటే అవసరం లేని వేస్ట్ థాట్స్ (వ్యర్థ సంకల్పాలు) కూడా సమయాన్ని తీసుకుంటాయి. ఆ సమయాన్ని కాపాడుకోవాలి. వీలవుతుందా? వీలవుతుంది అని అనుకుంటే చేతులెత్తండి. అచ్ఛా. చాలా మంచి ఉల్లాస-ఉత్సాహాలు ఉన్నవారు మీరు, ఇందుకు శభాష్. ఇప్పుడు ఈ ఉల్లాస-ఉత్సాహాలను కర్మ వరకు తీసుకురండి. ఇందులో కూడా పాస్ అయిపోతారు ఎందుకంటే బాబాను తోడు పెట్టుకుంటారు కదా, బాబా తోడు ఉన్నప్పుడు వ్యర్థము స్వతహాగానే సమాప్తం అయిపోతుంది.

మరి ఈ రోజు బాప్‌దాదా వేస్ట్ థాట్స్‌పై అటెన్షన్ ఇప్పిస్తున్నారు ఎందుకంటే ఇందులో చాలా సమయం వృథా అవుతుంది. సమయాన్ని అయితే తీవ్ర పురుషార్థంలో పెట్టాలి. ఈ రోజు బాప్‌దాదా వ్యర్థంపై అటెన్షన్ ఇప్పిస్తున్నారు ఎందుకంటే చెడు ఆలోచనలైతే రావడం లేదు కదా అని పిల్లలంటారు. ఇవి చిన్న చిన్న వ్యర్థ సంకల్పాలే కానీ ఎప్పుడైనా సమయానికి మోసం చేస్తాయి అందుకే వ్యర్థాన్ని కూడా తగ్గించండి. కావున మనసా, వాచ, కర్మణ (సంబంధ సంపర్కాలు) అన్నింటిలో వేస్ట్ ఎంత ఉంది, బెస్ట్ ఎంత ఉంది అని పరిశీలించుకోండి. ఎందుకంటే ఈ శివరాత్రి నాడు బాబాకు ఏదైనా బహుమతిని ఇవ్వాలి కదా? చేతులెత్తండి. వ్యర్థాన్ని సమాప్తం చెయ్యాలన్న బహుమతినే బాబా కోరుకుంటున్నారు. అటెన్షన్ ఇవ్వండి. చెడుపై అయితే అటెన్షన్ ఉంది కానీ వ్యర్థంపై కూడా అటెన్షన్ ఇవ్వాలి ఎందుకంటే వ్యర్థంలో సమయం చాలా వృథా అవుతుంది. ఈ రోజు శివరాత్రి సందర్భంగా వ్యర్థంపై అటెన్షన్ అనే హోమ్‌వర్కును బాప్‌దాదా ఇస్తున్నారు. ఇష్టమే కదా! ఇష్టమేనా? చేతులెత్తండి. ఇష్టమైతే అందరూ పాస్ అయిపోతారు. ఇష్టమైతే నచ్చినదాన్ని మనస్ఫూర్తిగా చెయ్యడం జరుగుతుంది. అయితే అభినందనలు, అభినందనలు, అభినందనలు. కష్టంగా అనిపించడం లేదు కదా. అరే, అటెన్షన్ ఉంటే శ్రమ తగ్గిపోతుంది. చేసి చూడండి, అందరూ పాస్ అవుతారు, ఒక నెల తర్వాత రిజల్టు అడిగినప్పుడు మెజారిటీ పాస్ అవ్వాలి. వీలవుతుంది కదా? వీలవుతుందని అనుకుంటే చేతులెత్తండి. అచ్ఛా. మరి అందరూ అయితే చేతులెత్తుతున్నారు. బాప్‌దాదా వాహ్ పిల్లలూ వాహ్! అని అంటున్నారు. లక్ష్యంతో లక్షణాలు స్వతహాగా, సహజంగా వచ్చేస్తాయి. అచ్ఛా.

పిల్లలందరికీ బాప్‌దాదా తీవ్ర పురుషార్థమును బహుమతిగా ఇస్తున్నారు. ఇష్టమే కదా! అచ్ఛా. ఈ రోజు శివరాత్రి. నేటి కోసం ప్రత్యేకమైన అభినందనలు, హృదయపూర్వక ప్రేమ. ఈ రోజు డబుల్ విదేశీయులు ఎక్కువగా ఉండటాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. లేవండి, ఎంతమంది ఉన్నారో చూస్తాము! చూడండి, వాహ్! వాహ్! బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అటెన్షన్ బాగుంది. బాప్‌దాదా హృదయపూర్వక ఆశీర్వాదాలను ఇస్తున్నారు. భారతవాసులకు కూడా. ఇప్పుడు విదేశీయుల సీజన్ కదా! చాలా వైపులనుండి వచ్చారు, చాలా దేశాలనుండి రావడాన్ని బాప్‌దాదా చూసారు. (80 దేశాలనుండి 1200మంది డబుల్ విదేశీయులు వచ్చారు) అందరూ డబుల్ సంతోషంగా ఉన్నారు కదా! తనువుతో, మనసుతో కూడా? బాగుంది. సేవ వైపు కూడా అటెన్షన్ ఉంది, సేవను ఇంకా ఎంత పెంచగలరో అంత పెంచుతూ వెళ్ళండి ఎందుకంటే అకస్మాత్తుగా ఏదైనా జరగవచ్చు అందుకే సేవను పెంచుతూ వెళ్ళండి ఎందుకంటే మీ రాజ్యం రానుంది కదా. మరి మీ రాజ్యంలో రాజ్యమైతే చెయ్యాలి కదా. ఎంత వీలైతే అంత ఆత్మలకు బాబా పరిచయాన్ని ఇచ్చేయండి, బాబా వచ్చారు, వెళ్ళిపోయారు కానీ పిల్లలకు తెలియకపోతే ఎలా. కావున ఎంత వీలైతే అంత సందేశాన్ని తప్పకుండా ఇవ్వండి. బాబా వచ్చారు, మాకు చెప్పారు కూడా, కానీ మేము నడుచుకోలేదే అని తర్వాత వారు పశ్చాత్తాపం చెందుతారు. సందేశం ఇచ్చే మీ కార్యాన్ని మాత్రం పెంచుతూ ఉండండి. మేమైతే దగ్గరలోనే ఉంటాము, మేమైతే ఈ వీధిలో ఉంటాము, అయినా మాకు తెలీలేదు అన్న ఫిర్యాదు రాకూడదు. మంచిది, విదేశీయుల రిజల్టు కూడా బాగుంది. మధువనంపై ప్రేమ ఉంది. మీ సేవ తర్వాత బాప్‌దాదా విశ్వ సేవాధారిగా ప్రసిద్ధి అయ్యారని ముందు కూడా చెప్పి ఉన్నాము. మీరు కూడా ఎక్కడ ఎవరు మిగిలిపోయి ఉన్నా, ముందు కూడా వినిపించాము కదా, ఎంత వీలైతే అంత 'మా తండ్రి వచ్చారు'

అన్న సందేశమైతే అందాలి. నడవడమా లేదా అన్నది వారిపై ఉంటుంది కానీ మీ వైపు నుండి పరిచయమైతే లభించాలి, తర్వాత పశ్చాత్తాపం చెందుతారు కానీ అసలు తెలియాలి కదా! అయినా కానీ రిజల్టు బాగుంది. చాలా మంచిది. కష్టపడి ఎక్కడినుండి వచ్చినా కానీ, కష్టానికి ఫలితం మీకు లభిస్తుంది మరియు జమ కూడా అయ్యింది. చాలా మంచిది, కూర్చోండి. డబుల్ విదేశీయులు, టైటిల్ చూడండి ఏమిటో? మేము డబుల్ విదేశీయులము అన్న విషయాన్ని డబుల్ విదేశీయులు మర్చిపోకపోవచ్చు.

**సేవ టర్న్ రాజస్థాన్ జోన్ వారిది, 5000 మంది వచ్చారు:-** ప్రతి ఒక్క జోన్ వారి డ్యూటీ ఉన్న కారణంగా మంచి రిజల్టు ఉండటాన్ని బాప్‌దాదా చూస్తున్నారు. ఆ జోన్‌వారు ప్రత్యేకంగా అటెన్షన్ ఇస్తారు. మెజారిటీ రిజల్టు బాగుంది. మీరేమనుకుంటున్నారు? రిజల్టు బాగుంది కదా? ఇలా జోన్ జోన్‌కు లభించడం ద్వారా సేవలో మంచి సహయోగిగా అవ్వడమే కాకుండా జోన్ కూడా విశేషంగా కలుస్తుంది. దాదీల అటెన్షన్ కూడా జోన్‌పై పడుతుంది. ఇది మంచిగా అనిపిస్తుంది కదా, చేతులెత్తండి.

**మెదటిసారి చాలామంది వచ్చారు:-** మొదటి సారి వచ్చినవారు మొదటి నంబరు తీసుకోవాలి ఎందుకంటే ఇంత సమయం ఏదైతే మిస్ చేసారో, ఆ సమయాన్ని పూర్తి చెయ్యాలి ఎందుకంటే తీవ్ర పురుషార్థిగా అవ్వాలి, ఢీలా ఢాలాగా కాదు, తీవ్ర పురుషార్థి. సమ్మతమేనా? తీవ్ర పురుషార్థి.

**దాదీ రతన్‌మోహిని గారికి డాక్టరేట్ డిగ్రీ లభించింది:-** ఇది కూడా సంస్థకు పేరు తెచ్చే విషయము, బ్రహ్మాకుమారీస్ అన్నీ చెయ్యగలరని అర్థం చేసుకుంటారు. లేకపోతే బ్రహ్మాకుమారీలు ఏమి చేస్తున్నారో అని అనుకుంటారు. ఇటువంటి వాటి వలన బ్రహ్మాకుమారీలు ఆల్‌రౌండర్లు, అన్ని వైపులకు చేరుకోగలరు అని అనుకుంటారు. అచ్ఛా.

(దాదీ జానకి – వండర్‌ఫుల్ బాబా, అద్భుతం చేస్తారు, అందరి మనసులను ఇట్టే ఆకర్షిస్తారు) దిలారామ్ కదా. దిలారామ్ వద్దకు దిల్ చేరుకుంది. (అందరికీ ఎలా తెలుస్తుంది) తెలుస్తుంది. మిగిలి ఉన్న వారికి తెలుస్తూ ఉంటుంది. ఇప్పుడు ఉల్లాస ఉత్సాహాలతో మిగిలి ఉన్న స్థానాల వరకు అందరినీ పంపించండి. మీరు చేయించండి. బాబా చేయిస్తున్నారు, బాబా ఇప్పుడు కూడా చేయిస్తూ ఉంటారు. ఎక్కడికి వెళ్తారు? (శరీరం ఇబ్బంది పెడుతూ ఉంటుంది) ఏమీ ఫర్వాలేదు. పిల్లలను ముందుంచేందుకు నిమిత్తమయ్యారు ఎందుకంటే పిల్లలే ఎదుర్కోవలసి వస్తుంది. అయినా కానీ పిల్లల ద్వారానే చేయాల్సి ఉంటుంది.

**మోహినీ అక్కయ్య బాప్‌దాదాకు శుభాకాంక్షలు తెలిపారు:-** మీకు లక్ష రెట్లు శుభాకాంక్షలు.

**రమేష్ అన్నయ్య కార్డు ఇచ్చారు:-** మీకు వేయి రెట్లు, పదమారెట్లు శుభాకాంక్షలు.

**బృజ్‌మోహన్ అన్నయ్యతో:-** అటెన్షన్ ఉంది మరియు ముందుకు వెళ్తూ ఉండండి.

**భూపాల్ అన్నయ్యతో:-** బాగుంది, చాలా మంచిది.

బాప్‌దాదాకు అందరూ పంపించిన కార్డులను చూపించడం జరిగింది:- (రష్యా మరియు నళిని అక్కయ్యలు పంపిన కార్డులను చూపించారు) బాప్‌దాదా చూసారు అని వారికి చెప్పండి. వారికి ఫలంకానీ టోలీకానీ పంపండి.

**విదేశాల పెద్దక్కయ్యలతో:-** మహారథులంతా ఒక చోట కలిసారు, దేశంవారు మరియు విదేశంవారు. ఈ సంగఠన మంచిగా అనిపిస్తుంది. (అన్ని దేశాలు కలిసి ఒక్కసారి ఏదైనా సేవ చెయ్యాలి) పురుషార్థం కూడా చేస్తున్నారు, సేవ కూడా చేస్తున్నారు మరియు సఫలత కూడా ఉంది. దేశంవారైనా, విదేశంవారైనా కావచ్చు, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కృషి చేస్తున్నారు, కృషికి ఫలితం కూడా వస్తుంది అందుకని అభినందనలు, అభినందనలు. నిమిత్తమైతే మీరే కదా. బాప్‌దాదా అయితే మీకు బలాన్ని ఇస్తారు కానీ ప్రపంచం ముందైతే పిల్లలే చెయ్యాలి కదా.

(కోయంబత్తూరు నుండి డాక్టరు వచ్చారు) ఇప్పుడు డబుల్ డాక్టర్, సింగల్ కాదు. పక్కా అయిపోయారు. పక్కా మంచిది, ముందుకు వెళ్తూ ఉండండి. సేవలో ముందుకు సాగుతూ ఉండండి. మీ వద్ద అయితే సందేశాన్ని ఇవ్వడానికి తయారై ఉన్న సాధనము ఉంది, చాలా సేవను చెయ్యండి. చేస్తారు. మంచిది.

**బాప్‌దాదా తమ హస్తాలతో శివధ్వజాన్ని ఎగురవేసారు:-** అందరి మనసులు ఒకే మాటను చెప్తున్నాయి, వాహ్ శివ జయంతి వాహ్! వాహ్ శివబాబా వాహ్!

**"జీవితంలోని ప్రతి రోజు హోలీగా (పవిత్రంగా) అయ్యి పవిత్రత వైబ్రేషన్లను నలువైపులకు వ్యాప్తి చెయ్యాలి, గడిచినదానిని గడిచిపోయినదిగా భావించి సఫలత వరదానాన్ని స్వరూపంలోకి తీసుకురావాలి"**

సర్వ హోలీ పిల్లలకు హోలీ శుభాకాంక్షలు. హోలీ పిల్లలైన మీరొక్కొక్కరు ఈ రోజు బాప్‌దాదాతో కలిసి హోలీని జరుపుకోవడానికి వచ్చారు కావున బాప్‌దాదా కూడా సర్వ హోలీ పిల్లలకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పిల్లలు ఒక్కొక్కరు ఎంత ప్రియమైనవారన్నది బాబాకు తెలుసు మరియు పిల్లలకు తెలుసు. హోలియెస్ట్ (అతి పవిత్రమైన) బాబా పిల్లలందరికీ అతి స్నేహంతో హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పిల్లలందరూ హోలియెస్ట్ బాబాకు హోలీ పిల్లలు. ఈ రోజు పిల్లలు ప్రతి ఒక్కరికీ హోలీగా అయ్యే మరియు తయారు చేసే స్థితి గురించి తెలుసు. బాబా కూడా పిల్లలు ఒక్కొక్కరూ ఎంత వరకు మనసా-వాచ-కర్మణ, సంబంధ-సంపర్కంలో హోలీగా అయ్యారు, పవిత్రంగా అయ్యారు అన్నది బాబాకు తెలుసు మరియు మీకు కూడా తెలుసు ఎందుకంటే బాప్‌దాదాకు హోలియెస్ట్ పిల్లలు ప్రియము. మరి ఈ రోజు పిల్లలు ప్రతి ఒక్కరూ హోలియెస్ట్ అయ్యేందుకు అభినందనలను స్వీకరించండి. ప్రతి హోలీ పిల్లలు నంబరువారీగా ఉన్నారు కానీ బాప్‌దాదా ప్రేమకు అధికారులు. మరి బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను, దేశంవారు కావచ్చు లేక విదేశం వారు కావచ్చు, ఒక్కొక్కరికీ చాలా హృదయంతో, ప్రేమతో హోలీగా అయ్యేందుకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

ఈరోజును తయారు చేసింది కూడా భక్తులే కానీ ప్రతి రోజుకూ మహత్వాన్ని ఇచ్చారు. మీరు కూడా జరుపుకుంటారు, భక్తులు కూడా, సాధారణ పిల్లలు కూడా కానీ ప్రతి ఒక్కరూ తమ తమ విధానంతో జరుపుకుంటారు. పిల్లలైతే అమృతవేళ నుండే బాబాకు శుభాకాంక్షలు, శుభాకాంక్షలు అన్న వరుసలను పరిచారు. నలు వైపుల నుండి దేశం నుండి కావచ్చు, విదేశం నుండి కావచ్చు, గ్రామం నుండి కావచ్చు, పిల్లలు ప్రతి ఒక్కరూ బాబాకు మరియు మీ అందరికీ చాలా-చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు బాప్‌దాదా పిల్లల శుభాకాంక్షలకు రెస్పాన్స్‌గా చాలా చాలా స్నేహమును ఇస్తున్నారు.

ఈ రోజు అమృతవేళ నలు వైపుల నుండి హోలీ శుభాకాంక్షలు, హోలీ శుభాకాంక్షలు అన్న పిల్లల మనసు పాటను బాబా వింటున్నారు. బాబా కూడా ఇప్పుడు సమ్ముఖంలో పిల్లలైన మీకు, ప్రతి ఒక్కరికీ, ఎంతమంది ఉన్నా, పూర్తిగా చివరి బిడ్డకు కూడా శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అందరి ముఖాలు ఈ సమయంలో బాబా స్నేహములో, తపనలో మగ్నమై కనిపిస్తున్నాయి. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు నయనాల దృష్టిని ఇస్తూ, పిల్లలు సదా ప్రతి రోజూ ఈ మిలనపు సంతోషం మరియు ఆనందంతో ముందుకు వెళ్తూ ఉండాలని మిలనం జరుపుతున్నారు. ఎలా అయితే ఈ రోజుకు హోలీ అన్న పేరు ఉన్నదో, అలాగే జీవితంలోని ప్రతి రోజు హోలీ అంటే పవిత్రంగా అయ్యి పవిత్రత వైబ్రేషన్లను నలు వైపులకు వ్యాప్తి చెయ్యండి.

బాప్‌దాదా ఒక విషయంలో సంతోషంగా ఉన్నారు, ఏమి చూసారంటే, పిల్లలు ప్రతి ఒక్కరూ బాప్‌దాదాకు శుభాకాంక్షలను తెలుపుతున్నారు మరియు భిన్న భిన్న స్థానాల నుండి శుభాకాంక్షలు, శుభాకాంక్షలతో ఒడి నిండిపోయింది. ఈ శుభాకాంక్షలు సదా గుర్తుండాలి, హోలీ శుభాకాంక్షలు. ఈ రోజు బాప్‌దాదా నలు వైపుల ఉన్న పిల్లలకు అమృతవేళ నుండి హృదయపూర్వక శుభాకాంక్షలను తెలుపుతున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ ప్రతి సబ్జెక్టులో ముందుకు వెళ్తూ ఉండాలి, బాప్‌దాదా పిల్లలందరికీ తోడుగా ఉన్నారు. ఇప్పుడు ఈ రోజు బాప్‌దాదా కూడా సమ్ముఖంగా వచ్చిన పిల్లలందరికీ హృదయపూర్వక ఆశీర్వాదాలతోపాటు శుభాకాంక్షలు కూడా తెలుపుతున్నారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. హోలీ, గడిచిన సెకండు కోసం ఏమని చెప్తాము? హో లీ, జరిగిపోయింది. పిల్లలు ప్రతి ఒక్కరూ అమృతవేళ నుండి తమ తమ సమయానుసారంగా శుభాకాంక్షల పాటను, మనసు పాటను, నోటితో పాడరు కానీ మనసులో పాడే శుభాకాంక్షల పాటలు బాప్‌దాదా చెవులకు వినిపిస్తున్నాయి. బాప్‌దాదా కూడా పిల్లలు ప్రతి ఒక్కరికీ సమ్ముఖంగా శుభాకాంక్షలకు రెస్పాండ్ అవుతున్నారు, పిల్లలందరికీ హృదయపూర్వక ఆశీర్వాదాలతో పాటు, హృదయపూర్వక ప్రేమతో శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

ఈ రోజు నుండి రోజూ అమృతవేళ మీ పురుషార్థం అనుసారంగా బాబా ఆశీర్వాదాలను స్వీకరించండి. బాబా ఆశీర్వాదాలు ఏమిటి? బాప్‌దాదా పిల్లలందరినీ తీవ్ర పురుషార్థీ స్వరూపంలో చూడాలనుకుంటున్నారు. ఎటువంటి

పరిస్థితులు వచ్చినా కానీ, పరిస్థితుల పని రావడము కానీ పిల్లలైన మీ పని బాబానుండి హృదయపూర్వక ఆశీర్వాదాలను పొందడము. రోజూ అమృతవేళ స్వయానికి బాబా ఆశీర్వాదాలను స్వీకరించండి. బాప్‌దాదా మా రక్షకుడై మాకు తోడుగా ఉన్నారు అని రోజంతా అనుభవం చెయ్యండి. బాబా తోడు అంటే అర్థము ఏమిటి? బాబా ఏమి చెప్తారో, అమృతవేళ వినే మురళిలో ప్రియస్మృతులతో పాటు ఆశీర్వాదాలు కూడా ఉండనే ఉంటాయి. కావున రోజూ ఆశీర్వాదాలను తీసుకుంటూ ఎగురుతూ ఉండండి మరియు ఎగిరిస్తూ ఉండండి. మరి హోలీ జరుపుకోవడము అంటే గడిచినదానిని మరియు వర్తమానాన్ని సఫలత స్వరూపంగా చెయ్యడము. సఫలత స్వరూపము, సఫలత మన జన్మసిద్ధ వరదానము. ఈ స్మృతితో రోజును పదే-పదే గుర్తు చేసుకోండి, బాప్‌దాదా వరదానము - సఫలత పిల్లలందరికీ ఉంది ఎందుకంటే బాప్‌దాదా తోడుగా ఉన్నారు కావున సఫలత సదా పిల్లలందరితో ఉంటుంది, కేవలం దానిని ప్రాక్టికల్‌లోకి తీసుకురావాలి. మీరు ఉన్నారే సఫలతా స్వరూపులు. స్వరూపమే సఫలత. మరి ఈ రోజు సఫలత మా జన్మసిద్ధ అధికారము అన్న వరదానాన్ని గుర్తుంచుకోండి. ఈ స్మృతి అసఫలతను కూడా సఫలతలోకి మార్చేస్తుంది. మరి ఈ రోజు 'సదా సఫలత స్వరూపమును, సఫలత నా జన్మసిద్ధ అధికారము' అన్న బాబా వరదానమును సదా గుర్తుంచుకోండి.

ఈ రోజు హోలీ అంటే గడిచినదేదో గడిచిపోయింది. హో లీ అంటే గతం. ఏది చేసినా దానిని ఈ రోజు గడిచినదానిని గడిచిపోయినదిగా భావించి ఇక ముందు కోసం సఫలత నా జన్మసిద్ధ అధికారము అని గుర్తుంచుకుని, అమృతవేళ రోజూ ఈ వరదానాన్ని గుర్తు తెచ్చుకుని రోజంతా పరిశీలించుకుంటూ ఉండండి మరియు సఫలత స్వరూపులుగా అవ్వండి. ఇప్పుడైతే చాలా నాలెజ్‌ఫుల్‌గా అయ్యారు, ప్రపంచానికి సందేశాన్ని ఇస్తున్నారు మరియు బాప్‌దాదా కూడా పిల్లలందరికీ 'సఫలత మీ జన్మసిద్ధ అధికారము' అన్న వరదానాన్ని ఇస్తున్నారు. సఫలత నా జన్మసిద్ధ అధికారము అని అమృతవేళ గుర్తు చేసుకోవడముతో పాటు రోజూ దీనిని గుర్తుంచుకుని ప్రాక్టికల్‌లోకి తీసుకురండి. ఒకవేళ ఏదైనా పరిస్థితి వస్తే సఫలతా వరదానాన్ని గుర్తు తెచ్చుకోండి మరియు ప్రాక్టికల్‌లోకి తీసుకురండి.

ఈ రోజు హోలీ రోజున విశేష వరదానము - బాబా సమానంగా, బ్రహ్మా బాబా సమానంగా సంపన్నంగా అవ్వవలసిందే. ఫాలో ఫాదర్. ఎందుకంటే బ్రహ్మా బాబా సాకార రూపంలో ఉండేవారు, ఇప్పుడు కూడా సహకరిస్తున్నారు అందుకే ఫాలో బ్రహ్మా బాబా. సఫలత నా జన్మసిద్ధ అధికారము. అధికారులే కదా! అధికారులేనా? చేతులెత్తండి. మరి ఎక్కడ సఫలతా అధికారము ఉంటుందో అక్కడ మాయ ఏమంత పెద్ద విషయము! మాయా ఆటలను చూస్తూ ఉండండి, మాయ పని రావడము, మరి మీ పని ఏమిటి? విజయము పొందడము. ఇది సదా గుర్తుంచుకోండి, సఫలత పొందిన విజయి రత్నమును. వీలవుతుంది కదా! సఫలతకు అధికారులే కదా! అచ్ఛా.

ఈ రోజు కోసం చాలా-చాలా-చాలా శుభాకాంక్షలు. అంతా బాగున్నారా! చేతులెత్తండి. ఇలా ఇలా ఎత్తండి. చాలా బాగా అనిపిస్తుంది. బాప్‌దాదా కూడా చాలా-చాలా శుభాకాంక్షలను బుట్టనిండా నింపి ఇస్తున్నారు. ఏమి జరిగినా కానీ, గుర్తుంచుకోండి, బాబా ఇచ్చిన బహుమతిని విడిచిపెట్టకండి. అచ్ఛా.

నలువైపుల ఉన్న దేశవిదేశాల పిల్లలకు ఈ రోజు కోసం శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

**సేవ టర్న్ ఢిలీ మరియు ఆగ్రా జోన్ వారిది:-** ( ఈ టర్న్‌లో మొత్తం 25వేల మంది వచ్చారు, 14వేల మంది ఢిల్లీ, ఆగ్రావారు) చాలా మంచిది. ఢిల్లీకున్న వరదానము ఏమిటంటే, డ్రామా అనుసారంగా, మా రాజ్యంలో కూడా ఢిల్లీ విశేష స్థానంగా ఉంటుంది. అక్కడ లక్ష్మీనారాయణుల రాజ్యము ఉంటుంది. ఫారెన్‌వారు ఏమి ఆలోచిస్తున్నారు? ఫారెన్‌వారు కూడా, మేమూ ఢిల్లీవాసులుగా ఉంటాము అని అనుకుంటున్నారు. ఎక్కడున్నా కానీ ఢిల్లీ ముఖ్య స్థానంగా ఉంటుంది, రాకపోకలైతే జరుగుతాయి కదా. ఫంక్షన్‌కి అయితే వస్తారు కదా. కలుసుకుంటూ ఉంటారు. డాన్స్ చేస్తారు. ఎంతో ఆనందంతో రాజ్యం చేస్తూ ఉంటారు. ఇప్పుడు సంగమయుగపు తోడు అక్కడ కూడా ఉంటుంది. ఎంతటి సమీప అవస్థ ఇప్పుడు ఉంటుందో దాని అనుసారంగా అక్కడ కూడా పరివారానికి సమీపంగా ఉంటారు. ఫారెన్‌వారు ఎక్కడ ఉంటారు? ఢిల్లీలోకి వస్తారు. అందరూ కలిసి చాలా చక్కగా రాజ్యాన్ని చేస్తారు. అచ్ఛా.

**డబుల్ విదేశీయులు:-** డబుల్ విదేశీయులైతే సగం క్లాసు నింపేసారు. బాగుంది. ఇప్పుడు భారతవాసులవలె విదేశీయులు కూడా ప్రతి దేశం నుండి వచ్చి తమ లాభాన్ని పొందుతున్నారు. మంచిది. తప్పక రండి, తిరిగి వెళ్ళి

ఇతరులను కూడా మీతో తీసుకురండి. అచ్ఛా.

అచ్ఛా - పిల్లలు ఒక్కొక్కరికీ బాప్‌దాదా హృదయపూర్వక ప్రేమను ఇస్తూ గుడ్‌నైట్ చెప్తున్నారు. బాగుంది, డబుల్ విదేశీయులు మంచి ఉన్నతిని చేస్తున్నారు. పురుషార్థంలో కూడా కొన్ని చోట్ల చాలా మంచి అటెన్షన్‌లో ఉన్నారు, బాప్‌దాదా ఆ పిల్లలకు ప్రత్యేకంగా ఒక్కొక్కరికీ స్మృతిని మరియు ప్రేమను ఇస్తున్నారు.

**దాదీలు:-** అందరూ చాలా మంచిగా సంభాళిస్తున్నారు. నిమిత్తంగా అయ్యి కార్యాన్ని చేస్తున్నారు, బాగా చేస్తున్నారు, చేస్తూ ఉంటారు.

**మోహిని అక్కయ్య:-** ఒక్కొక్కరికీ వరదానము ఉంది. వరదానము నడిపిస్తుంది మరియు కలిసి చేరుకుంటారు. కలిసి రాజ్యం చేస్తారు కదా. ఈ రోజు అన్ని వైపుల నుండి దాదీలు వచ్చారు.

**రుక్మిణి దాదీ:-** ఇప్పుడు వీరు చూడకపోయినా కానీ బుద్ధి చక్కగా ఉంది కావున ఇప్పుడు కూడా ఏది జరుగుతుందో అది తెలుసు, నడుస్తున్నారు, నడిపిస్తున్నారు. బాగున్నారు. శుభాకాంక్షలు.

**ముగ్గురు పెద్దన్నయ్యలతో:-** త్రిమూర్తులు పూర్తి యజ్ఞాన్ని చూసుకుంటున్నారు. ఈ త్రిమూర్తులు యజ్ఞాన్ని సంభాళించేందుకు నిమిత్తంగా అయి ఉన్నారు మరియు తోటివారు కూడా ఉన్నారు, వీరు కూడా ఉన్నారు. మీ తోటివారు కూడా చాలా మంచిగా ఉన్నారు. ఎలా అయితే నడిపిస్తున్నారో అది కూడా బాగుంది, ఇంకా ఒకరికొకరు సమీపంగా రండి. సంస్కారాలలో సమీపంగా రండి. అలా చూస్తే సమీపంగా ఉన్నారు, కానీ సంస్కారాలు కలుపుకోవడంలో శ్రద్ధ వహించండి. వీరు ముగ్గురు కాదు ఒకరు అని అనిపించాలి. మీ తోటివారైతే ఇంకా చాలా మంచిగా ఉన్నారు. బాప్‌దాదా వద్దకు ఎటువంటి రిపోర్టు రాలేదు, మంచివారు కానీ ఇంకా మంచిగా అవ్వాలి. యజ్ఞ వ్యవహారాలు చాలా మంచిగా అవుతున్నాయి, ఏ విషయమూ లేదు, అటెన్షన్ ఇస్తున్నారు మరియు ఇక ముందు కూడా ఇస్తూ ఉంటారు. ప్రతి ఒక్కరూ ఏ డ్యూటీ అయితే తీసుకున్నారో దానిని మంచిగా సంభాళిస్తున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

**హరిద్వార్‌లో సాధు సమ్మేళనం జరగబోతుంది, మీ ప్రేరణలు ఇస్తారా:-** ఎప్పుడైనా అటువంటి ధార్మిక స్థలానికి వెళితే వారిపట్ల శుభభావనను పెట్టి వారి మహిమను కూడా చెయ్యాలి, వీరు మనల్ని గౌరవిస్తున్నారని వారికి అనిపించాలి. బాగుంది.

**రమేష్ అన్నయ్య చాలామంది స్మృతిని అందించారు:-** అందరికీ బాప్‌దాదా స్మృతిని అందించారని చెప్పండి.

**గుజరాత్‌లో సరళ అక్కయ్య అమృత మహోత్సవం చాలా గొప్పగా జరిగింది:-** మంచిది. జన్మించినప్పటి నుండి వరదానిగా ఉన్నారు. ఇప్పుడు వరదానమైతే మీ మెడలో హారమయింది కావున ఎలా అయితే నిమిత్తమై నడుచుకుంటున్నారో అలాగే ఇతరులను కూడా ముందుకు నడిపిస్తూ ఉండండి, నడిపిస్తూ ఉండండి, నడిపిస్తూ ఉండండి.

**అమర్ అక్కయ్యతో:-** వీరు కూడా చాలా మంచిగా తోడుగా ఉన్నారు. బాగుంది, ఇద్దరూ మంచిగా ఉన్నారు.

అచ్ఛా-ఒక్కొక్కరికీ బాప్‌దాదా విశేషమైన ప్రియస్మృతులను ఇస్తున్నారు. స్టేజిపైకి వస్తే గందరగోళం అయిపోతుంది కానీ బాప్‌దాదా దూరంనుండే ఒక్కొక్కరికీ దృష్టిని మరియు ప్రేమను ఇస్తున్నారు.

(బాబా, మీరు వచ్చే సీజన్‌లో వస్తారు కదా)

సంగమయుగము కలిసి ఉండే యుగము, కలిసి నడిచే మరియు కలిసి రాజ్యం చేసే యుగము. బాబా సాకారంలో తోడుగా లేకపోయినా కానీ (శివబాబా సత్యయుగ రాజ్యంలో కలిసి ఉండరు) కానీ మీ రాజ్యం కొరకు ప్రేరణలు ఇస్తూ ఉంటారు. (రథాన్ని మంచిగా పెట్టండి) రథాన్ని మంచిగా ఉంచుతాము. అచ్ఛా.

**రుక్మిణి అక్కయ్య దాదీ నిర్మలశాంతగారి స్మృతిని అందించారు, ఈ రోజు దాదీగారి పుణ్య స్మృతిదివసము:-** ఎక్కడ ఉన్నా, వారు సంతోషంగా ఉన్నారు, మీరు కూడా సంతోషంగా ఉండండి. (బాబా, పాట్నా సేవకు వెళ్తున్నాము) మంచిది, ముందుకు వెళ్తూ ఉండండి.

"ద ఫ్యూచర్ ఆఫ్ పావర్ కార్యక్రమం భారతదేశంలోని 35 పట్టణాలలో జరిగింది, ఈ సందర్భంగా చాలా సుందరమైన కేక్ తయారు చేయడం జరిగింది, దానిని బాప్‌దాదా, దాదీలు మరియు పెద్దన్నయ్యలు కట్ చేసారు."

## "ఎటువంటి వాయుమండలాన్ని చూస్తున్నా బాబా స్నేహము మరియు సహయోగముతో ముందుకు వెళ్తూ ఉండండి, ప్రతి ఒక్కరిలో విశేషతలను చూడండి, స్వయం కూడా తీవ్ర పురుషార్థపు ఉల్లాస-ఉత్సాహాలలో ఉండండి మరియు తోటివారికి కూడా ఉమంగ-ఉల్లాసాలను ఇప్పించండి"

ఓం శాంతి. ఈ రోజు బాప్‌దాదా, పిల్లలు ప్రతి ఒక్కరిలో బాప్‌దాదాపై హృదయపూర్వక ప్రేమ ఎంత ఉంది అని ఆ ప్రేమ స్వరూపాలను పిల్లల ముఖాలలో చూస్తున్నారు. పిల్లలకు బాప్‌దాదాపై ఎంత ప్రేమ ఉందో అంతకంటే ఎక్కువ ప్రేమ బాబాకు పిల్లలందరిపై ఉంది. ఈ హృదయపూర్వక ప్రేమ పిల్లలందరినీ యథాశక్తి నడిపిస్తుంది. పిల్లలందరిలో బాబాపై, బాప్‌దాదా ఇద్దరిపై హృదయపూర్వక చాలా-చాలా ప్రేమ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదాకు కూడా పిల్లలందరి పట్ల హృదయపూర్వక ప్రేమ ఉంది. ప్రతి ఒక్కరి హృదయంలో బాబా ప్రియస్మృతులు నిండి ఉన్నాయి, ఈ అలౌకిక ప్రేమ అందరినీ నడిపిస్తుంది. పిల్లలు ఎంతమంది ఉన్నా, ఎక్కడున్నా కానీ బాప్‌దాదా యొక్క హృదయపూర్వక ప్రేమ పిల్లలను నడిపిస్తుంది. పిల్లలు ప్రతి ఒక్కరూ బాప్‌దాదా ప్రేమలో, పరివారపు ప్రేమలో నంబరువారీగా నడుస్తున్నారు. ఈ అలౌకిక ప్రేమను పూర్తి కల్పంలో ఇప్పుడు సంగమయుగంలో మాత్రమే అనుభవం చేసుకుంటారు. బాప్‌దాదా కూడా పిల్లల హృదయపూర్వక ప్రేమను చూసి పిల్లలందరికీ హృదయపూర్వక ఆశీర్వాదాలను ఇస్తారు, పిల్లలు సదా హృదయం యొక్క ప్రేమికుడు ద్వారా హృదయపూర్వక ప్రేమను తీసుకుంటూ సదా ముందుకు వెళ్తూ ఉండండి. బాప్‌దాదా యొక్క హృదయపూర్వక ప్రేమ, పరివారం యొక్క హృదయపూర్వక ప్రేమ ప్రతి ఆత్మను నడిపిస్తుంది మరియు నడిపిస్తూ ఉంటుంది. ఇప్పుడు పిల్లలందరూ మహావీరులై నడుచుకోవాలన్న ఆశీర్వాదాలను బాప్‌దాదా అందరికీ ఇస్తున్నారు. ఎప్పుడూ అలసిపోవద్దు, గాభరా పడవద్దు, బాబాకు పిల్లలు ప్రతి ఒక్కరూ అతి ప్రియము. ఈ ప్రేమే ముందుకు నడిపిస్తుంది మరియు నడిపిస్తూ ఉంటుంది. ఇటువంటి ప్రభు ప్రేమను, హృదయపూర్వక ప్రేమను ప్రతి ఒక్కరూ నంబరువారీగా అనుభవం చేసుకుని నడుస్తున్నారు మరియు ప్రతి ఒక్కరి హృదయంలో ఉల్లాస-ఉత్సాహాలు ఉన్నాయి కానీ బాబా సమానంగా అవ్వాలన్నది మాత్రం నంబరువారీగా ఉంది. అందరికీ ఉల్లాసం ఉంది కదా! బాబా సమానంగా అవ్వాలి కదా! అవుతున్నారు మరియు ఇక ముందు కూడా అవుతారు. చేతులెత్తండి. బాబాకు కూడా హృదయపూర్వక ప్రేమ ఉంది, సదా పిల్లల గుణాలను వాహ్ పిల్లలూ వాహ్! అంటూ గానం చేస్తూ ఉంటారు. ముందుకు వెళ్తున్నారు మరియు వెళ్తూ ఉండండి. చూడండి, పూర్తి విశ్వంలో బాప్‌దాదాతోటి సంబంధాన్ని ప్రాక్టికల్‌గా అనుభవం చేసుకునేవారు ఎంతమంది ఉన్నారు, ఎవరున్నారు! మరి మీరందరూ ప్రత్యక్ష ప్రమాణాన్ని చూపిస్తున్నారు, హృదయపూర్వక ప్రేమతో మరియు ప్రేమపూర్వక పాలనతో మున్ముందుకు వెళ్తున్నారు. అందరూ ప్రేమపూర్వక పాలనతో ముందుకు వెళ్తున్నారా లేక మధ్యలో ఏదైనా విఘ్నము వస్తే ఆగిపోవడం లేదు కదా? ముందుకు వెళ్ళాలన్న సంకల్పం చాలామందిలో ఉండటాన్ని బాప్‌దాదా చూసారు, చిన్న చిన్న ఆటంకాలు వచ్చినప్పటికీ మెజారిటీ పిల్లలు బాబా ఇచ్చిన జ్ఞానము మరియు ప్రేమ ఆధారంతో మంచిగా ముందుకు వెళ్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా మిమ్మల్ని చూసి ఒక విషయంలో మాత్రం చాలా సంతోషిస్తారు, అది ఏ విషయము? ఎన్ని పరిస్థితులు వచ్చినా కానీ నిర్భయులుగా అయ్యి మెజారిటీ ముందుకు వెళ్తున్నారు. పిల్లల లక్ష్యము మరియు లక్షణాలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు అందుకే ఎప్పుడు కూడా ఎటువంటి వాయుమండలాన్ని చూసి కూడా దాని ప్రభావంలోకి రాకుండా బాబా స్నేహము మరియు సహయోగముతో చాలామంది ముందుకు వెళ్తున్నారు, ఇలాగే ముందుకు వెళ్తూ ఉండండి. ఇతరులను చూసినప్పుడు వారిలోని విశేషతలను చూడండి, ఇతర విషయాలను చూడకండి. ముందుకు వెళ్ళవలసిందే. ముందుకు వెళ్ళవలసిందే అన్న లక్ష్యము అందరికీ ఉంది కదా! వారు చేతులెత్తండి. ఇతరుల బలహీనతల విషయాలను వింటూ విననట్లుగా ఉండండి. స్వయాన్ని కూడా ముందుకు తీసుకువెళ్ళండి మరియు తోటివారిని కూడా ముందుకు తీసుకువెళ్ళండి. మంచి పురుషార్థాన్ని చేసే పిల్లలను కూడా బాప్‌దాదా చూసారు, కానీ తీవ్ర పురుషార్థం యొక్క అలను సదా స్వయంలోకి తీసుకువచ్చి ఇతరులను కూడా తీవ్ర పురుషార్థపు అలలోకి తీసుకురండి. ఉల్లాస-ఉత్సాహాలలోకి తీసుకురండి, సహయోగులుగా అవ్వండి. పురుషార్థహీన వాయుమండలంలోకి రాకుండా వారిని కూడా ఉల్లాస-ఉత్సాహాలలోకి తీసుకురండి. మధ్య మధ్యలో కొంతమంది ఆత్మలకు పురుషార్థంలో అలసట అనిపిస్తూ ఉంటుంది, బాప్‌దాదా చూస్తుంటారు. కానీ స్వయం పురుషార్థంలో తీవ్రంగా ఉంటూ ఇతరులను కూడా పురుషార్థంలో ముందుకు తీసుకు వెళ్ళండి. వాయుమండలాన్ని, దినచర్యను ఎలా తయారు చెయ్యండంటే అందరూ పురుషార్థపు ఉల్లాస-ఉత్సాహాలతో ముందుకు వెళ్తూ ఉండాలి, అందరినీ తీసుకువెళ్ళాలి కూడా ఎందుకంటే ఒకరికొకరు సహకరించుకునే వారు కదా! కావున అందరిపట్ల శుభభావన ఆధారంతో వెళ్తూ ఉండండి, మీ ఉల్లాస ఉత్సాహాల అనుభవాలను వినిపిస్తూ ఇతరులకు సహయోగులుగా అవ్వండి.

మెజారిటీ పిల్లలు పురుషార్థపు అలలో చక్కగా ఉన్నట్లు బాప్‌దాదా చూసారు కానీ పురుషార్థంలో తోటివారు ఢీలాగా ఉన్న కారణంగా కొంచెం కొంచెం ప్రభావం పడుతుంది, ఆ అటెన్షన్ ఉంచండి. మనం నంబరువన్ లేక ఎనిమిదిలోపు రావలసిందే. అందరికీ ఉల్లాసము ఉంది, ఎనిమిదిలోపు ఉంటారు కదా లేక వెనుక ఉంటారా! మేము విజయులుగా అవుతామని భావించేవారు చేతులెత్తండి. విజయులే, మరియు అవుతారు కూడా. చేతులైతే అందరూ చాలా బాగా ఎత్తుతారు, అందుకు కృతజ్ఞతలు కానీ చేయి

సదా ఎత్తే ఉంచండి, అప్పుడప్పుడూ కాదు. వాయుమండలం ఎలా ఉన్నాకానీ మీరు మీ వాయుమండలంతో వాయుమండలాన్ని పరివర్తన చెయ్యండి. వాయుమండలంలోకి రాకండి, ముందుకు వెళ్ళండి, ముందుకు తీసుకువెళ్ళండి. ఇతరులకు మీరు సహయోగులు కదా! మరి సదా ఇవ్వడమంటే ముందుకు తీసుకువెళ్ళడము. ముందుకు వెళ్తూ ఉండండి. ఇప్పుడు పిల్లలందరూ ఏ లక్ష్యములో ఉన్నారు! తీవ్ర పురుషార్థి. ఢీలా పురుషార్థి కాదు. అయిపోతుందిలే, అయిపోతుందిలే అని అనుకోకండి. అవ్వవలసిందే ఎందుకంటే బాబాపై ప్రేమ ఉంది కదా. బాబాపై ప్రేమ ఉంది కదా, మరి బాబాకు ఎవరంటే ఇష్టము? తీవ్ర పురుషార్థీ పిల్లలంటే ఇష్టము. మరి మీరు ఏమవుతారు? తీవ్ర పురుషార్థి, మేము తీవ్ర పురుషార్థులుగా అయ్యి ఇతరులకు కూడా సహయోగులుగా అవుతామని భావించేవారు చేతులెత్తండి. చేతులెత్తడంలో అయితే అందరూ తెలివైనవారు, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ధైర్యమును ఉంచారు కదా! పిల్లల ధైర్యము భగవంతుడి సహాయము. తప్పకుండా సహాయము లభిస్తుంది. కేవలం అవ్వవలసిందేనన్న కోరికను పెట్టుకోండి, అంతే. చెయ్యవలసిందే, పురుషార్థహీనంగా కాదు, పురుషార్థము. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, కొంతమంది పిల్లలు పురుషార్థంలో ఏదైనా పరిస్థితి వస్తే కొంచెం బలహీనంగా అవుతున్నారు, కానీ అలా కాదు, బహాదూర్ (ధైర్యశాలి) అవ్వండి, బహాదూర్‌గా తయారు చెయ్యండి. కనీసం రెగ్యులర్‌గా వచ్చేవారైతే తీవ్ర పురుషార్థాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి, లక్ష్యం లేదని కాదు, లక్ష్యం ఉంది కానీ మధ్యలో పరిస్థితులు వచ్చినప్పుడు పురుషార్థపు విషయాలను ఆలోచిస్తారు కానీ వాటిని చెయ్యడంలో కొంచెం ఢీలా పడతారు.

నా పురుషార్థపు గతి తీవ్రంగా ఉందా లేక నడుస్తుందా అని రోజూ అమృతవేళ పరిశీలించుకోండి. చేరుకుంటాములే, అయిపోతుందిలే అన్న సంకల్పాలైతే లేవు కదా! తీవ్ర పురుషార్థులుగా అవ్వండి. పురుషార్థము ఉంది కానీ తీవ్ర పురుషార్థీలుగా ఉన్నామా అని పరిశీలించుకోండి. బాప్‌దాదాకు ప్రియమైనవారు ఎవరు? తీవ్ర పురుషార్థీలు. మరి పిల్లలు ప్రతి ఒక్కరూ ఎలా అవ్వాలి? తీవ్ర పురుషార్థీగా అవ్వాలా? చేతులెత్తండి. అవ్వాలి, అవ్వాలా లేక అయ్యి ఉన్నారా? ఈ లక్ష్యాన్ని ఎప్పుడూ విడిచిపెట్టకండి, తీవ్ర పురుషార్థీలుగా ఉండవలసిందే, ఇతరులకు సహయోగమును ఇవ్వవలసిందే. ఈ లక్ష్యం ఉంది కదా, ఎవరి హృదయంలో అయితే ఈ లక్ష్యం ఉందో వారు చేతులెత్తండి. అచ్ఛా, చేతులైతే అందరూ ఎత్తుతారు. సరే, కొంచెం చల్లబడితే తీవ్రం చెయ్యండి ఎందుకంటే రోజురోజుకూ మాయ కూడా తన పని చేస్తూ ఉంటుంది. కానీ పిల్లలైన మీరందరూ ఎవరు? మీ టైటిల్ ఏమిటి? మాయాజీతులు. మాయాజీతులుగా ఎవరు తయారవుతారు, వారు చేతులెత్తండి. అందరూ చేతులెత్తారు. ధైర్యము ఉంచినందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది, పిల్లల ధైర్యము తండ్రి సహాయము ఉండనే ఉంది. ధైర్యాన్ని వీడకండి. ముందుగా బాప్‌దాదా సహాయము ఉంటుంది. ధైర్యము కోల్పోతే అన్నీ కోల్పోయినట్లే. ధైర్యముంటే పిల్లల ధైర్యము తండ్రి సహాయము ఉండనే ఉన్నాయి. బాగుంది! ధైర్యమున్నవారు. వారు చేతులెత్తండి. కొంతమంది రెండ్రెండు చేతులెత్తుతున్నారు. మంచిది, చేతులెత్తడమైతే సహజము కానీ పురుషార్థపు చేతిని కూడా ఎత్తండి. పిల్లలలో ఉల్లాస ఉత్సాహాల అల ఉన్నప్పుడు బాప్‌దాదా సంతోషిస్తారు కానీ పిల్లలందరి లక్ష్యము నంబరువన్‌గా అవ్వాలనే కదా! అంతే కదా! నంబరు టూ అయితే కాదు కదా! లేదు, నంబరువన్‌గా అవ్వవలసిందే అని అనుకునేవారు చేతులెత్తండి. చేతులైతే అందరూ ఎత్తుతున్నారు. చేతులు మంచిగా ఎత్తుతున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మీరు చేతులెత్తడాన్ని చూసి సంతోషిస్తున్నారు కానీ ఇలాగే సంతోషపరుస్తూ ఉండండి. మంచిది. ఈ రోజు ఎవరి టర్న్?

**ఇండోర్ మరియు భోపాల్ జోన్ వారి సేవ టర్న్:-** (10 వేల మంది వచ్చారు) సగం క్లాసు వీరే ఉన్నారు. ఈ టర్న్‌లో 26 వేల మంది వచ్చారు. అన్నిటికన్నా పెద్ద గ్రూపు. మరి విజయం ఉందా! అభినందనలు. టర్న్‌వారు చేతులెత్తండి. మంచిది. పిల్లల ధైర్యము తండ్రి సహాయము. మంచిది. ధైర్యాన్ని ప్రతి కార్యంలో సదా ఉంచండి. మనం చెయ్యకపోతే ఇంకెవరు చేస్తారు! మనమే కదా, ఇలాగే అనుకుంటున్నారు కదా. మనమే కదా. ధైర్యము ఉంచినందువలన సహాయం కూడా లభిస్తున్నందున బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మంచిది. అభినందనలు, అభినందనలు.

**డబుల్ విదేశీ సోదరసోదరీలు:-** బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషంగా ఉన్నారు కానీ విదేశీయులు సభ యొక్క భాగ్యాన్ని మంచిగా స్పష్టం చేసారు. డబుల్ విదేశీయులను చూసి బాబా సంతోషిస్తున్నారు ఎందుకంటే విదేశీయులు చేతులెత్తని టర్న్ ఏదీ లేదు. మరియు మంచి సంఖ్యలో వస్తారు అందుకే అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**మధువన నివాసులతో:-** మంచిది, మధువనం వారి ఆహ్వానము ఉంటుంది కదా, అందుకే మధువనం వారు కూడా మంచి సేవను చేస్తున్నారు. సేవా రిజల్టు బాగుంది. మధువన నివాసులు ప్రతి డిపార్టుమెంట్‌ను మంచి శ్రద్ధతో చూసుకుంటున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ఇందుకు అభినందనలు, అభినందనలు మధువనం వారికి. అచ్ఛా.

**మొదటిసారి చాలామంది వచ్చారు:-** సగం క్లాసు మొదటిసారి వచ్చినవారు ఉన్నారు. బాగా చేతులెత్తండి. అచ్ఛా.

***నలువైపుల ఉన్న విశేష సోదరసోదరీలు, సదా డైరెక్షన్‌పై నిశ్చలంగా ఉండేవారు, అటువంటి పిల్లలు కూడా బాప్‌దాదా వద్ద నోట్ అయి ఉన్నారు. ఎవరైతే ప్రతి కార్యంలో ముందుకు వెళ్తూ ఉంటారో వారిని బాప్‌దాదా నోట్ చేసుకుంటారు, భిన్న భిన్న కార్యాలలో చేతులెత్తే ఆత్మలే ఉన్నారు. మంచిది. ఇటువంటి పురుషార్థీ పిల్లలను కూడా బాప్‌దాదా చూస్తారు, వారికి విశేషంగా చాలా-చాలా-చాలా హృదయపూర్వక ప్రియస్మృతులను స్వీకరించగలరు.***

**దాదీ జానకిగారు ప్రత్యేకమైన స్మృతిని ఇచ్చారు, ఆరోగ్యం మంచిగా లేదు, గదిలో వింటున్నారు:-** జనక్ బిడ్డకు విశేషమైన

ప్రియస్మృతిని ఇస్తున్నాము. మీ అందరి తరఫున స్మృతిని ఇస్తున్నాము ఎందుకంటే వారి మనసు ఇక్కడే ఉంది, శరీరం మాత్రమే అక్కడుంది. పూర్తి సభ వారి ముందుంది. పురుషార్థంలో మంచి నంబరు తీసుకుంటున్నారు. అలాగే అనారోగ్యంలో కూడా నంబరువన్ తీసుకున్నారు. లేకపోతే ఎప్పుడూ మిస్ అవ్వరు. బాప్‌దాదా చాలా-చాలా ప్రేమను ఇస్తున్నారు. మీ అందరికీ కూడా. (బాబా ఏదైనా గారడీ చేసి మమ్మల్ని సమ్ముఖంలోకి పిల్చుకోవాలి అని దాదీ జానకి అంటున్నారు). ఇప్పుడు లేవటం మంచిది కాదు. నొప్పి ఉంది కదా.

**మోహిని అక్కయ్య:-** వీరు కూడా ధైర్యాన్ని ఉంచుతారు, అభినందనలు. పెరుగుతూ ఉంటుంది.

**ఈషూ దాదీ:-** వీరు ఎవరెడీ. ప్రతి కార్యంలోనూ హాఁ జీ, హాఁ జీ. మంచిది. పాత్రను మంచిగా చేస్తున్నారు.

**రుక్మిణి దాదీ:-** బాగున్నారు కదా. మంచివారు, ధైర్యమును ఉంచి ఇంత వృద్ధి చెందారు. మంచిది. ఢిల్లీవారందరికీ చాలా చాలా అభినందనలు, ప్రతి కార్యంలోనూ శ్రద్ధ పెడ్తారు, ఎవరెడీ.

(మీటింగ్ సమయంలో కూడా బాప్‌దాదా రావాలి, ఇది మా రిక్వెస్ట్ అని నిర్వైర్ అన్నయ్య చెప్పారు) చూద్దాము.

**బృజ్ మోహన్ అన్నయ్య:-** మంచిగా నడుస్తుంది, నెమ్మది నెమ్మదిగా పెరుగుతుంది.

**గామ్‌దేవి సెంటర్ గోల్డెన్ జూబిలీ:-** గామ్‌దేవి అయితే పునాది. మంచిగా నడిపించారు, (అందరూ స్మృతిని ఇచ్చారు) అందరికీ చాలా చాలా ప్రియస్మృతులను ఇవ్వండి.

(గాడ్లీ స్టూడియోలో డబుల్ విదేశీయుల సేవా సమాచారమును ఇచ్చే గది తయారయింది) చాలా మంచిది.

**కలకత్తా బాంగూర్ సేవాకేంద్రము యొక్క సిల్వర్ జూబిలీ:-** అందరి తరఫున బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. అభినందనలు. (హాల్ బయట తోటలో, కాన్ఫరెన్స్ హాలులో చాలామంది సోదరసోదరీలు కూర్చుని ఉన్నారు) నలువైపుల ఎక్కడెక్కడి నుండి పిల్లలు చూస్తున్నారో, బాప్‌దాదా కూడా మీ అందరినీ చూసి ప్రియస్మృతులను ఇస్తున్నారు మరియు గుడ్‌నైట్ చెప్తున్నారు.

---

ఓం శాంతి 30-3-14 మధువనం

ప్రాణప్రదమైన అవ్యక్త బాప్‌దాదాకు అతి స్నేహులు, సదా తమ శుభ భావనల సకాశ్ ద్వారా విశ్వ కళ్యాణ అనంత సేవలో ఉన్న దేశవిదేశాల నిమిత్త టీచర్ అక్కయ్యలు మరియు సర్వ బ్రాహ్మణ కులభూషణ సోదరసోదరీలు,

ఈశ్వరీయ స్నేహసంపన్న మధుర స్మృతిని స్వీకరించండి.

తర్వాత సమాచారమేమనగా, మన మధురాతి మధురమైన దాదీ జానకిగారి ఆరోగ్య సమాచారము మీ అందరికీ లభించే ఉంటుంది. వారికి కుడివైపు భుజంలో కొంచెం క్రేక్ వచ్చిన కారణంగా బాగా నొప్పిగా ఉంది, దానితోపాటు వెన్నుపూసలో మరియు తుంటిలో కూడా దెబ్బ తగిలిన కారణంగా కూర్చోవడానికి ఇబ్బందిగా ఉంది. దాదీగారైతే ఎల్లప్పుడూ యోగయుక్తంగా ఉంటారు, కానీ నిన్నటి సాకార మురళిలో బాబా ఏమన్నారంటే నా అనన్య పిల్లలకు ఏదైనా కష్టమొస్తే నేను వారి కోసం రాత్రంతా కూర్చుని విశేషంగా సకాశ్‌ను ఇస్తాను, వారికి ఎక్స్‌ట్రా సహాయాన్ని అందిస్తాను అని అన్నారు. మరి దాదీ జానకిగారైతే మనందరికీ, యజ్ఞానికి వీరు అనన్యమైనవారు, సదా అలసట లేకుండా అందరికీ జ్ఞానయోగాల పాలన ఇస్తారు. ఇప్పుడు దాదీగారు 5-6 వారాల వరకు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పారు కావున అన్ని సేవాకేంద్రాలలో కూడా విశేషంగా మురళి క్లాసు తర్వాత 15 నిమిషాలు బాబా పిల్లలందరూ పవర్‌ఫుల్ యోగ అభ్యాసం ద్వారా దాదీగారికి సకాశ్ ఇచ్చే సేవను చేద్దాము అప్పుడు వాయుమండలం కూడా శక్తిశాలిగా అవుతుంది మరియు మన జానకి దాదీగారు కూడా ఎంతో త్వరగా కోలుకుంటారు. ఈ శుభ భావనలతో మీ అందరికీ చాలా-చాలా స్మృతి...

ఈశ్వరీయ సేవలో,

బి.కె.హృదయమోహిని

# "దీపావళి అంటే దిలారాముడు మరియు దీపములకు స్మృతిచిహ్నము, పిల్లలందరి హృదయాలలో దిలారాముడు నిండి ఉన్నాడు"

మధురాతి మధురమైన, ప్రియాతి ప్రియమైన దీపాలందరికీ తండ్రి అయిన దిలారాముడు (హృదయాభిరాముడు), దీపరాజు చాలా-చాలా అభినందనలు, హృదయపూర్వక స్నేహమును ఇస్తున్నారు. ప్రతి ఒక్కరి హృదయములో బాప్‌దాదా ఉన్నారు. దీపరాజు మీ హృదయంలో ఉన్నారు కదా! చేతులెత్తండి! అందరి హృదయాలు చెప్పకనే చెప్తున్నాయి. ఏమని చెప్తున్నాయి? దీపరాజుకు మేము దీపపు పిల్లలము, సదా దీపము వెలుగుతూ ఉంటుంది. ఇలాగే చెప్తున్నారు కదా! ఇలాగే అయితే చేతులెత్తండి. వాహ్ దీపరాజు యొక్క దీపాలూ వాహ్! బాప్‌దాదాకు తన దీపపు పిల్లలను, ప్రతి ఒక్కరినీ చూసి-చూసి చాలా సంతోషంగా ఉంది మరియు హృదయము పదే పదే వాహ్ దీపపు పిల్లలూ వాహ్! అంటుంది. పిల్లలు ప్రతి ఒక్కరూ లేదా ప్రతి దీపము బాప్‌దాదాకు అతి ప్రియము. అతి ప్రియమైనవారు, ఎందుకని? హృదయంలో ఇంకేమైనా ఉందా! కేవలం దిలారాముడు మాత్రమే ఉన్నారు, ప్రతి ఒక్కరి హృదయంలో దిలారాముడు మాత్రమే కనిపిస్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. దిలారాముడు అందరి హృదయాలలో వాసముండటము దీపావళిని గుర్తుకు తెప్పిస్తుంది. పేరే ఉంది - దిలారాముడు మరియు దీపములు. ప్రతి ఒక్కరి హృదయంలో 'నా బాబా' నిండి ఉన్నారు. ఎక్కడ 'నాది' అంటారో, అక్కడ 'నాది' అన్నదాన్ని మర్చిపోవడం తక్కువగా ఉంటుంది. మరి ప్రతి ఒక్కరి హృదయంలో ఎవరున్నారు! నా బాబా. బాబా హృదయంలో ఎవరున్నారు? పిల్లలందరూ ఉన్నారు. పిల్లలు ప్రతి ఒక్కరిని చూసి బాప్‌దాదా ఏమని ఆలోచిస్తారు? వాహ్ పిల్లలూ వాహ్! నంబరువారీగా ఉన్నాకానీ బాబాకైతే తన పిల్లలందరూ వాహ్ వాహ్ పిల్లలే! పిల్లలు ప్రతి ఒక్కరి హృదయంలో బాబా ఉన్నారు. మీ హృదయంలో ఎవరున్నారు అని మిమ్మల్ని ఎవరైనా అడిగితే ఏమని చెప్తారు? "నా బాబా" ఎందుకంటే నాది అన్నదానిని మర్చిపోవడం కష్టము, గుర్తు చెయ్యడము సహజము. మర్చిపోవడము కష్టము. మెజారిటీ పిల్లల హృదయంలో బాప్‌దాదా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. బాబా కూడా పిల్లలందరినీ చూసి వాహ్ పిల్లలూ వాహ్! అని అంటారు. ఈ సంబంధము సంగమయుగంలోనే ప్రత్యక్షంగా అనుభవమవుతుంది. అందరి హృదయాలలోకి చూస్తే ఇప్పుడు ఎవరు కనిపిస్తున్నారు? నా బాబా. బాప్‌దాదా హృదయంలో ఎవరున్నారు? పిల్లలందరూ ఉన్నారు. బాబాకు ఎంతమంది పిల్లలున్నా కానీ అందరూ బాబా హృదయంలో ఉన్నారు. ఈ ఆత్మిక సంబంధాన్ని ఈ సంగమయుగంలోనే అనుభవం చేసుకోగలరు. పిల్లలు ప్రతి ఒక్కరూ ఏమంటారు? నా బాబా. బాబా ఏమంటారు? పిల్లలు ప్రతి ఒక్కరూ నావారు. ఈ బంధాన్ని ప్రత్యక్ష రూపంలో ఇప్పుడు సంగమయుగంలోనే అనుభవం చేసుకుంటారు.

బాబా కూడా పిల్లలు ఒక్కొక్కరినీ చూసి 'నా గారాల పిల్లలూ' అని అంటారు. పిల్లలు కూడా ఏమంటారు? మా ప్రియమైన బాబా. అందరూ సంతోషంగా ఉన్నారు కదా! సంతోషమనే ఔషధము సదా లభిస్తూ ఉంటుంది మరియు పిల్లలు కూడా తమ హృదయాలలో బాబా ఇచ్చిన వరదానాలను తోడుగా పెట్టుకుంటారు. ఈ సంగఠనలో బాబా తమ పిల్లలను ప్రత్యక్ష రూపంలో చూస్తున్నారు మరియు పిల్లలు బాబాను చూస్తున్నారు. బాబా అంటారు - వాహ్ పిల్లలూ! అని, పిల్లలు అంటారు - వాహ్ బాబా! అని, ప్రతి ఒక్కరి ముఖంలో ఏమి కనిపిస్తుంది? పరమాత్మ ప్రేమ. కనుక, పిల్లలందరూ బాబా ఇచ్చే అభినందనలతో సదా సహజంగా ఎగురుతూ ఉంటారు. ఎగిరే వారే కదా! చేతులెత్తండి. నడిచేవారు కాదు కదా, ఎగిరేవారే కదా! అందరూ ఎగిరేవారా లేక నడిచేవారా? ఎగురుతూ ఉంటారు ఎందుకంటే ఈ సమయమే ఎగిరే సమయము. అందరి హృదయాలలో వాహ్ బాబా వాహ్! అన్న పాట మ్రోగుతూ ఉంటుంది. అందరి హృదయాలలో ఎవరున్నారు? చెప్పండి. నా బాబా. మరి సదా నా బాబా అన్నది స్వరూపంలో అనుభవం అవుతుందా లేక పనిలో పడి మర్చిపోతున్నారా? నిజానికి చూస్తే, నాది అన్నది చిన్న వస్తువైనా కానీ దాన్ని మర్చిపోవడము కష్టము. నాదిగా చేసుకుంటే స్మృతి అమరమవుతుంది. మరి, ప్రతి ఒక్కరి హృదయం ఏమని అంటుంది? నా బాబా అంటుందా లేక బ్రహ్మకుమారీల బాబా అంటుందా? నా బాబా. బాప్‌దాదా కూడా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు, నా పిల్లలు.

మరి ఈరోజు దీపమాల రోజు. బాప్‌దాదా మరియు మీరందరూ కూడా దీపరాజు మరియు దీపములను చూస్తున్నారు. దీపరాజు ఒక్కొక్క దీపమును చూసి సంతోషిస్తున్నారు మరియు ఏ పాటను పాడుతున్నారు? వాహ్ పిల్లలూ వాహ్! వాహ్ పిల్లలే కదా! ఎవరైతే వాహ్ పిల్లలున్నారో వారు చప్పట్లు కొట్టండి. మరి ఈరోజు ప్రతి ఒక్కరి హృదయంలో, ఈ సమయంలో, ఎవరున్నారు? నా బాబా. అందరి ముఖాలు చిరునవ్వుతో ఉన్నాయి ఎందుకంటే వాహ్ బాబా వాహ్!

ఈరోజైతే సమ్ముఖంలో, పిల్లలూ బాబాను చూస్తున్నారు, బాబా కూడా పిల్లల్ని చూస్తున్నారు కానీ దూరంగా ఉన్నప్పటికీ బాబాను మీ హృదయంలో పెట్టుకున్నారు. బాబా మీ హృదయంలో ఉన్నారా? చేతులెత్తండి. అందరి హృదయాలలో బాబా ఉన్నారా? ఇంకెవరూ లేరు. బాబా హృదయంలో కూడా పిల్లలు ప్రతి ఒక్కరూ ఉన్నారు. పిల్లలు లేకుండా బాబా ఉండలేరు, అలాగే పిల్లలు కూడా బాబా లేనిదే ఉండలేరు. సంగమయుగంలో లభించే ఈ తండ్రి మరియు పిల్లల మిలనము పూర్తి కల్పంలో ఒక్కసారి మాత్రమే జరుగుతుంది. సంగమయుగంలో పదే పదే జరుగుతుంది కానీ ఒక్క సంగమ యుగంలోనే జరుగుతుంది మరియు జీవితం ఎంత సరళంగా ఉంది. ఎటువంటి హఠయోగ క్రియలు చెయ్యనవసరం లేదు, నా బాబా, అంతే. నాది అన్నదానిని మర్చిపోవడం కష్టము. బాబాను నా వారిగా చేసుకుంటే మర్చిపోయే శ్రమ సమాప్తమైపోతుంది. నాది అన్నది చిన్న వస్తువైనా ఎంతో గుర్తుంటుంది. బాబాకు పిల్లలు ప్రతి ఒక్కరూ ప్రియమైనవారు. అంతేకానీ, ఇంతమంది పిల్లలున్నారు కదా, బాబా నన్ను గుర్తు చేస్తారో లేదో అని అనుకోకండి. బాబా విశ్వానికే తండ్రి. అందులో కూడా ముఖ్య సంబంధంలో ఎవరు? పిల్లలైన మీరు. ఒక్కొక్కరూ ఎంత ప్రియమైనవారు. ప్రియమైన బాబా అని మీరంటారు, ప్రియాతి ప్రియమైన, మధురాతి మధురమైన పిల్లలూ అని బాబా అంటారు. పిల్లలు ప్రతి ఒక్కరూ బాప్‌దాదాకు హృదయపూర్వకంగా ప్రియమైనవారు.

మరి ఈరోజు కూడా హృదయపూర్వకంగా ప్రియమైన బాబాను కలుసుకోవడానికి ఎక్కడెక్కడి నుండి వచ్చారో చూడండి! దీపావళి జరుపుకుంటున్నారు. బాప్‌దాదా అయితే చైతన్య దీపాలను చూసి సంతోషిస్తున్నారు వాహ్ పిల్లలూ వాహ్! వాహ్ వాహ్ పిల్లలే కదా? అవును అనుకుంటే చేతులెత్తండి. అందరూ ఉన్నారా? బాప్‌దాదా హృదయంలో కూడా పిల్లలున్నారు. బాప్‌దాదా హృదయంలో ఎవరు ఉండగలరు? అదైతే మీ అందరికీ తెలుసు. కానీ బాబా హృదయంలో పిల్లలు, పిల్లల హృదయంలో బాబా ఉన్నారు. ఈ సంగమ సంబంధం పూర్తి కల్పములో ఉండదు. ఇప్పుడుంది, ఇది కూడా ఈ జన్మ యొక్క భాగ్యము. మరి దీపావళి జరుపుకుంటున్నారు కదా! ప్రతి ఒక్క దీపము, దీపరాజుకు ప్రియమైనవారు. పిల్లలు తమ గురించి తాము ఏమనుకున్నా కానీ బాబాకు మాత్రం పిల్లలు ప్రతి ఒక్కరూ ప్రియమైనవారు. ప్రతి ఒక్కరి హృదయంలో ఎవరున్నారు? పిల్లల హృదయంలో బాబా, బాబా హృదయంలో పిల్లలు ఉన్నారు.

**డబుల్ విదేశీయులు 105 దేశాలనుండి 2000మంది వచ్చారు:-** భారతదేశమైతే ఉండనే ఉంది, బాప్‌దాదా వచ్చేదే భారతదేశములో.

(బాబా ప్రేమ ఇంత లభిస్తుంది, మేము రిటర్న్‌గా ఏమి చెయ్యాలి?) ఏమి చెయ్యాలన్నది పిల్లలకు తెలుసు. విదేశాలనుండి వచ్చిన వారందరూ లేవండి. అభినందనలు. (సింధీ సోదరసోదరీలు) తప్పక రండి. స్థాపన యొక్క స్థానము పేరు కదా. పిల్లలు సింధీ అయినా హిందీ అయినా కానీ పిల్లలందరూ మెజారిటీ సంతోషంగా ఉండటాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇది చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తారు. సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోవద్దు. విషయాలు జరుగుతూ ఉంటాయి కానీ ఆ విషయము మన సంతోషాన్ని ఎందుకు తీసుకెళ్ళాలి? సంతోషము అన్నది ప్రతి ఒక్కరి సొంత వస్తువు, అది ఎప్పుడూ వెళ్ళకూడదు. పరిస్థితులైతే వస్తాయి, అవి కూడా పేపర్లు కదా. ఏ పిల్లలైతే మంచి పురుషార్థిలో వారు పేపరులో పాస్ అవుతారు, వారికి పేపరు కష్టంగా అనిపించదు. రెడీగా ఉంటారు. ఇలా రెడీగా(సిద్ధంగా) ఉండేవారి లక్షణము - వారి ముఖములో సంతోషపు అల ఎప్పుడూ కనిపిస్తూ ఉంటుంది. ఎన్ని విషయాలు జరిగినా కానీ, ఎందుకంటే డబుల్ సంబంధంలో ఉంటారు కదా, లౌకికం కూడా మరియు అలౌకికంలో కూడా, కానీ ఎవరైతే సదా సంతోషంగా ఉంటారో వారు ముమ్మందుకు అడుగులు వేస్తూ ఉంటారు మరియు బాబా ఆ పిల్లలను చూసి, సూక్ష్మంగా, వారిపై హృదయపూర్వక ప్రేమను తప్పక కురిపిస్తారు. బాబా ప్రేమ నాతో ఉంది అని ఆ పిల్లలకు కూడా అనిపిస్తుంది. ఇటువంటి దిల్‌ఖుష్ పిల్లలు చాలామంది ఉన్నారు మరియు సదా సంతోషంగా ఉంటారు. ఎవరైతే లేరో వారు కూడా సదా సంతోషంగా ఉండండి.

**యు.పి, పశ్చిమ నేపాల్ మరియు బనారస్‌నుండి 10వేలమంది సోదరసోదరీలు వచ్చారు:-** మంచిది. మంచిగా చేసారు, మంచిగా చేస్తున్నారు. మీరు ఈ సేవతో తృప్తిగా ఉన్నారు కదా. అభినందనలు.

**డబుల్ విదేశీ సెంటరువాసులు:-** మంచిది. విదేశాలు కూడా మంచి ఉన్నతిని సాధించాయి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

**భారతదేశ టీచర్లు:-** భారతవాసులు తక్కువేమీ కాదు. మంచిది, ఎవరు ఏ కార్యము చేస్తున్నారో అది మంచిది.

***పిల్లలందరికీ హృదయపూర్వకంగా, ప్రేమపూర్వకంగా బాప్‌దాదా ప్రియస్మృతులు తెలుపుతున్నారు. ఈ ప్రియస్మృతులైనా సదా ఉన్నట్లయితే ఎటువంటి విఘ్నాలూ రావు. విఘ్నముక్తులుగా అవుతారు. కేవలం నా బాబా. నాది అన్నదానిని ఎవ్వరూ మర్చిపోరు. నా బాబా మరియు బాబా వారసత్వాన్ని గుర్తుంచుకుంటే సదా సంతోషంగా ఉంటారు.***

ఒక్కొక్కరితో బాప్‌దాదా హృదయపూర్వకంగా కలుసుకుంటున్నారు. వెనుక ఉన్నవారిని కలవలేదని అనుకోకండి. కలుస్తున్నారు. బాప్‌దాదా వద్ద పిల్లలు ప్రతి ఒక్కరూ సమీపంగా ఉంటారు.

ఇక్కడకు వచ్చినా రాకపోయినా కానీ బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు స్మృతిని ఇస్తున్నారు.

అందరి హృదయాలలో మధురమైన బాబా, మధురమైన ప్రియమైనవారు ఉన్నారు. కొందరు నోటితో చెప్తారు, కొందరు నోటితో చెప్పరు. కానీ అందరి హృదయాలలో ఉన్నారు. బాప్‌దాదా కూడా వాహ్ పిల్లలూ వాహ్ అని అంటారు.

(మోహిని అక్కయ్య బృజ్‌మోహన్ అన్నయ్య స్మృతిని తెలిపారు. వారి ఆరోగ్యం బాగలేని కారణంగా వారు ఈరోజు రాలేదు) వారికి ప్రత్యేకమైన స్మృతిని అందించండి.

**విదేశాల పెద్దక్కయ్యలతో:-** నిర్విఘ్నంగా జరుగుతుంది కదా. మీరందరూ కూడా ప్రేమతో, మనస్ఫూర్తిగా సేవకు నిమిత్తంగా ఉన్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ శక్తి అనుసారంగా ఏమి చెయ్యాలో అది చేస్తూ వచ్చారు. అభినందనలు. సఫలత అయితే మీ జన్మసిద్ధ అధికారము. బాగా జరుగుతుంది, బాగా జరుగుతూ ఉంటుంది ఎందుకంటే ప్రతి ఒక్కరినీ బాబా చూస్తున్నారు, కృషి బాగా చేస్తున్నారు. విదేశాలనుండి వెలువడిన వారంతా మంచి రత్నాలు. కొద్దిమంది వెలువడ్డాకానీ మంచివారు వెలువడ్డారు. సిడ్నీవారికి ప్రియస్మృతులు ఇవ్వండి. అన్ని స్థానాలు మంచిగా ఉన్నాయి. బాప్‌దాదాకు అందరి స్మృతి అందుతుంది. అందరి హృదయాలలో ఇప్పుడేముంది? బాగుంది, బాగా జరుగుతుంది మరియు బాగా జరిపిస్తున్నారు. ప్రోగ్రెస్(ఉన్నతి) ఉంది.

**దీపావళి అభినందనలు:-** బాప్‌దాదా తరఫున పిల్లలు ప్రతి ఒక్కరికీ, ఎదురుగా ఉన్నవారు కావచ్చు, సెంటరులో ఉండచ్చు, దేశంవారు లేక విదేశాలవారు కావచ్చు, అందరికీ, ప్రతి ఒక్కరికీ బాప్‌దాదా దీపావళి అభినందనలు తెలుపుతున్నారు. సదా ఇలాగే బాప్‌దాదా ద్వారా సఫలత సితారల సర్టిఫికేట్‌ను తీసుకుంటూ ఉండండి. ఇప్పుడు ఈ సమయం సఫలతామూర్తులుగా ఉన్నారు కదా! కనుక, సదా సఫలతామూర్తులుగా ఉండి సదా ఇతరులకు సంతోషాల అభినందనలను ఇస్తూ ఉండండి మరియు తీసుకుంటూ ఉండండి. అందరూ సంతోషంగా ఉన్నారా? అందరూ దీపమాల జరుపుకున్నారు అంటే సదా దీపము సమానంగా మెరుస్తూ ఉంటారు. ఏ విషయమూ దీపాల దీపమాలను విసిగించదు. సదా సంతోషంగా ఉండండి మరియు సంతోషాలను పంచండి, దీపావళి యొక్క ఈ స్లోగన్‌ను సదా గుర్తుంచుకోండి.

# "వెలిగి ఉన్న మీ దివ్య స్వరూపంలో ఎలా ఉండాలంటే మీ ఎదురుగా వచ్చిన వారి దీపము వెలగాలి, మీ సాధారణ స్వరూపం వారికి కనిపించకూడదు "

నలువైపులలోని చైతన్యమైన, వెలిగి ఉన్న దీపాలకు దీపరాజు యొక్క ఓం శాంతి. ఈ చైతన్య దీపాలు ఎంత ప్రియంగా ఉన్నాయి. మీ అందరి స్మృతిచిహ్నమునే విశ్వంలో జరుపుకుంటున్నారు. చైతన్య దీపాలైన మీరందరూ దీపరాజుతో మిలనం జరుపుకుంటున్నారు. ప్రతి ఒక్క దీపము దీపరాజుని స్మృతిలో ప్రకాశిస్తూ ఉంది. బాప్‌దాదా కూడా ప్రతి దీపానికి చాలా చాలా చాలా ప్రియస్మృతులు తెలుపుతున్నారు. ప్రతి దీపము చాలా స్నేహి మరియు హృదయంలో ఇమిడేవారు. నలువైపుల ఉన్న ప్రకాశం హృదయానికి ఎంతో మనోహరంగా ఉంది. అందరి హృదయాలనుండి ఏమని వెలువడుతుంది? వాహ్!వాహ్!వాహ్! ఈ చైతన్య దీపాలకు గుర్తుగానే విశ్వంలో జరుపుకుంటున్నారు. ఈ చైతన్య దీపాలు దీపరాజుతో మిలనం జరుపుకోవడానికి చేరుకున్నాయి. వచ్చిన దీపాలన్నిటినీ చూసి దీపరాజు మనస్ఫూర్తిగా సంతోషిస్తున్నారు. వాహ్ నా దీపాలు వాహ్! ప్రతి ఒక్క దీపపు జ్యోతి నంబరువారీగా ప్రకాశిస్తుంది. బాప్‌దాదా అయితే ఆ దీపాలను చూసి, అన్ని దీపాలకు అభినందనలు తెలుపుతున్నారు. అభినందనలు, అభినందనలు, అభినందనలు. మీ స్మృతిచిహ్నంగానే విశ్వంలో జరుపుకుంటున్నారు. చైతన్య దీపాలైన మీరు దీపరాజుతో మిలనం జరుపుకుంటున్నారు. ఈ మిలనం కూడా చాలా ప్రియమైనది మరియు అతీతమైనది. ప్రతి దీపము యొక్క హృదయంలో ఎవరు నిండి ఉన్నారు? దీపరాజు, నా బాబా. ప్రతి ఒక్కరి ముఖంలో దీపరాజుని స్మృతి ఇమిడి ఉండటాన్ని చూస్తున్నాము.

ఈరోజు మీరు కూడా విశ్వంలో మీ స్మృతిచిహ్నాన్ని చూస్తున్నారు కదా. ఎంతమంది భక్తులు నలువైపుల దీపాలైన మిమ్మల్ని గుర్తు చేసుకుంటున్నారు. చైతన్య దీపాల రూపంలో మీరు దీపరాజుతో మిలనం జరుపుకుంటున్నారు. ఈ మిలనపు రోజును దీపావళిగా జరుపుకుంటున్నారు. మీ అందరికీ కూడా మీ స్మృతిచిహ్నాన్ని చూసి మనసులో సంతోషంతో వాహ్ దీపరాజు వాహ్ అనుకుంటున్నారు కదూ. ప్రతి సంవత్సరం జరుపుకునే స్మృతిచిహ్నంగా చేసేసారు. ఈ దీపజ్వాల ఏమిటో, ప్రకాశం ఏమిటో మీరు అర్థం చేసుకోగలరు! భక్తులైతే ఏదో ఒక విధంగా ప్రకాశాన్ని వెలిగిస్తారు. కానీ, దీపరాజు మరియు దీపాల మిలనము జరుగుతుందని చైతన్య దీపాలైన మీకు తెలుసు. బాప్‌దాదా కూడా ఒక్కొక్క దీపాన్ని చూసి, ముందునుండి వెనుక ఉన్నవారి వరకు దూరంనుండి చూసి సంతోషిస్తున్నారు, వాహ్ దీపరాజుని దీపాలు వాహ్! మీ స్మృతిచిహ్నాన్నే చూస్తున్నారు మరియు చైతన్య రూపంలో మీరు దీపరాజుతో మిలనం చేసుకుంటున్నారు. ఒక్కొక్క దీపానికి ఉన్న ఒక్కొక్క వెలుగు ఎంత ప్రియంగా ఉంది. ఒకవేళ స్థూలంగా 10-12 దీపాలను ఒకచోట ఉంచితే వాటి జ్యోతి ఎంత మంచిగా అనిపిస్తుంది. ఇంతమంది చైతన్య దీపాలను సమ్ముఖంలో చూస్తున్నందుకు బాప్‌దాదాకు చాలా సంతోషంగా ఉంది. బాప్‌దాదా ప్రతి దీపానికి వాహ్ దీపమా వాహ్ అని చెప్తున్నారు. బాప్‌దాదా మాత్రమే చైతన్యంలో దీపాలను చూడగలరు మరియు బాబా పిల్లలే ఒకరినొకరు దీపాలుగా చూసుకోగలరు. మీరందరూ ఏ రూపంలో కూర్చున్నారు! చైతన్యమైన దీపాలుగా కూర్చున్నారు కదా! ప్రతి ఒక్కరి వెలిగి ఉన్న జ్యోతి - ఒకవేళ ఈ దృశ్యాన్ని చూసినట్లయితే చాలా వాస్తవంగా మరియు సుందరంగా కనిపిస్తుంది. ముఖాలన్నీ దీపాలవలె ప్రకాశిస్తున్నాయి. మీరు కూడా మిమ్మల్ని అలాగే చూసుకుంటున్నారు కదా. మిమ్మల్ని మీరు సాక్షిగా అయి చూసుకుని ఎంతగానో చిరునవ్వును చిందిస్తున్నారు. బాప్‌దాదా కూడా చిరునవ్వుతో ఉన్న ప్రతి దీపాన్ని చూసి, చైతన్య దీపాల దీపావళిని జరుపుకుంటున్నారు. ప్రతి ఒక్క దీపము తమ దివ్య జ్యోతిని వ్యాపింప చేస్తుంది. ఒకవేళ ఇన్ని దీపాలు స్థూలంగా వెలిగితే ఎంత సుందరమైన దృశ్యం అవుతుంది కానీ బాప్‌దాదా చైతన్యమైన సత్యమైన దీపాలమాలను చూస్తున్నారు. ప్రతి దీపము తమ తమ ప్రాక్టికల్ ధారణ స్వరూపంలో ఉన్నట్లుగా బాప్‌దాదా చూస్తున్నారు మరియు సంతోషిస్తున్నారు వాహ్ నా ప్రకాశిస్తున్న దీపాలు వాహ్!

బాప్‌దాదా చైతన్య దీపాలైన మిమ్మల్ని చూసి ఎంతగానో సంతోషిస్తున్నారు. వాహ్ దీపమా వాహ్! మీ అందరికీ కూడా మీ స్వరూపం, దీప ప్రకాశ స్వరూపం కనిపిస్తుంది కదా. బాప్‌దాదాకైతే చాలా మంచిగా కనిపిస్తుంది, దీపాలు నంబరువారీగా ఉన్నాయి కానీ వెలిగి ఉన్న దీపాల సభను చూసి సంతోషిస్తున్నారు. వాహ్ వెలిగి ఉన్న దీపాలు వాహ్! సదా వెలిగే జ్యోతి, భక్తులు ఎంత ప్రేమగా గుర్తు చేస్తారు మరియు బాప్‌దాదా తమ ఎదురుగా ఉన్న దీపాలను చూసి సంతోషిస్తున్నారు వాహ్ దీపమా వాహ్! మీరందరూ కలిసి విశ్వంలో దీపాలు వెలిగించారు మరియు వెలిగిస్తూ ఉంటారు. మరి బాప్‌దాదా ఏమి చూస్తున్నారు! చైతన్య దీపాలను చూసి సంతోషిస్తున్నారు వాహ్ పిల్లలూ వాహ్! వాహ్ దీపాలూ వాహ్!

ఇక ముందు కూడా మీ జ్యోతితో, దీపపు జ్యోతితో ఇతరులనూ దీపంగా చేసి వెలిగిస్తూ ఉండండి. విశ్వంలోని వారికి చైతన్య దీపాలగురించి తెలియదు కనుక స్థూల దీపాలను వెలిగిస్తారు. కానీ మీరందరూ ఈరోజు ఎవరిని చూస్తున్నారు? చైతన్య ముఖాలలో వెలిగి ఉన్న దీపాలను చూస్తున్నారు. బాప్‌దాదా కూడా చైతన్య రూపంలో పిల్లలు ఒక్కొక్కరినీ వెలిగి ఉన్న దీపంగా చూసి సంతోషిస్తున్నారు. ప్రకాశంలో తేడా అయితే ఉంది, నంబరువారీగా ఉన్నారు కానీ ఆరిపోయి ఉన్న మీరు వెలిగారు కదా. కావున, బాప్‌దాదా, వెలిగి ఉన్న దీపాల సభను చూస్తున్నారు. వారైతే కేవలం దీపమాలను వెలిగిస్తారు కానీ బాప్‌దాదా వెలిగిఉన్న దీపాల సభను చూస్తున్నారు, సంగఠనను చూస్తున్నారు. చెప్పండి, ఎంత ప్రియంగా ఉంది! ఒక్కొక్క చైతన్య దీపము తమ జ్యోతిని తెలుసుకోవచ్చు. బాప్‌దాదా స్వరూపం ద్వారా చూస్తున్నారు, పిల్లలు బుద్ధి ద్వారా తెలుసుకోవచ్చు. మరి మీరందరూ ఈ సభలో దీపావళి, సత్యమైన దీపాల దీపావళి, వెలిగి ఉన్న దీపాల దీపావళిని చూస్తున్నారు కదా! చూస్తున్నారా, చేతులెత్తండి. మిమ్మల్ని కూడా చూసుకుంటున్నారు కదా!

బాప్‌దాదా చైతన్య దీపాలను చూసి చాలా సంతోషిస్తున్నారు వాహ్ దీపాలూ వాహ్! ఒక్కొక్క దీపము తమ తమ ప్రకాశంతో ఎంతటి కాంతిని చూపిస్తున్నాయి! ప్రతి ఒక్కరి ముఖము తమ తమ వెలిగి ఉన్న దీపముతో తమ పరిచయాన్ని ఇస్తుంది. ఈరోజు దీపరాజు సత్యమైన దీప పిల్లలను చూసి ఎంతో సంతోషిస్తున్నారు. వాహ్ దీప పిల్లలూ వాహ్! మీరు కూడా ఇప్పుడు మీ వెలిగి ఉన్న రూపంతో మీ అనేక భక్తులకు సాక్షాత్కారాన్ని చేయిస్తున్నారు. ద్వాపరయుగం నుండి చూస్తే మీ భక్తులు ఎంతమంది ఉంటారు! మీ రూపాన్ని వారు గుర్తించినా గుర్తించకపోయినా కానీ మా దీపక్‌రాజు వచ్చేసారు అని డ్రామా చూపిస్తుంది. మీరిక్కడ సాధారణ రూపంలో కూర్చున్నారు కానీ మీ భక్తులు మిమ్మల్ని దీపం రూపంలో చూస్తున్నారు మరియు బాప్‌దాదా వాహ్ పిల్లలూ వాహ్ స్వరూపంలో చూస్తున్నారు. దీపరాజు మరియు దీపాల మిలనము ఎంత సుందరంగా ఉంది. బాబా హృదయంలో వాహ్ పిల్లలూ వాహ్ అని వస్తుంది. పిల్లల హృదయంలో వాహ్ బాబా వాహ్ అని వస్తుంది. మరి అందరూ సంతోషంగా, సమృద్ధిగా ఉన్నారా? ఉన్నారా? చేతులెత్తండి. వాహ్! వాహ్ పిల్లలూ వాహ్! ఎటువంటి పరిస్థితి వచ్చినా కానీ, వెలిగి ఉన్న దీపాలైన మీ ముందుకు వస్తే వారి దీపమూ వెలగాలి. మీరు అటువంటి దీపరాజులు, మీ ఎదురుగా రాగానే వారు తమ స్వరూపాన్ని తెలుసుకోవాలి. మీ ఎదురుగా రాగానే మీ దివ్య స్వరూపం వారికి కనిపించాలి, అటువంటి సమయం కూడా వస్తుంది, మీ సాధారణ స్వరూపం మాయమైపోతుంది. మీరు బాప్‌దాదా ఎదురుగా వచ్చినప్పుడు, సమయానుసారంగా బాప్‌దాదాను ఏ రూపంలో చూస్తారో అలాగే మీరూ మిమ్మల్ని చూసుకుంటారు కదా. భక్తులకు మీరు సాధారణంగా కనిపించరు, సాధారణ రూపంలో ఉన్న దేవతా రూపం లేక దేవీ స్వరూపంగా కనిపిస్తారు. ఇప్పుడు కూడా కొంతమంది పిల్లలనుండి ఇటువంటి ప్రాక్టికల్ భావన కలుగుతుంది కానీ అందరూ ఇటువంటి స్థితికి చేరుకుంటారు.

బాప్‌దాదా ఈరోజు మీ అందరినీ చైతన్య దీపాల రూపంలోనే చూస్తున్నారు మరియు ప్రతి ఒక్కరినీ చూసి వాహ్ వాహ్ అని అంటున్నారు. అందరూ సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నారా? చేతులెత్తండి. వాహ్! సంతోషమైతే మీ సొంత వస్తువు, సంతోషం పరాయి వస్తువు కాదు, మీ వస్తువు. దానిని మీలోకి తెచ్చుకోండి, అంతే, ఇంకేముంది చెయ్యడానికి! అచ్ఛా.

**సేవ టర్న్ కర్ణాటక మరియు ఇండోర్ జోన్‌వారిది:-** (కర్ణాటక నుండి 10,000మంది వచ్చారు) చాలా మంచిది. ముందుకు సాగుతూ ఉండండి, అందరినీ ముందుకు తీసుకువెళ్తూ ఉండండి. యజ్ఞ సేవ యొక్క అవకాశాన్ని తీసుకున్నారు, మంచిది. అందరికీ సేవతో మీ పరిచయాన్ని ఇచ్చారు. బాప్‌దాదా కూడా కర్ణాటక నివాసులకు ప్రత్యేకమైన ప్రియస్మృతులను తెలుపుతున్నారు.

**ఇండోర్ జోన్(3000మంది వచ్చారు):-** చాలా మంచిది. అందరికీ అవకాశం లభిస్తుండటం మంచిది, అవకాశాన్ని అందరూ ఎంతో సంతోషంగా ప్రాక్టికల్‌లోకి తెస్తున్నారు. చూడండి, ఎంతమంది వచ్చారో! సేవా భాగ్యము చాలా మంచిగా లభించింది. బ్రాహ్మణులు బ్రాహ్మణుల సేవ చేస్తున్నారు. ఈ భాగ్యము ఎంత ప్రియమైనది మరియు ఎంత సంతోషిస్తారు! మీకు అవకాశం లభించినందుకు మీకు సంతోషంగా ఉంది కదా. మంచిది.

**డబుల్ విదేశీ సోదరసోదరీలతో:-** వచ్చారు, మంచిది. వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోకపోవడం అన్నది డబుల్ విదేశీయులలో లేదు. కొద్దిమంది వచ్చినా, ఎక్కువమంది వచ్చినా కానీ హాజరు తప్పకుండా ఉంటుంది. బాగుంది, డబుల్ విదేశీయులకు డబుల్ సార్లు ఏమిటి, డబుల్ వేయిసార్లు అభినందనలు. ఇక్కడ ఏ జోన్‌వారైతే సేవకు నిమిత్తమయ్యారో వారికి వేయిసార్లు అభినందనలు, అభినందనలు. ప్రతి ఒక్కరి హృదయాలనుండి సేవకు అభినందనలు వెలువడుతున్నాయి, బాప్‌దాదా హృదయాన్ని చూస్తున్నారు. డబుల్ విదేశీయులను చూసి చాలా సంతోషంగా ఉంది. డబుల్ విదేశీయులు ఏ పాత్రలోనైనా తప్పకుండా పాత్రను తీసుకుంటారు. ఎక్కడెక్కడి నుండో చేరుకుంటారు, ఇది అద్భుతం. కావున డబుల్ విదేశీయులకు డబుల్ అభినందనలు మరియు ఇక్కడి సేవాధారులకు వేయిసార్లు అభినందనలు, అభినందనలు.

**మొదటిసారి వచ్చినవారు:-** మంచిది, బాప్‌దాదా చూస్తున్నారు, మంచిది. బాప్‌దాదా ఈ సాధువును కూడా చూస్తున్నారు(కర్ణాటక నుండి ఒక మహాత్మ వచ్చారు, వారిని బాప్‌దాదా చూస్తున్నారు) మంచిది, మీ తోటివారిని కూడా మేల్కొల్పండి. ఇటువంటి వారి గ్రూపును తీసుకువస్తే వీరి సేవ కూడా జరుగుతుంది. అయినా మంచి పనే చేస్తున్నారు. ఆత్మలకు ఏదో ఒకటి వినిపిస్తూ ఏదో ఒక రకంగా మంచిగా చేసే ప్రయత్నం చేస్తున్నారు. చాలా విషయాలలో మంచిగా చేస్తున్నారు. బాప్‌దాదా వీరికి కూడా ప్రియస్మృతులు తెలుపుతున్నారు. అచ్ఛా.

ఈరోజైతే జరుపుకున్నారు, మీరైతే ప్రాక్టికల్ జీవితంలో ఉన్నారు. ప్రతి ఒక్కరి హృదయాలలో బాబా ఉన్నారు మరియు మీరు కూడా సదా బాబా హృదయంలో ఉన్నారు. అచ్ఛా.

**జానకి దాదీతో:-** శరీరాన్ని నడిపించడమైతే వచ్చు కదా. బాగున్నారు కదా. ఇదే శక్తి. బాప్‌దాదా సమయానికి శక్తినిచ్చేస్తారు. మంచిది. పిల్లలందరూ తమ తమ కార్యాలను మంచిగా చేస్తున్నారు అందుకే అందరికీ అంభినందనలు. మీ అందరికీ కూడా అభినందనలు, అభినందనలు.

**మోహిని అక్కయ్యతో:-** బాగున్నారు. చాలా తేడా వచ్చింది. (మీరు వరదానాలను ఇస్తూ వచ్చారు) అయిపోతుంది, సేవ చేస్తారు. లోపలే చెయ్యండి. ఇక్కడికే అందరూ వస్తారు, మిగతా స్థానాలలో అయితే బయటకు వెళ్ళవలసి వస్తుంది, ఇక్కడైతే వారే వచ్చేస్తారు. (వీరు బయట సేవలకు వెళ్ళాలనుకుంటున్నారు) అయితే తీసుకువెళ్ళండి అప్పుడు ఉత్సాహం వస్తుంది.

**రమేష్ అన్నయ్యతో:-** బాగుంది, అందరూ కలిసి పరస్పరంలో సేవ ప్లాను వగైరాలు తయారు చెయ్యండి, బాప్‌దాదాకు నచ్చుతుంది. చేస్తున్నారు, ఇంకా చెయ్యండి. పరస్పరం సేవ మీటింగ్‌లు చేసుకుంటున్నారు, ఇంకొంచెం పెంచండి. మంచిది. ఇప్పుడు మంచిగా నడుస్తుంది.

**బృజ్ మోహన్ అన్నయ్యతో:-** సదా మంచిగా ఉంటారు. అచ్ఛా.

**"హృదయాభిరాముడ్ని హృదయంలో నిలుపుకుని మిలనం జరుపుకుంటూ సదా సంతోషంగా ఉండండి, అమృతవేళ రోజు ఆరంభమయ్యే సమయము కావున అమృతవేళపు అమృతాన్ని తప్పకుండా త్రాగాలి"**

ఈరోజు పిల్లల ఈ మేళాను చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు మరియు వాహ్ పిల్లలూ, వాహ్ అని మనసు అంటుంది. బాబా మరియు పిల్లల ఈ మిలనము ఎంత ప్రియమైనది. పిల్లలు ప్రతి ఒక్కరూ స్నేహము మరియు ఉత్సాహంతో మిలనాన్ని జరుపుకుంటున్నారు. ఈ స్నేహము అన్ని దుఃఖాలను మరిపింపజేస్తుంది. బాబా స్నేహము మరియు సంబంధంలో వాహ్ బాబా మరియు పిల్లల మిలనము వాహ్! పిల్లలను చూసి బాబా సంతోషిస్తున్నారు మరియు బాబాను చూసి పిల్లలు సంతోషిస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ చిరునవ్వుతో ఉన్నారు. పిల్లలు సమీపంగా ఉన్నా లేక దూరంగా ఉన్నా కానీ, అందరినీ చూసి బాబా హర్షిస్తున్నారు. బాబా మరియు పిల్లల ఈ మిలనము అలౌకిక మిలనము. పిల్లలు ఒక్కొక్కరినీ చూసి బాబా సంతోషిస్తున్నారు మరియు పిల్లలు కూడా బాబాను సాకారంలో చూసి సంతోషిస్తున్నారు. ఈ అలౌకిక మిలనము ఎంత అతీతమైనది మరియు ప్రియమైనది. మెజారిటీ ప్రతి ఒక్కరి ముఖాలు చిరునవ్వుతో ఉన్నాయి. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను చూసి వాహ్ మధురమైన పిల్లలూ, వాహ్ అని పాట పాడుకుంటున్నారు. ప్రతి ఒక్కరి మనసులలో ఉన్న మిలనపు సంతోషం వారి ముఖాలలో కనిపిస్తుంది. పిల్లలు ఒక్కొక్కరినీ చూసి బాప్‌దాదా వాహ్ పిల్లలూ, వాహ్! అంటూ మిలనం జరుపుతున్నారు. చివరలో కూర్చున్నాకానీ బాబాకు మాత్రం సమీపంగానే ఉన్నారు.

ఈరోజు సీజన్ మొదటి రోజు ఎంతటి మనోహరమైన రోజు! పిల్లల మనసులో కూడా వాహ్ బాబా, వాహ్ ఉంది. బాబా మనసులో కూడా పిల్లలందరి పట్ల, ముందు కూర్చున్నా, వెనుక కూర్చున్నా కానీ, వెనుక ఉన్నవారు కూడా బాబా ఎదురుగా ఉన్నారు. ఈనాటి ఈ మిలనపు రోజును గుర్తు చేసుకుంటూ ఇప్పుడు సమ్ముఖంలో మిలనాన్ని జరుపుకుంటున్నారు. బాబా కూడా పిల్లలందరి భాగ్యాన్ని చూసి ఏ పాటను పాడుకుంటున్నారు? పిల్లలు ప్రతి ఒక్కరూ, ముందున్నవారు కావచ్చు, చివర ఉన్నవారు కావచ్చు అందరూ బాబా హృదయంలో మాత్రం సమ్ముఖంలో ఉన్నారు. బాబా కూడా పిల్లల మిలనాన్ని చూసి పిల్లల పాటను పాడుతున్నారు. విశ్వంలో ఉన్న ఎంతోమంది పిల్లలు తమ హృదయ సంబంధాన్ని బాబాతో పెట్టుకున్నారు, మనసులోని ఈ సంబంధం ముఖంలో కనిపిస్తుంది మరియు బాబా ఇదే పాటను పాడుతున్నారు - వాహ్ గారాల పిల్లలూ, ముద్దు పిల్లలూ, వాహ్! ఇంత సమయం కూడా హృదయంలో కలుస్తూ ఉంటారు, బాబాకు కూడా పిల్లలు లేనిదే మనసు నిలువదు. పిల్లలకు కూడా సదా మనసులో బాబా స్మృతి ఉండనే ఉంటుంది. మీ అందరి హృదయాలలో ఎవరి స్మృతి ఉంది? బాబా అని అంటారు కదా. బాబా మనసులో ఎవరున్నారు? పిల్లలు ఒక్కొక్కరినీ బాబా మర్చిపోగలరా! నంబరువారీగా ఉన్నాకానీ పిల్లలు కదా!

మనసులో గుర్తు చేసేవారిని ఈరోజు సమ్ముఖంలో చూసినందుకు బాప్‌దాదాకు ఎంతో సంతోషంగా ఉంది. పిల్లలు ఒక్కొక్కరినీ చూసి మనసు వాహ్ పిల్లలూ, వాహ్ అంటుంది. పిల్లలు కూడా, మా హృదయంలో ఎవరున్నారు అని అంటారు? బాబా కూడా, మా హృదయంలో ఎవరున్నారు అని అంటున్నారు. అందరికీ తెలుసు కదా, చెప్పాల్సిన అవసరం లేదు. బాబా కూడా పిల్లల్ని మర్చిపోలేరు, పిల్లలు కూడా బాబాను మర్చిపోలేరు. హృదయంలో సదా బాబా స్మృతి ఉంది, బాబా హాజరై ఉన్నారు. సూక్ష్మంలో అయితే మిలనం జరుగుతూనే ఉంటుంది కానీ సాకారంలో పిల్లలు ఒక్కొక్కరినీ చూసి, దూరంగా ఉన్నా, దగ్గరగా ఉన్నా కానీ బాబా హృదయంలో మాత్రం పిల్లలందరూ నంబరువారీగా స్మృతిలో ఉంటారు. మరి ఈరోజు పిల్లలు ఒక్కొక్కరినీ సాకారంలో చూసి, సమీపంగా చూసి, సమ్ముఖంగా చూసి వాహ్ పిల్లలూ, వాహ్! అనే పాటను పాడుకుంటున్నారు. అందరి హృదయాలలో ఎవరున్నారు? నా బాబా అని అంటారు. బాబా కూడా ఏమంటారు? పిల్లలు ఎంతమందైనా ఉండచ్చు, ఎక్కడైనా ఉండచ్చు కానీ పిల్లలందరూ బాబా హృదయంలో ఉన్నారు. అందుకే బాబాను హృదయాభిరాముడు అని అంటారు. పిల్లలను సాకార రూపంలో చూసి బాబాకు ఎంతో సంతోషంగా ఉంది, ఈ విషయం బాబాకు కూడా తెలుసు, పిల్లలకు కూడా తెలుసు. అందరూ మనస్ఫూర్తిగా సంతోషంగా ఉన్నారా? చేతులెత్తండి. మనసులో సంతోషంగా ఉన్నారా! ఎందుకని? బాబాకు తెలుసు, ఏదైనా విషయం వచ్చినా కూడా గుర్తు చేస్తారు, గుర్తు చెయ్యడం ద్వారా ఇమర్జ్ అవుతుంది. పిల్లలు ఎంతమందైనా కావచ్చు కానీ పిల్లలు బాబాను మర్చిపోరు, బాబా పిల్లలను మర్చిపోరు. ఇదైతే చిన్న హాలు, ఇందులో ఈ హాలు అనుసారంగా సాకార రూపంలో కూర్చున్నారు కానీ ఆకారీ రూపంలో ఇమర్జ్ చేసుకుంటే ఎంతమంది పిల్లలు ఇమర్జ్ అవుతారు! ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో అయితే గుర్తు చేస్తారు కదా. బాప్‌దాదా వద్ద ఆకారీ రూపంలో ఇమర్జ్ అవుతారు. ఇది పిల్లలు కూడా అనుభవం చేసుకుంటారు, బాబా కూడా అనుభవం చేస్తారు ఎందుకంటే పిల్లలు బాబా మిలనం లేనిదే ఒంటరి వారవుతారు. బాబా కూడా పిల్లలతో మిలనం లేనిదే ఒంటరి వారైపోతారు. సూక్ష్మంలో అయితే అందరినీ ఇమర్జ్ చేసుకోవచ్చు కానీ సాకార మరియు సూక్ష్మ మిలనంలో తేడా ఉంది. ఇది మీకు కూడా అనుభవమే కదా! మరి ఈరోజు సీజన్ మొదటి రోజు, ఏదో ఒక ప్రోగ్రాము ఉంటుంది, ఈ కారణంగా ఈరోజు ఎంతమందైతే వచ్చారో వారు సాకారంలో మిలనం జరుపుకుంటున్నారు. మరి పిల్లలందరూ సదా సంతోషంలో ఉంటున్నారా లేక అప్పుడప్పుడూ సంతోషంగా ఉంటున్నారా? ఏ విషయమైనా రావచ్చు ఎందుకంటే ఇది కలియుగం కదా, కానీ బాబా మరియు పిల్లల ఈ సంబంధం ఎటువంటిదంటే పిల్లలు బాబా అంటారు, బాబా పిల్లలూ అంటారు, మిలనం జరుగుతూ ఉంటుంది, జరుగుతుంది కదా! చేతులెత్తండి, జరుగుతుంది కదా? ఇక్కడ కూడా కనిపిస్తుంది. చూడండి, బాబా పాత్రతోపాటు ఈ సాధనాలు కూడా వచ్చాయి. దూరంగా, చివరలో కూర్చున్నవారు కూడా సమీపంగా కనిపిస్తున్నారు.

సంగమ సమయంలో బాబా వచ్చినప్పుడు సైన్సు కూడా మనకు మంచి సహయోగిగా అవుతుంది. అక్కడ కూర్చుని కూడా మురళి వినాలనుకుంటే వినగలరు కదా. సాధనాలు కావాలి. మీరెలా అయితే బాబాను స్మృతి చెయ్యకుండా ఉండలేరో అలాగే బాబా కూడా

పిల్లలను గుర్తు చెయ్యనిదే ఉండలేరు. బాబా కూడా ఇమర్జ్ చేసుకుని కలుస్తారు, ఉండలేరు. మరి ఈరోజు సాకారంలో మిలనం జరుపుకునే రోజు. బాబా పిల్లల్ని చూస్తున్నారు మరియు పిల్లలు బాబాను చూస్తున్నారు. అందరూ సదా సంతోషంలో ఉంటున్నారా? కొంతమంది అప్పుడప్పుడూ సంతోషంగా ఉంటున్నారు, మరికొందరు సదా సంతోషంగా ఉంటున్నారు. సదా సంతోషంగా ఉండేవారు బాబా కళ్ళముందు కదలాడుతూ ఉంటారు ఎందుకంటే బాబా కూడా పిల్లలు లేనిదే ఉండలేరు. పిల్లలకు ఏదైనా పరిస్థితి వస్తే వారు మర్చిపోరు, బాబా వద్దకు చేరుకుంటుంది. ఇది మర్చిపోలేని అనుబంధం. బాబా అంటారు, నా గారాల పిల్లలు అని; పిల్లలు నా బాబా అని అంటారు. ఒక్క రోజైనా మర్చిపోయి ఉండగలరా! మర్చిపోగలరా? మర్చిపోలేరు ఎందుకంటే బాబా మరియు పిల్లలది హృదయపూర్వక సంబంధం, హృదయంలో తప్పకుండా ఉంటుంది. బాబా కూడా ఉండలేరు, పిల్లలు కూడా ఉండలేరు. ఈరోజు స్థూలంగా సమ్ముఖంలో మిలనం జరుగుతున్నట్లుగా బాబా పిల్లలను ఇమర్జ్ చేసుకుని కలుస్తూనే ఉంటారు, పిల్లలు కూడా కలుస్తూ ఉంటారు కదా.

మరి అందరూ ఈరోజు నుండి ఎందులో వృద్ధి చెందుతారు? ఎందుకంటే ప్రతి సమయము ముందుకు సాగుతూ ఉండాలి. ఎందులో ముందుకు సాగుతారు? ముందుకు సాగడము అంటే హృదయంలో బాబాను నిలపడము. మనసులోని విషయాన్ని ఎప్పుడూ మర్చిపోలేము. మనసులో సదా గుర్తుంటుంది. గుర్తుంటుంది కదా! హృదయంలో ఉంటుంది, సమ్ముఖంలో ఉండటం వేరే విషయం కానీ హృదయంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు బాబాతో మిలనం చేసుకోవచ్చు. బాబా కూడా మిలనం జరుపుతూ ఉంటారు. బాబాకు కూడా పిల్లలు లేనిదే శాంతి ఉండదు. కనుక, బాబా మరియు పిల్లలు సదా ఈ సంగమయుగంలో మిలనం జరుపుకునే పాత్ర తయారై ఉంది, ఎవరు ఎంతగా స్మృతి చేస్తారో అంతగా ఇమర్జ్ చేసుకోవచ్చు. సమ్ముఖంలో మిలనం జరుపుకునే ప్రోగ్రామును చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు కావున బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. పిల్లలైతే సంతోషిస్తారు కానీ బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. మరి అందరూ సదా సంతోషంగా ఉండండి, సంతోషంగా ఉండాలా లేక మధ్య మధ్యలో సంతోషానికి బదులు మరొక స్థితి ఉండాలా? సదా సంతోషంగా ఉండండి, మాయ రూపం ఎటువంటిదైనా కానీ సురక్షితంగా ఉండండి ఎందుకంటే మాయ భిన్న భిన్న రూపాలతో వస్తుంది. కేవలం సంతోషం రూపంలోనే కాదు, విచారం రూపంలో కూడా మాయ తన వారిగా చేసుకుంటుంది. ఇప్పుడు ఈ మిలనం తర్వాత మనసులో బాబాను కూర్చుబెట్టుకోండి. హృదయాభిరాముడికి హృదయమే ఇష్టం. హృదయంలో గుర్తు చేసుకుంటే అన్ని విధాలుగా గుర్తు వచ్చినట్లే. కనీసం ప్రతి ఒక్కరూ అమృతవేళ అయితే చేస్తున్నారు కదా! ఎవరైతే అమృతవేళ రోజూ జరుపుకుంటున్నారో వారు చేతులెత్తండి. మెజారిటీ ఉన్నారు. ప్రతి స్థానంలో అమృతవేళ సాధననైతే మీ సొంతం చేసుకుంటున్నారు, ప్రయత్నం బాగా చేస్తున్నారు, అమృతవేళకు మహత్వాన్ని ఇస్తున్నారు కానీ ఎవరైతే అమృతవేళ అప్పుడప్పుడూ చేస్తారో, వారు ముందుకు సాగండి ఎందుకంటే అమృతవేళ రోజు ఆరంభ సమయము, అప్పుడు తప్పకుండా స్మృతిలో ఉండాలి. రోజంతటి కోసం ప్రభావం పడుతుంది. అందరూ సంతోషంగా ఉంటున్నారా లేక మాయ ఛాన్స్ తీసుకుంటుందా? సంతోషాన్ని పోగొట్టుకోవద్దు. మాయ వచ్చినా కానీ వెంటనే బాబాకు వినిపించేసి ఛేంజ్ అయిపోండి. ఒకవేళ బాబాను చేరుకోలేకపోతే నిమిత్తంగా ఉన్న మీ పెద్దవారికి తప్పకుండా వినిపించండి.ఒక్క రోజుకంటే ఎక్కువ పొడిగించద్దు, లేకపోతే అలవాటైపోతుంది. ఈ అమృతవేళపు అమృతాన్ని త్రాగడం ఆవశ్యకము, కనుక తప్పకుండా ఈ సమయాన్ని సఫలం చేసుకుంటూ ఉండండి. అచ్ఛా.

అందరూ సంతోషంగా ఉన్నారు మరియు సంతోషంగా ఉంటారు, పక్కా! చిన్న పెద్ద విషయాలు వచ్చినా కానీ సంతోషం మాత్రం పోకూడదు. ఎవరైనా అకస్మాత్తుగా మిమ్మల్ని చూసినా కానీ సదా సంతోషంగా కనిపించాలి.

**సేవ టర్న్ పంజాబ్ మరియు రాజస్థాన్ జోన్‌వారిది:-** (పంజాబ్ నుండి 10వేలమంది, రాజస్థాన్‌నుండి 5వేలమంది వచ్చారు) చేతులెత్తండి. చాలా మంచిది. (రెండు గ్రూపులవారిని విడివిడిగా లేపారు, రెండు జోన్లవారు కలిసి మంచిగా సేవ చేసారు)

మంచిది. సేవాధారులు చాలామంది ఉన్నారు. ఇప్పుడు లేచి నిల్చుంటే సగం సగం ఉంటారు, మంచిది. రెండు జోన్లవారికి అభినందనలు, అభినందనలు. బాగుంది. ఎందుకు? యజ్ఞ సేవకు అవకాశం లభిస్తుంది. మామూలుగా అయితే ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించి రారు. సేవ జరగాలి. కానీ ఇది యజ్ఞ సేవ చేసేందుకు అవకాశము. ఇందులో చాలా ఛాన్సు తీసుకోవచ్చు, అలాగే అన్ని సబ్జెక్టులలో కూడా ఛాన్సు తీసుకోవాలి. ఆల్‌రౌండ్‌గా ఉండాలి. మంచిది.

**డబుల్ విదేశీయులు 300మంది వచ్చారు:-** విదేశీయులు ఇక్కడ చాలామంది ఉన్నారు, ఇది విదేశీయుల టర్నా? (ప్రతి టర్న్‌లో విదేశీయులు వస్తారు) బాగుంది. మంచి సిస్టమ్ తయారు చేసారు. ప్రతి ఒక్కరికీ అవకాశం లభిస్తుంది. అచ్ఛా.

పిల్లలు ప్రతి ఒక్కరూ తమ సమయం (సేవా సమయం) ఫిక్స్ అయి ఉన్న కారణంగా మంచి సహకారాన్ని అందించడాన్ని బాప్‌దాదా చూసారు. పిల్లలు సమయానికి సహాయాన్ని అందిస్తున్నందుకు బాప్‌దాదా వేయిసార్లు ప్రియస్మృతులను తెలుపుతున్నారు.

(దాదీలు బాప్‌దాదాతో మిలనం జరుపుకుంటున్నారు)

**మోహిని అక్కయ్య న్యూయార్క్ నుండి ప్రియస్మృతులను పంపారు:-** మోహినికి ప్రత్యేకమైన ప్రియస్మృతులను పంపండి.

**మోహిని అక్కయ్య:-** ఆరోగ్యం బాగుందా, ముక్తులయ్యారా? మంచిది.

25-12-14 ఓం శాంతి "అవ్యక్త బాప్‌దాదా" మధువనం

## "నూతన సంవత్సరంలో తీవ్ర పురుషార్థపు లక్ష్యాన్ని పెట్టుకుని సదా ముందుకు సాగుతూ ఉండండి, చెకింగ్ చేసుకుని స్వయాన్ని పరివర్తన చేసుకోండి, అంతిమ పరీక్ష అకస్మాత్తుగా రానుంది కావున ప్రతి సబ్జెక్టులో పాస్ మార్కులు తీసుకోవాలి, సదా కలసి ఉండండి మరియు కలసి రాజ్యంలోకి రండి "

నూతన సంవత్సరానికి నవీనతా సంపన్న అభినందనలు, అభినందనలు, అభినందనలు. బాప్‌దాదా తమ తీవ్ర పురుషార్థీ పిల్లలను చూసి, పిల్లలందరికీ నూతన సంవత్సరానికి నవీనత కోసం అభినందనలు తెలుపుతున్నారు. ఈ నూతన సంవత్సర ఆరంభంలో పిల్లలు ప్రతి ఒక్కరూ మనసా-వాచ-సంబంధ సంపర్కములలో తమలో ఏదో ఒక నవీన లక్ష్యాన్ని ప్రాక్టికల్‌గా పెట్టుకుని సంవత్సరపు నవీనతను బుద్ధిలో పెట్టుకుని ఉండవచ్చు. పురుషార్థంలో అడుగును, విశేషతను తమ బుద్ధిలోకి తెచ్చుకుని ఉండవచ్చు. అందరూ నడుస్తున్నారు, పురుషార్థి అంటేనే అడుగు ముందుకు పడటము అని అర్థం. ప్రతి ఒక్కరూ తమ పురుషార్థాన్ని మున్ముందుకు తీసుకువెళ్ళే శ్రేష్ఠ సంకల్పాన్ని చేసి ఉండవచ్చునని బాప్‌దాదా చూస్తున్నారు! ఎవరైతే స్వయం గురించి ముందుకు వెళ్ళాలని సంకల్పం తీసుకున్నారో వారు చేతులెత్తండి. ఒకవేళ సంకల్పం తీసుకుని ఉన్నట్లయితే వెనుక ఉన్నవారు కూడా చేతులెత్తండి. అడుగును ముందుకు వేసే యుగమే సంగమయుగం. కనుక, తమ కోసం తప్పకుండా ముందుకు వెళ్ళే సాధనాన్ని లేక విధిని ఆలోచించుకుని ఉండవచ్చు. సహజమైన మరియు శ్రేష్ఠమైన సాధనాన్ని తప్పకుండా స్వయం కోసం లక్ష్యం రూపంలో ఇమర్జ్ రూపంలో పెట్టుకుని ఉండవచ్చు! ఎవరైతే ఇక ముందు మనసా-వాచ-కర్మణ మరియు సంబంధ సంపర్కాలలో అడుగును ముందుకు వెయ్యాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నారో వారు చేతులెత్తండి. మంచిది. చేతులైతే బాగా ఎత్తుతారు. వెనుకవారు కూడా చేతులెత్తుతున్నారు. చేతులు కొంచెం పొడవుగా ఎత్తండి, ఇలా పొడవుగా. చేతులు బాగా ఎత్తుతున్నారు. బాప్‌దాదా కూడా పురుషార్థపు చేతిని చూసి సంతోషిస్తారు. లక్ష్యం మరియు లక్షణాలు కలిసి ఉంటాయి. ఇటువంటి ప్లాన్‌ను స్వయం కోసం తప్పకుండా తయారు చేసుకుని ఉండవచ్చు, తయారు చేసుకున్నారు కూడా. కొంతమంది పిల్లలు ప్లాన్‌ను తయారు చేసుకోవడాన్ని బాప్‌దాదా చూసారు. ప్లాన్ మరియు ప్రాక్టికల్, లక్ష్యమునుబట్టి లక్షణాలను తప్పకుండా తెచ్చుకుంటారని బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. చేస్తారు కదా! ఇందులో చేతులెత్తండి, అచ్ఛా, చేస్తారు. ఎందుకంటే స్వయంగా బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరి చార్టును సమయానుసారంగా చూస్తుంటారు మరియు మున్ముందుకు వెళ్తూ ఉండాలని అప్పుడు వరదానాన్ని ఇస్తుంటారు. లక్ష్యం చాలా మంది పిల్లలది మంచిగా ఉండటాన్ని చూసారు కానీ నడుస్తూ నడుస్తూ ఏదో ఒక పరిస్థితి లక్ష్యాన్ని కొంచెం ఢీలా చేసేస్తుంది. లక్ష్యమైతే మంచిగా పెట్టుకున్నారు, బాప్‌దాదా లక్ష్యాన్ని చూసి సంతోషిస్తున్నారు కానీ దానికి తగ్గట్లుగా ముందుకు సాగడంలో మాత్రం కొంచెం తేడా కనిపిస్తుంది. అయినప్పటికీ మెజారిటీ పిల్లల లక్ష్యం మంచిగా ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఇప్పుడు లక్ష్యం మరియు లక్షణం రెండూ కలిసి ముందుకు సాగాలి, ఈ అటెన్షన్‌ను ఉంచండి, ఇప్పుడు దీని ఆవశ్యకత ఉంది. ఆలోచించారు మరియు చేసారు, రెండూ కలిసి ఉండాల్సిన అవసరం ఉంది. విషయాలు ఎలాంటివి జరుగుతున్నా కానీ, ఇవి చిన్న చిన్న పరీక్షలే అయినా కానీ, ఈ విషయంలో అటెన్షన్ కొంచెం ఎక్కువ అవసరం ఎందుకంటే బాప్‌దాదా వద్ద పిల్లలు ప్రతి ఒక్కరి రికార్డు ఉంటుంది. ఎలా అయితే మీరు మీ రికార్డును పెట్టుకుంటారో అలాగే బాప్‌దాదా కూడా పిల్లలందరి రికార్డును మధ్యమధ్యలో చూస్తూ ఉంటారు. లక్ష్యం చాలా బాగుంది, ప్లాన్ తయారు చేస్తున్న సమయంలో చాలా ఉల్లాస-ఉత్సాహాలతో తయారు చేస్తారు కానీ తర్వాత అటెన్షన్ ఇవ్వవలసి వస్తుంది ఎందుకంటే లక్ష్యాన్ని పూర్తి చెయ్యడానికి ప్రతి ఒక్కరూ కొంచెం అటెన్షన్‌ను అయితే ఇస్తున్నారు కానీ అందులో నంబరు ఉంది. మరి స్వయాన్ని ఏ నంబరులో భావిస్తున్నారు, తెలివి చాలా బాగుండటాన్ని బాప్‌దాదా చూసారు, తెలివితో పాటు స్వ చెకింగ్ కూడా బాగా చేసుకుంటారు కానీ నడుస్తూ-నడుస్తూ కొన్ని విషయాలు ఎలా వస్తాయంటే అవి తీవ్ర పురుషార్థాన్ని సాధారణ పురుషార్థంలోకి మార్చేస్తాయి. అటెన్షన్‌ను అవినాశిగా ఉంచండి, పరిస్థితులైతే వస్తాయి కానీ పరిస్థితుల కారణంగా అటెన్షన్ తగ్గకూడదు అని బాప్‌దాదా ప్రతి ఒక్కరినీ చూసి చెప్తున్నారు. కొంతమంది పిల్లలు మంచి లక్ష్యాన్ని పెట్టుకోవడాన్ని బాప్‌దాదా చూసారు, దానిపై నడుస్తారు కూడా కానీ..., కానీ వస్తుంది. సమయం ఇప్పుడు మీ అందరి కోసం వేచి ఉంది. లక్ష్యం బాగుంది, చెకింగ్ కూడా బాగుంది కానీ మధ్య మధ్యలో ఏదో ఒక విషయం తన వైపుకు ఆకర్షిస్తుంది. ఫైనల్ రిజల్టు అకస్మాత్తుగా రానుంది, దీనికోసం తారీఖు ఫిక్స్ అయి లేదు.

బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరినీ పురుషార్థపు విధితో నంబర్‌వన్‌గా చూడాలనుకుంటున్నారు. పిల్లలు కూడా ఇదే కోరుకోవడాన్ని బాప్‌దాదా చూసారు, కేవలం అక్కడక్కడ నిర్లక్ష్యం అనే సాంగత్యపు రంగు అంటుకుంటుంది. అవుతాములే, రెండిటినీ అనుభవం చేసాము కదా. సమయం వచ్చినప్పుడు ఆలోచించాము కదా, ఏముందిలే అటెన్షన్ పెడ్దాములే అని అంటారు. కానీ ఇక్కడ అటెన్షన్ నోట్ అవుతుంది కానీ బహుకాలము లేక బహుకాలంలో మధ్యమధ్యలో బహుకాలపు రివాజీ

ఆట జరుగుతుంది, ఆ రిజల్టు ఎక్కువగా ఉంది. ఉండకూడని సాధారణత స్వభావం ఒక్కోసారి ఒక్కోలా వస్తుంది. సదా తమపై దృష్టి ఉండాలి, సాధారణ ఉండకూడదు అని బాప్‌దాదా కోరుకుంటున్నారు. ఇప్పుడైతే మీరంతా పాతవాళ్ళ జాబితాలో ఉన్నారు, కొద్దిమంది కొత్తవారు ఉన్నారు, మెజారిటీ పాతవాళ్ళ లిస్టులోనే ఉన్నారు. అంతిమ పరీక్ష అకస్మాత్తుగా రానుంది, అందుకు తారీఖు ఫిక్స్ అయి లేదు. కావున తమలోని ఏదైనా ఒక విశేషతను సదాకాలికంగా చేసుకోవడం అవసరం ఎందుకంటే పరీక్ష సదా రాదు, మధ్య మధ్యలో పరీక్ష డ్రామానుసారంగా వస్తుంది కనుక సదా అటెన్షన్ అవసరం. చాలా మంది అటెన్షన్ పెట్టారు కూడా, వారిని బాప్‌దాదా తీవ్ర పురుషార్థీల లిస్టులో పెట్టారు, అటెన్షన్ ఇస్తున్నారు కానీ కొంచెం సమయం తీవ్రంగా ఉంటే, మరి కొంత సమయం మధ్యలో పేపర్ వస్తుంది, అప్పుడు కొంచెం తేడా కనిపిస్తుంది.

రోజురోజుకూ స్వయంపై అటెన్షన్‌ను తప్పక పెడ్తున్నారు, అటెన్షన్‌ను పూర్తిగా విడిచిపెడ్తున్నారు అని కూడా కాదు, ఇది పిల్లలందరిలో చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు, కానీ నంబరు ఉంది. బాప్‌దాదా మధ్యమధ్యలో సంఘటిత రూపంలో కలుసుకోవడంపై ప్రత్యేకంగా అటెన్షన్ ఇప్పిస్తున్నారు. ప్రతి ఒక్కరి పురుషార్థపు గతిలో కూడా తేడా ఉంది, ఇందులో కొంచెం నిర్లక్ష్యం కనిపిస్తుంది. అవుతుందిలే అవుతుందిలే... ఇది కొంచెం ఎడిషన్ అవుతుంది. ఈ పిల్లలు కోట్లలో కొద్దిమంది పిల్లలు, కోట్లలో కొద్ది మంది అయిన వీరికైతే అటెన్షన్ ఉండాలి కదా అని బాప్‌దాదా కోరుకుంటున్నారు. అంతిమ పరీక్ష అకస్మాత్తుగా రానున్నదని బాప్‌దాదాకు తెలుసు, పరిస్థితులు కూడా అలాగే వస్తాయి కనుక మీరు చేసుకునే చెకింగ్‌ను కూడా పరిశీలించుకోండి. బాప్‌దాదా కోరుకుంటున్నట్లుగా, వర్ణించినట్లుగా నా చెకింగ్ జరుగుతుందా? వినడమైతే జరుగుతూనే ఉంటుంది, అయినా బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? కనీసం రాత్రి పడుకునే ముందు ప్రతి రోజూ చెకింగ్ తప్పకుండా జరగాలి ఎందుకంటే పనుల కారణంగా అలసిపోతారు కదా, సమయాన్ని ఇస్తారు, కానీ అలసట తన వైపుకు లాగుతుంది. బాప్‌దాదా సమయాన్ని చూసి అటెన్షన్ ఇప్పిస్తూ ఉంటారు. అటెన్షన్ పెట్టడంలో ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండద్దు.

పురుషార్థాన్ని చాలా విధాలుగా చెయ్యడాన్ని, అటెన్షన్‌ను ఇవ్వడాన్ని బాప్‌దాదా చూసారు, పూర్తిగా నిర్లక్ష్యంగా కూడా లేరు కానీ సమయం అకస్మాత్తుగా రానుంది, ఎప్పుడైనా సమయం రావచ్చు కనుక బాప్‌దాదా జనరల్‌గా ఆలోచించి, పిల్లలందరికీ చెప్తున్నారు – అటెన్షన్ ప్లీజ్. ప్రతి సబ్జెక్టులో కనీసం పాస్ మార్కులైతే రావాలి కదా. నంబరు కొంచెం తక్కువగా ఉంది, అది వేరే విషయం కానీ అటెన్షన్ ఉన్నదా, పరివర్తన కూడా ఉన్నదా అని చెక్ చేసుకోండి. నిర్లక్ష్యం రావడం లేదు కదా? అవుతాములే, అవుతాములే... ఇదేమంత పెద్ద విషయం, దీనిని అటెన్షన్‌లో నిర్లక్ష్యం అని అంటారు. బాప్‌దాదా మెజారిటీ పిల్లల పురుషార్థంతో సంతోషంగా ఉన్నారు కానీ మధ్య–మధ్యలో మాయ కూడా తన ఛాన్సును తీసుకుంటుంది. బాప్‌దాదా అభినందనలు కూడా తెలుపుతున్నారు, దానితోపాటు అటెన్షన్, అటెన్షన్ అంటే నో టెన్షన్. ఏ విధమైన టెన్షన్ వద్దు. సబ్జెక్టు ఏదైనాకానీ అందులో అటెన్షన్ పూర్తిగా ఉండాలి. ఇలా ఉంటే ఫర్వాలేదులే అని అనుకోకండి. ఒక్కోసారి ఒక్క నంబరు తక్కువైనా చాలా నష్టం జరుగుతుంది, కనుక బాప్‌దాదా పిల్లలు ఎవ్వరినీ సాధారణ పురుషార్థంలో చూడాలనుకోవడం లేదు. ఈ సంగఠన అయితే మధ్య మధ్యలో జరుగుతూ ఉంటుంది, ఇది మంచిది, సంగఠనను చూసి, బాప్‌దాదాను కలుసుకోవడంతో ఉత్సాహంలోకి వస్తారు కానీ ఈ ఉత్సాహం ముందు కూడా నిలచి ఉండాలి, ఇందులో చిన్న చిన్న విషయాలు పురుషార్థాన్ని సమాప్తం చెయ్యడం లేదు కానీ ఢీలా చేస్తున్నాయి. మధ్య మధ్యలో కలుసుకునే కార్యక్రమాలనే ఎక్కువగా పెడ్తుండటాన్ని బాప్‌దాదా చూసారు. సమ్ముఖంలో కలుసుకోవడం ద్వారా ఉల్లాస ఉత్సాహాలు పెరుగుతాయి, ఇదైతే బాప్‌దాదా కూడా చూస్తున్నారు. కనుక, ప్రతి ఒక్కరూ తమను తాము బాధ్యులుగా భావించి చెక్ చేసుకోండి, మీకు మీరు సావధానంగా ఉండండి.

అందరూ బాగున్నారా, చేతులెత్తండి. చేతులెత్తుతారు, బాప్‌దాదా ఇందులో సంతోషిస్తున్నారు కానీ పిల్లలు కూడా చతురులు. ఆ సమయంలో మేము బాగానే ఉన్నాం కదా అందుకే చేతులెత్తాము అని అంటారు, ఇది కూడా నిజమే. కానీ మీరందరూ ఇతరులను కూడా ముందుకు తీసుకువెళ్ళేవారు, బాగానే ఉన్నారు సరే, బాబా కూడా ఒప్పుకుంటున్నారు కానీ ఈ సర్టిఫికేట్ సదా ఉండాలి అనగా అంతటి అటెన్షన్ స్వయంపై సదా ఉండాలి, అప్పుడు ఏమి జరుగుతుంది? బాప్‌దాదా కూడా సంతోషిస్తారు మరియు స్వయం పురుషార్థం చేసేవారు కూడా మంచిగా ఉంటారు. వారితో ఉన్నవారు కూడా మంచిగా ఉంటారు. మరి మంచి పురుషార్థీలు. చేతులెత్తినప్పుడు బాప్‌దాదా కూడా సంతోషిస్తారు. చేతులెత్తాము అని అంటారు, అలా చేతులెత్తినప్పుడు ముందు కోసం శక్తి లభిస్తుంది కదా. మీకు మీరే ఆలోచిస్తారు కదా. ఒకవేళ రేపే ఎవరికైనా పేపరు రావచ్చు, అప్పుడు ఎందులో చేతులెత్తాము అని ఆలోచన అయితే వస్తుంది కదా. అప్పుడు కరెక్షన్ చేసుకుని ముందుకు వెళ్తారు. పిల్లలందరూ ఇప్పుడెలా అయితే సంతోషంగా కలిసి కూర్చున్నారో అలాగే అంతిమంలో ఉండాలని ఆశిస్తున్నారు. ప్రతి విషయంలోనూ పాస్, పాస్, పాస్. ఆలోచిస్తాము, చూస్తాము అని అనద్దు. పాస్ అయ్యే ఉన్నారు. మరి ఏమని భావిస్తున్నారు? పాస్ అవ్వాల్సిందే అంటారా లేక కొంచెం కొంచెం అవుతారా! ఇప్పుడు పాస్ అయ్యి చూపిస్తాము అని అనేవారు చేతులెత్తండి. చూడండి, చేతులెత్తడంతో బాప్‌దాదా

సంతోషిస్తారు. మంచిగా అనిపిస్తుంది, ఉత్సాహం ఉంది కానీ చిన్న చిన్న విషయాలు అడ్డు పడ్తుంటాయి. ఇప్పుడు వీటిని తొలగించే ప్రయత్నం చెయ్యండి. ఇక మీదట ఇలా జరగకూడదు అని కూడా ఆలోచిస్తారు కానీ జరిగిపోతుంటుంది. ఇప్పటివరకున్న రిజల్టు అనుసారంగా ఇప్పటినుండి పరివర్తన జరగాలి అని ఆలోచిస్తుంటే, స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి అని అనుకుంటున్నట్లయితే చేతులెత్తండి. చేతులెంత బాగా ఎత్తుతారంటే బాప్‌దాదా సంతోషపడిపోతారు. మంచిది. బాప్‌దాదా తోడుగా ఉంటే చేయి కూడా తోడుగా నిలుస్తుంది. కానీ బాప్‌దాదాను సదా తోడుగా పెట్టుకోవాలి. ఇదైతే రెండు గంటల తోడు. ఇలాగే సదా తోడు యొక్క అనుభవాన్ని పెట్టుకోండి, అంతే. స్వయాన్ని ఒంటరిగా చేసుకోవద్దు. బాప్‌దాదాను సదా తోడుగా పెట్టుకోండి.

మరి ఇప్పుడు అందరూ మరుసటిసారి బాప్‌దాదాను కలిసే వరకు చేతిని ఇలాగే ఉంచుతారా? ఇందులో రెండ్రెండు చేతులు ఎత్తండి. మరి ఇప్పుడిక రోజూ రాత్రి బాప్‌దాదాను ఎదురుగా పెట్టుకుని, ఇమర్జ్ చేసుకుని మీ రిజల్టును పెంచి బాప్‌దాదాను సంతోషపెట్టండి. మనసా, వాచ, కర్మణలో ఎటువంటి పొరపాటు జరగకూడదు, వీలవుతుందా? ఇందులో చేతులెత్తండి. అచ్ఛా. చేతులైతే ఎత్తారు, దీనికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ ఎప్పుడైనా ఏదైనా జరిగితే, మీ తోటివారికి, పురుషార్థీలకు చెప్పి ఇక ముందు కోసం వాగ్దానం చెయ్యండి, ఇతరుల ముందు వాగ్దానం చెయ్యకపోయినా ఫర్వాలేదు, కానీ మీతో మీరైతే చెయ్యచ్చు కదా. బాబాను ఎదురుగా పెట్టుకుని ప్రామిస్ చెయ్యండి ఎందుకంటే రిజల్టులో, ఎంత సమయం ఉన్నారు అని సమయాన్ని కూడా లెక్కించడం జరుగుతుంది కదా. అచ్ఛా, ఆ సమయంలో అయితే మంచిగా ఉన్నారు, అది కూడా మంచిదే కానీ ఫైనల్ రిజల్టులో సమయాన్ని కూడా చెక్ చెయ్యడం జరుగుతుంది కదా కనుక ఇప్పుడు మీతో మీరు రోజూ రాత్రి ఈ సభను మరియు ఈ చేతిని ఇమర్జ్ చేసుకోండి, నేను బాబా ఎదుట ఎందులో చెయ్యి ఎత్తాను, పరివర్తన అవుతాను అనా లేక ఆలోచిస్తాను అనా? మరి ఇంత ధైర్యం ఉందా? ఈరోజు నుండి, సంపూర్ణంగా అవ్వాలని ఏదైతే ఆలోచించారో ఆ ఆలోచన అవినాశిగా ఉండాలి. వీలవుతుందా? గడిచినదేదో గడిచిపోయింది. ఈరోజు మీ హృదయంతో సభ మధ్యలో స్వయాన్ని చూసుకుంటూ, అందరూ చూస్తున్నారు అని ఆలోచించద్దు, బాబా ఎదుట వాగ్దానం చేస్తున్నాను, బాబా చూసారు అంటే అందరూ చూసినట్లే. ఇది వీలవుతుందా? ఎవరిలో అయితే ధైర్యం ఉందో, ఇక ముందు మధ్య మధ్యలో ఏ కారణం చేతనైనా, కారణాలైతే వస్తూ ఉంటాయి కానీ కారణం ఏదైనా కానీ సంపూర్ణత సీట్‌ను విడిచిపెట్టము అని అనుకునే వారు చేతులెత్తండి. అచ్ఛా, అభినందనలు. ఇప్పుడు ఎవరైతే చేతులెత్తలేదో, వారికి సిగ్గుగా అనిపిస్తుంది కనుక ఉల్లాస ఉత్సాహాలు ఉన్నాయి, చెయ్యి ఎత్తి చేసి చూపిస్తాము అనేవారు చేతులెత్తండి. చేతులు ఎందుకు ఎత్తిస్తామంటే, బాబాకైతే రిజల్టు తెలుసు కానీ చేయి ఎత్తితే దాని వలన సహాయం లభిస్తుంది. ఇంత సంగఠన మధ్య చేతులెత్తారు, ఇది మామూలు విషయమా! కనుక, ఇప్పుడు పరివర్తన అంటే ఏమిటి అని ఆలోచించండి. అచ్ఛా, ఇప్పుడు సాహసం అయితే చేసారు కదా. ఇటువంటి వాగ్దానం చేసి కూడా చెయ్యకపోతే, కనీసం ఆ లైన్‌లోకైతే వస్తారు కదా. కనుక, ఎప్పుడైనా అలాంటి పరిస్థితి వస్తే సభ మధ్యలో చేయి ఎత్తాము కదా అని గుర్తు తెచ్చుకోండి. స్వయానికే లాభం. బాబాకైతే సంతోషం ఉంటుంది కానీ చెయ్యాల్సింది మీరే కదా. ఎప్పుడైనా పరిస్థితి వస్తే మీ చేతిని గుర్తు తెచ్చుకోండి. సహాయం లభిస్తుంది. ఊరికే గుర్తు తెచ్చుకుంటే కాదు. ఇంతమంది సోదరీ సోదరుల మధ్య మీ మీ మనసుతో వాగ్దానం చేసారు, ఆ సహాయం లభిస్తుంది. ఎందుకంటే బాప్‌దాదాకు తెలుసు ఇక్కడ హాజరైన పిల్లలందరూ ధైర్యాన్ని ఉంచారు అని. అవ్వాలి అని అయితే కోరుకుంటున్నారు కదా, లేకపోతే చేతులు ఎందుకు ఎత్తుతారు. చేతులెత్తకపోతే ఎవరు చూస్తారు, కానీ ఆలోచిస్తారు, ధైర్యాన్ని ఉంచుతారు, ఆ ధైర్యాన్ని నీటిగా అందిస్తూ ఉండండి. వాగ్దానం చేసాక దానిని మర్చిపోతుంటారు. ఎంతమంది సభలో చేయిని ఎత్తారు అని సదా గుర్తుంచుకోండి. బాబా అయితే ఉండనే ఉన్నారు. బాబా ఎదుటనే కాదు, ఇంతమంది బ్రాహ్మణుల మధ్య సంకల్పం చేసారు, దీనిని తేలికగా తీసుకోవద్దు. కోరుకుంటున్నారు కనుకనే చేయి ఎత్తారు. చేయి ఎత్తలేదు అని కొందరు అంటారు. నా మనసులోని కోరిక ప్రకారంగా చేయి ఎత్తాను అంటారు, దానిని ముందుకు తీసుకువెళ్తూ ఉండండి. పరిస్థితిని చూడకుండా ముందుకు సాగే విషయాన్ని ఆలోచించండి. అయిపోతుంది. ఇంకెవరు అవుతారు! మీరే కదా తయారయ్యేది! కనుక మీపై మీరు విశ్వాసాన్ని ఉంచండి, ఏదైతే చెప్పారో దానిని చేసి చూపించాలి. సరేనా! మీరు మాట్లాడింది గుర్తుంచుకోండి అని సామెత కూడా ఉంది కదా, ఎప్పుడైనా ఏదైనా జరిగితే ఆ సమయంలో ఇప్పటి ఈ సమయాన్ని గుర్తుకు తెచ్చుకోండి ఎందుకంటే ఇప్పుడు కూడా అవ్వాలి అని ఏదైతే చెప్తున్నారో, అది మనసులో కోరిక ఉంది కనుకనే చెప్తున్నారు కదా. ఇప్పుడు మిమ్మల్ని మీరు పక్కా చేసుకుంటూ ఉండండి. నేను చేసిన సంకల్పం ఏమిటి అన్న దృశ్యాన్ని అమృతవేళ గుర్తు తెచ్చుకోండి. బాప్‌దాదా మరియు ఇంతమంది సోదరీ సోదరులు మిమ్మల్ని చూసి సంతోషించారు, అంటే ఇంతమందికి మీరు సంతోషాన్ని ఇచ్చారు. అవును అని చేతులెత్తారు, అందరూ సంతోషించారు. మరి ఇంతమంది సోదరీ సోదరుల సంతోషాన్ని మర్చిపోవద్దు. గుర్తుంచుకోగలరు కదా. నేను ఫలానా-ఫలానా వాతావరణంలో అనుభవం చేసాను అని గుర్తుంచుకోగలరు కదా? పరివర్తన జరగాల్సి ఉంది. పరివర్తన లేనిదే అక్కడ కూడా కలిసి ఉండరు, దూరదూరంగా ఉంటారు.

అప్పుడు మంచిగా అనిపిస్తుందా? సత్యయుగంలో అయితే తెలీదు అని అనుకున్నా కానీ, ఇక్కడ అంతిమంలో రిజల్టులో ఏ నంబరు వచ్చిందని తెలిస్తే, అప్పుడు ఏమవుతుంది? అప్పుడు కూడా మంచిగా అనిపించదు. అందుకే సంకల్పం దృఢంగా చేసుకోండి. పరిస్థితులు వస్తాయి, ఇదైతే తెలిసిందే, అనుభవం ఉన్నవారే. చెయ్యాల్సిందే, సంపూర్ణంగా అవ్వవలసిందే, ఈ నిశ్చయాన్ని పెట్టుకోండి. లక్ష్యం ఏమిటి? ఇంతమంది ఇక్కడ కూర్చుని ఉన్నారు, ఎంతమంది ఇలా వస్తున్నారు? మరి లక్ష్యం ఏమిటి? సంపూర్ణంగా అవ్వడం కదా! ప్రతి ఒక్కరినీ చూడండి, రాత్రి నోట్ చేసుకోండి, ఏ లక్ష్యం గురించైతే చేతులెత్తానో ఆ లక్ష్యం అనుసారంగానే రోజంతా లక్షణాలు ఉన్నాయా? స్వయాన్ని చెక్ చేసుకోండి. ఇతరులు చేసినా చేయకపోయినా కానీ, మిమ్మల్ని మీరైతే చెక్ చేసుకోండి.

అందరూ సంతోషంగా ఉన్నారా, ఎంత సంతోషంగా ఉన్నారు? మంచిది. సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోవద్దు. ఇది కలియుగ అంతిమమైనా కానీ సంతోషంగా అయితే ఉన్నారు కదా. సంతోషంగా ఉన్నారు మరియు సదా సంతోషంగా ఉంటారు. నిజమే చెప్పామా! ఇందులో రెండు రెండు చేతులు ఎత్తండి. అచ్ఛా. ఇప్పుడు ఇక ఏ విషయం వచ్చినా కానీ, నేను సభలో ఇంతమంది బ్రాహ్మణుల మధ్య చెయ్యి ఎత్తాను అని గుర్తు తెచ్చుకోండి. చెయ్యి అయితే ఎత్తారు కదా ఇప్పుడు. ఇందులో పక్కాగా ఉండండి ఎందుకంటే సత్యయుగంలో కూడా కలిసి ఉండాలి కదా లేక విడిగా ఉంటారా! కలిసి ఉంటారు కదా. రాజ్యం చేసినా కానీ కలిసి చేస్తారు కదా. వేరుగా ఎక్కడ ఉంటారు? కనుక మీ తోడు అర్ధ కల్పం ఉంటుందని సదా గుర్తుంచుకోండి. తర్వాత ఏమి జరిగినా కానీ అర్ధ కల్పమైతే కలిసి ఉంటారు. ఎవరైతే నిశ్చయబుద్ధితో ఉన్నారో వారు ఏమని అనుకుంటారు – ఆరంభం నుండి చివరి వరకు భిన్న భిన్న రూపాలలో కలిసి ఉంటాము. బాప్‌దాదా పిల్లలు ఒక్కరిని కూడా వేరు చెయ్యాలని అనుకోవడం లేదు. పిల్లలు ప్రతి ఒక్కరూ రోజూ అమృతవేళ గుర్తు తెచ్చుకోండి – కలిసి ఉన్నాము, కలిసి ఉంటాము, కలిసి రాజ్యం చేస్తాము. మంచిది. బాప్‌దాదాకు సంగఠన మంచిగా అనిపిస్తుంది. సమానంగా అయితే ఇలాగే సత్యయుగంలో కూడా కలిసి ఉంటారు. పరస్పరంలో వస్తారు, వెళ్తారు, కలుసుకుంటారు. అందరూ కలిసి ఉన్నారు కదా. కలిసి ఉన్నారు, చేతులెత్తండి. మంచిది. పరస్పరంలో సహచరులు కలిసి ఉంటారు, ఎంత బాగుంది. వేరుగా ఉన్నప్పటికీ మనసు యొక్క తోడు ఉంటుంది. డ్రెస్ ఛేంజ్ అవుతుంది కానీ మనసు ఛేంజ్ అవ్వదు. అచ్ఛా. ఇక మళ్ళీ కలుద్దాం.

**సేవ టర్న్ గుజరాత్‌వారిది, 15వేల మంది సోదరీ సోదరులు వచ్చారు:–** మంచిది. ఇప్పుడు కూడా గుజరాత్ ఎక్కువగా ఉంది. వారి టర్న్ కదా. గుజరాత్ విశేషత ఒకటి ఉంది, ఆ విశేషత ఏమిటంటే వారు కలిసి ఉంటారు అలాగే హృదయంలో కూడా కలిసి ఉన్నారు. ఏదైనా ఆజ్ఞ ఇస్తే గుజరాత్ వచ్చేస్తుంది. సంఖ్య ఎక్కువగా ఉంది ఇది కూడా సేవా ఫలితమే. గుజరాత్‌లో సంఖ్య బాగుంది. మంచిది, గుజరాత్ దగ్గరగా కూడా ఉంది, ప్రతి విషయంలోనూ తోడుగా నిలుస్తారు.

**డబుల్ విదేశీయులు 500 మంది సోదరీసోదరులు వచ్చారు:–** మంచిది. డబుల్ విదేశీయులు, విదేశాల నుండి వచ్చినా కానీ దేశం వారే, వారు లేవండి. అచ్ఛా.

ఒక్క నిమిషం సైలెన్స్. హాలులో ఎవ్వరూ లేనట్లుగా అనిపించాలి.

నలువైపుల ఉన్న పిల్లలకు, ప్రతి ఒక్కరికీ బాప్‌దాదా విశేషంగా ప్రియస్మృతులు ఇస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరినీ చూసి బాప్‌దాదా ఎంతో సంతోషిస్తున్నారు, ఎక్కడి వారైనా కానీ, విదేశం కావచ్చు, దేశం కావచ్చు కానీ బాబాకైతే అయ్యారు, ఈ సంతోషం పిల్లలందరికీ ఉంది.

(న్యూయార్క్ మోహినీ అక్కయ్య స్మృతిని అందించారు, మోకాళ్ళ ఆపరేషన్ జరిగింది) – మంచిగా అయిపోతారు, ఏమీ ఫర్వాలేదు, నడిచేస్తారు, అందరికంటే ముందుంటారు, ఉత్సాహం ఉంది, ఉత్సాహం కారణంగానే నడుస్తారు.

**దాదీ జానకితో:–** (బాబా, దాదీకి శరీరం ద్వారా చాలా పెద్ద పేపర్ వచ్చింది, మీరేదైనా మాయ చెయ్యండి) అరె, బాబా వేరుగా లేనే లేరు. మాయ అయితే చేస్తూనే ఉన్నారు. పూర్తి యజ్ఞం తోడుగా ఉంది, ఏమి జరిగినా కానీ యజ్ఞానికి మూర్తి వంటివారు. మిమ్మల్ని చూసి అందరికీ ఉత్సాహం కలుగుతుంది. నిమిత్తంగా ఉన్నారు.